

శ్రీ

శ్రీరామచంద్ర పరబ్రహ్మ [illegible]

శ్రీరంగ [illegible]

[illegible] 117

శంకరాభరణము - ఆదితాళము

పల్లవి — అందగాడవౌదువౌరా * ఆదివరాహా

అనుపల్లవి — అందమైన తేజోరాశి * ఆదివరాహా || అంద ||

[illegible] * [illegible] సింహాలోన

[illegible] ఆదివరాహా

[illegible] నూగాను

అప్పుడే [illegible] వించినాను * [illegible]

[illegible] జేరి * వేగించిన [illegible]

[illegible] పరించెదినా [illegible] * ఆదివరాహా

[illegible] మాయలు [illegible] * మా [illegible] వలెను [illegible]

[illegible] మాటలు [illegible] * ఆదివరాహా

కొండకాడవై ముద్దౌ * గోపాలుని వలె నా [illegible]

రాడజా [illegible] దేవయ్యా * ఆదివరాహా

[illegible] * [illegible] రానిబాసలిచ్చి

[illegible] * ఆదివరాహా

ముఖారి * ఛాపు

పల్లవి — అక్కరోనను జూసినందుకు * కాడితివింతే

అనుపల్లవి — చక్కనిమోమువాడ్లగాలను * దిక్కడనుండితే నేమి || అ ||

చెప్పుతిల్లవాని మోవి * చప్పరించిరింతేగాని
ఎప్పుడుగల్గినరసము * చప్పనయ్యానా
అప్పుడిచ్చినదొరల * గొప్పలొతట్టనటవే
తప్పదుగాపధిక్కృతమే * తరుణిఅల్లదికొ న్నాళ్లు అక్కరో

చూపెడు నటకొ * రొంకిబంధములతోను
పూనిన గింతావాని * మేనుదాకే నా
ఆవాతకేసతకగా నా * నేనువలచినటులగాదా
కానీయిందుల మూను * నేకలిమిలేములు అక్కరో

గ్యానీనుగులకుసు గిగనిగం టెమ
నానువల్లధినటులగా * తెలిసినన నేలే
ప్రేమమున్న పాలరా * మునుపటివలెనే
నా వేగా బాబాః నీరు * వనటే అక్కరో

కాంభోజి త్రిపుట

పల్లవి — అక్కరోమగవాని * వలపులే

అనుపల్లవి — కికిరాపెం చెవ్వందిలింగ * ఖెంత జెప్పినగాని తెలియ || అ ||

రామరో నాని లటగాతిరిపగలు * రిచ్చలజేసినాడే
మానసునొవ్వ నేమే మోదాగకి * నమ్మికినిచ్చినాడే
నాయి జేర్చుకొని కమ్మలనొత్తుకి * ముద్దుబెట్టుకొన్నాడే

పని సేకునీమాటలెల్లవిని * యేలాగుతాళుము నే - చెలియ॥ అక్క-రో॥
నిన్న నేడువచ్చెదనని రాకుంటే * నెలతయూరకుందునా
కన్నెరోనవ్వులకైన వానిపై* కాకచేసుకొందునా
వెన్నవంటిమనసు వానికి నాపై* వెగటాయననివిందునా
అన్నెకాడై వాడు నావలపెల్ల* నారుదూరుచేసెనే- చెలియ॥ అక్క-రో॥
మువ్వగోపాలునిముద్దుసఖుడని * మొక్క-వేడుకొందు నే
జవ్వనమెల్లను నిష్ఫాలుజేసి* సంతోషించుకొందు నే
ఎవ్వతెయింటికిపోయి నావద్దని*యిది బుద్ధి కాదందు నే
చెవ్వందిలింగడింతరట్టుజేసి* చేపట్టినను గూడ నే- చెలియ॥ అక్క-రో॥- 3

అఠాణా * త్రిపుట

పల్లవి- అక్కరో యోర్వని వారు సరసుడు గాడని* యాడుకొంటేఆడుకొ నేరు
అనుపల్లవి — మొక్క-దగిన వాని ముద్దుమాటల వాని*
మువ్వగోపాలసామిని యెవరైన గాని॥ అక్క-రో॥
రాము వానిదలవినపుడే* రవికక్రిక్క-రిసిగుబ్బ
లేమో రొమ్మెల్లనిండునే* వానిమాటంటే
నామనసు పైపైనుండు నే* వానిజూచితె
నవనిధులబ్బినట్లుండునే*యెవరైన గాని॥ అక్క-రో॥
ఇంతిరో వాడెందు వచ్చి * యెలమిగౌగిలించితే
యెంతో బడలికదీరు నే * వశము గాని
కంతు తాపము చల్లారు నే * యింతె కాదు నా
పంతసమెల్లజేకూరు నే * యెవరైన గాని॥ అక్క-రో॥

ప్రాణముర్వ్వగోపాలుఁడు * పైనిచెయివేసితేనా
మేనఁబులకలుప్పతిల్లునే * నాతమి రేచ
వానికేవిరుదు చెల్లునే * వానిఁగూడిన
మానసమెంతోరంజిల్లునే * యెవ్వరైనగాని॥ అక్కరో.

ముఖారి * ఆది

పల్లవి — అక్క అలేనికాఁపురమాయె * నతనిమనసు లేదాయె

అనుపల్లవి — ఎక్కడిదికదానిపాలాయె * నెవరాడినరోసము లేదాయె॥
మగువనాపేరుదలపదాయె * మమతలుమఱపాయె
పగలు రేయునందేయునికాయె * బాళియెక్కువాయె
సొగసులీవెనుకమెండాయె * వగలు సేనాయే
ఇగురుబోణులకునవ్వులాయే * నేమమ్మ వలపుమందమాయె॥ అక్క అ
ఇంటిదోవతొంగిచూడదాయె * సొంటు వెదకుటాయె
ఒంటిగాజెప్పిచాలాయె * నోర్వలేదాయె
తుంటవిడుచుసహవాసమాయే * మంటిముక్కాయె
అంటననుచునీసునిందాయే * నడగించనిగొప్పమ్ముత్తైమాయె ॥ అక్క అ
దానిపొందుసంతోసమాయె * దైవముతోడాయె
చానరో నాపొందుకల్లాయె * సడ్డలేకపోయె
తానుముర్వ్వగోపాలుడాయె * దయలుదూరమాయె
కానివారికిదివేడుకలాయె * గయ్యాళివానికిసతమాయె ॥ అక్క అ

ఘంటారవము * ఆది

పల్లవి — అట్లేయుండేవుసుమీ * నాప్రాణనాథ

అనుపల్లవి — అట్టెయందుండకిందువచ్చెదననీ*
యానబెట్టితివి సుమీ నా ప్రాణనాథ|| అట్టె||

ఇంతలోనీవీడకు రాకుంటే నిన్నిగుకా * వేరి కాలువసుమీ
ఇంతింతనీకెమ్మోవితేనెలానకుంటె*యిదుగోనో రెండిదిసుమీ నా ప్రాణ
[నాథ|| అట్టె

వినరానీవు[illegible]గాఁటలేకుంటేపున్నను * పున్నన వెన్నెల వేడిసుమీ
వనజాక్షనీవి[illegible]వచ్చెదాకతల* వాకిలెయిల్లుసుమీ నా ప్రాణనాథ|| అట్టె||
మురచిమోవితేతోనైనమాటలాడేవుగనుక*మ్మనసువిరిచెన్నరుసుమీ
శరణుమువ్వగోపాలయీరేయికూడ* జాగుసేయక నేరమ్మీ నా ప్రాణ
[నాథ ||అట్టె

పంతువరాళి* త్రిపుట

పల్లవి — అడపగత్తెవానివంటిదైతేచాలా * ఆగ్గుగూరుగాము గదా
అనుపల్లవి — పడఁతిరోమామువ్వగోపాలుఁడిటువలెఁ*
బాడిదప్పినందుకు - ఓ చెలియా|| అడపగత్తె||

కలికినేనులేనప్పుడు దానికిఁ*గన్నుల మ్రొక్కునట
ములుచనైతనకొక్క ముద్దుబెట్టుమని*మూఁగిచాచునట
కులుకుచు నడుపందుకొనుచు దానిచెయ్యి* గోరుదాకించునట*
తొలఁగినాతోనవ్వదోసమనియది*తోదోపులవచ్చెను- ఓ చెలియా|| అ||
వీరువారిచ్చటనుండేరు వాకిలి* వేసిరమ్మనునట
సారెకు దానితోఁబచ్చి దేరమిగుల*సరసములాడునట
చేర రావద్దు వద్దనఁగా నే పెటలోఁ* జెయి వేయవచ్చునట

మేరుమాగిసి తాగానందుకుఁగాక మించనాడివచ్చెను-ఓచెలియా॥అ
కోమలి నేనీడనుండు టెల్లనీ*కోసమని పలుకునట
వేగురుదాని పైపంశ్లగోరికి చాల*వెరపించిచూచునట
ప్రేమతోనినుగూడకున్ననన్నునీ * పేరఁబిలువమనునట
ఖామరోయిటువంటిమువ్వగోపాలుని*పదరిపొందు జేసెతి-ఓచెలియా॥

ముఖారి*ఛాపు [అడపగత్తె॥ ౭

పల్లవి — అడుగరమ్మాయతనిపైనూరక* అలగినాటకటరే

అనుపల్లవి — పడుచుఁదనముమానిమువ్వగో*
పాలరాయనివానబెట్టెసీ॥ రడుగరమ్మా

ఫ్రాదిదానింటికిపోగానుమా*సాలఁతిచూచిబెదరించిన
దానికిలంచమిచ్చెదనన్నది తానో నేనో
వానిపైలేనివికల్పింపరాదు*వాడవనితలెల్లవినఁగ
దాని నేఁజూడక తాళలేనన్నది*తానో నేనో అనబెట్టిమీ॥ రడుగరమ్మా
అలుకుదీరిదానివాకిట*నిలిచివీధిలోనన్నుజూచి
తలుపుమూలదాగియున్నది*తానో నేనో
అలసివచ్చెననుచుఁజకెక్క * రానవాలిచ్చినవారగించి
తలిరుబోణి మోవిరుచికిరాదన్నది*తానో నేనో- అనబెట్టిమీ॥ రడుగ
పొలపుమీఱ దానిగూపు*పలకమీఁద వ్రాసిపాణి
తలమునవుంచికనుఁగొనుచున్నది* తానో నేనో
కలసిమామువ్వగోపాలరాయని*కౌఁగలించి తేలఁదాని

శృంత యోగంబులు:

కాపీ * చాపు

పల్లవి — అద్దిరక్షేన్నాది * తనెక్కడా నె * వదలీ నేనీవి

అనుపల్లవి — మదిలోనన్నటి శ్రీమొ * మంత్రించెఁ గాఁబోలు
సుదతిమువ్వగోపాలుఁ * జూచిన మొదలు ॥ అదరీనే

ఇదియే మోమాయా * చిలుక వచ్చి * బెదరించిపోయా
నిదురకంటికి రాక * చిన్నటాలనుండి
చెదరీ నేచిత్తము * చెలియయేమి సేతు॥ నదరీ నె॥
అప్పుడె కొమ్మా * నన్నే వాఁ * డడిగించెనమ్మా
ఒప్పకమా వార * లూరకుండుటఁజూచి
యుప్పతించి వాఁ * డు సురసుర నె నేమో॥ అదరీ నే ॥
పీలతోనిండు * వచ్చితగి * లించె నేమంచు
బాలరో మువ్వగో * పాలుఁడు ననుగూడ
నీలాగు నేమే మో * జాలము జేసేను॥ అదరీ నె-నా

బేగడ * త్రిపుట

పల్లవి — అదినోముఫలమె యో చెలియా

అనుపల్లవి — పదరవేమువ్వగో * పాలునితోను॥ అదినోము

ధనముచేత * జవ్వనముచేతఁజక్కఁ
దనమ్మునసట వే * ఘనతలు
వినయేముజాణ * తనముగలుగుట
వినుతికెక్కరె * వనితలు॥ అదినోము
మించిపయ్యెద * నుంచిచాలలా

లిందివేజనీ*యెంచక

మంచివారిఁర*మించఁగలుగు

చంచలాక్షిరో*కొంకెయూ|| అదినోవ

మేలువాఁడని*న్నేలినమువ్వగో

పాలు నేచుఁదు*మేలటవె

నాలిముచ్చుగ*య్యాళివై నని

కేలఁగ్గునే*తాలిమి|| అదినోము-౧

మధ్యమావతి*త్రిపుట

పల్లవి — అనుకోపమేమున్నది*అకట-అలేనందుకు

అనుపల్లవి — ఎనసిగూడిన*న్నెడబాసినందుకు|| అనుకో

మోముమోమునజేర్చి*మోవీయనైతినో

ఆముకొనిముచ్చట*లాడనైతినో

నోముఫలమిందితే*నో మోహనాంగిరో

పామాడిజోగి*ఎవైబోయెనా బ్రతుకు|| అను

అలమికౌగిటజేర్చి*యందుకోనైతినో

కులుకుగుబ్బలఱొమ్ము*గుమ్మనైతినో

తెలియబోశిరోపిన వె*తనకుగానిభూమి

ఫలమైయేమిమొవరి *పాలైతెనేమి|| అను

మరుకేళి నెనసినా*మనసీయనైతినో

కరమెంచియుపరతి*గలయనైతినో

తరుణిమువ్వపురి*ధాముడునన్నుగూడి

అరటాకుముల్లుసామ్యమై నందుకిప్పు॥ జనుకో

శంకరాభరణము * ఆది

పల్లవి — అప్పటికిని న్నెంచెదనే*అతివ

అనుపల్లవి — ముప్పొంగియల*మువ్వగోపాలునిదోడ తెచ్చిన॥అప్పటికి॥

పనిబూనినాకో అకై * నెనరుబుట్టమాటాడె

ఘనమై నవిరహవే*కనదీరను

వనితరో నా ప్రాణ*వల్లభునొనరగూడికా

కనికరమునమనసులో*కరగిగనుండ జేసెన॥ అప్పటికి

ఇదివరకువిభుగౌగి* లెడబాసి మొలుగగనుక

తొనమొపలిదియని*తోచకమది

చెదరివిగులు చేత*జిక్కినను జేవికాయుందు

వదరోనను గా*వలసినకుచుకొన్న అప్పటికి

మునుపటివలెమాలి*మిని మువ్వగోపాలుడు

కిలుకదీరనన్నునురు*కేళినేలగా

అనుదినమునీలాగే*మొనసియుండుమడని

కనకాంగిరోమాటవాసి*గట్టిగా గ్రక్కొన్న॥ అప్పటికి॥౧౨॥

కేదారగౌళ*త్రిపుట

పల్లవి — అన్మనే జెల్లచాలునీ వెక్కడి* యాడదానవె

అనుపల్లవి — సన్మతితో మువ్వగోపాలునిపొందు*సతమనియుంటివి॥అ॥

ఎంతవలపైనను మొగవానికస*మిచ్చి మాటలాడుదుర

ఇంతలోనే వాడు రాకుండే*వింతలజిక్కుదుర

సంతసమెన్నడు లేదాయనో వాని* సడ్డసేతురా బుద్ధి
మంతురాలవనివద్దంటేమున్నునా* మాటవిన్నవైతివి అమ్మ నేజే
కలికి ప్రాణేశ్వరమ్మనిబయలుగా* కౌగలించేవు
పలుకరించియదేమన్ననాతోడ* భ్రమసిమాటాడేవు
పలుమారు వానిపేర జెలికత్తెల* బిలిచేవు ఎంతు
వలచేవారు కద్దుసీమలోనీవలె* వలచేవారు లేరు॥ అమ్మ నేజే
ఇదియేమోయన్నము వానిపొత్తునే గాని* హితవుగాద నేవు
మదిగాశ్షిమువ్వగోపాలునొద్దనె గాని* నిదుర రాద నేవు
ఔనిరేవు వానిపైమనసు నిలుపలేక* మొనచలె మాడినావు
ఎదలోని వెతదీర దనీ మోహ* మింతకు దెచ్చెగా॥ అమ్మ నే- ౧

నాదనామక్రియ* త్రిపుట

పల్లవి — అయ్యయ్యో వెగటాయనె

అనుపల్లవి — పయ్యెదమీద జేరి* పవ్వళించియుండే సామికి ॥అయ్యయ్యో

వెలదినా మోము తెప్ప* వేయక కనుగొన
కలయనిండుసంజచీ* కటిగమ్మితె
కలికినీ మున్ను మోము* గానరాకయుండునని
తెలిపి ప్రొద్దుండగానే* దీపము దెమ్మనే సామికి॥ అయ్యయ్యో
వనజోడివినుమమ్మ* నాపైచాల ప్రేమచే
తనదంతమున వాయ* వరము నొక్కి
మొనసిమాటాడితే* మోవివిషవపలెనని

మదిరాక్షి వినవమ్మ*మామువ్వగోపాలుఁడు
నిమరించినఁగౌఁగిలి*వదలీనని
పదరిశయ్యమీఁది*ముచ్చటికొంగులు నాలుగు
ముదముతోఁగట్టిగా*ముడిగొనునను సామికి॥ అయ్యయ్యో॥౧౪॥

భైరవి*ఆది

పల్లవి — అయ్యలునీవిట్ల*అలిగియుండుర
అనుపల్లవి — తియ్యవిల్తునిగన్న* దేవా మువ్వగోపాల ॥ అయ్యలు ॥
కలికిరో రమ్మని*కస్తూరినుకరికల్
వలచు చెక్కిళ్లపై * వ్రాయునపుడు
చెలువుఁడానీగోటి*చెనకులుమించఁగఁ
చలమున నవ్వులకు*జడగొని బెదరించితే॥ అయ్యలు॥
జంటిపనులుదీటిన*జాళువారవికయు
తొంటికై వడిమించి*తొడిగిచూచుననుచు
జంటవై నీవు నా*చను మొనలంటగ
కంటినీవగయని*కన్నులబెదరించితే॥ అయ్యలు॥
విందుకురమ్మని*వెలలేనినా మోవి
విందారగించిన*వింతఁగనుంగొని
అందుకుబదులుగా*నలమి నెపైకొని
పొందు వేళలో నిన్ను *బొమముడిచి బెదరించితే॥ అయ్యలు ॥

ఉసేని*త్రిపుట

పల్లవి — అలిగితే భాగ్యమాయ * మతేమి వా* దలిగితె భాగ్యమాయ॥

అనుపల్లవి — తలిరుబోణిరో వాని*దండించగలనవా॥ డలగితే

అరసొంపుమాటలా*డే వానికి నేఁ

దరుణిరో మంచి*దాననయ్యేనా

సరసకు రాఁడాయ*సకియరో నా మోము

తిరిగి చూడఁడే మో*దేవుఁడున్నాఁడు వా॥ డలగితే

జాలి లేదిఁక*నేలనాతోఁబొందు

చాలు గాఁబోలు*సంతోషమాయ

నీలాగు నె వాని*కి తవు గాదే మో

నీల వేణిరో నాటి*నెనరించుక లేక వా॥ డలగితే

బాల ప్రాయము నాఁడె*భ్రమియించినన్నువాఁ

డేలినసుద్దు*లెన్నెన్నో గలవు

చాలనాతో బా*సలు చేసిన నాఁడేమో

బాలదోమువ్వగో*పాలుఁడెప్పుడు వా॥ డలగితే॥౧౬॥

సారంగ*చాపు

పల్లవి — అలుకదీ తెనా*నే దైనమీ*యలుకదీ తెనా

అనుపల్లవి — పలుకులాడుకుంటి రాముమువ్వగో*

పాలుఁడనీవు ముద్దులగుమ్మమీ॥ యలుక॥

చక్కెరబొమ్మమీయిద్దరిమనసు*చల్లనాయనా

నిక్కమానతీయవే నేఁడుమీ*నెంజిలిదీతెనా

మక్కువతో నే డైనమీకు*మంచిదినమాయనా

అక్కడికక్కడని భుఁడువీవు*నసురుసురని...

సుదతిరో యొకరికొకరు మోములు*జూచుకొంటిరా
పెదవులానితియ్యనిముద్దులు*బెట్టుకొంటిరా
అదుముకొనికాగిళ్లనిద్దఱు*గదసియుంటిరా
పదరివానికినీకుబోయ*పగలవలెనేయుండెనేచెలియమీ॥ యలుక॥
బాలరో నేడైననేకశయ్యమీఁదఁ*బవ్వళించితిరా॥
మేలుమేలనియిద్దఱివలపులు*మెచ్చుకొంటిరా
చాలవేడుకతో మువ్వ*గోపాలుఁడునీవుగూడితిరా
వేళవేళలచాడిమాటలు*వింటిమనుకొంటిరిగదవెమీ॥ యలుక॥౧౭॥

సావేరి* ఆది

పల్లవి — అలుకోసాలయలుకో* తెలియదమ్మలార

అనుపల్లవి— తలఁపులుతెలియవలెను*దాళరేమీసుచెలులార॥అలుకో॥

కన్నెచిన్నతనమేమంటె*కన్నులుతేలవేసెను
చిన్నెలుజూచియాపెవిభుఁడు*చిరునవ్వునవ్వెను
ఉన్నతిరిదేమంటే*యువిదయెంతేనుసురనెను
వెన్నునినేనదలించితే*వినివిననట్లుండెను॥ అలుకో॥
చెలియవిభునిభుజముపైఁ*జేరుకపోతేవలదని
సొలపునఁజెంగటఁగూ*ర్చుండుమనెను
అలివేణియతనికెమ్మోవి*యానెదననియందుకోఁబోతె
చెలువుడావలిమోమై తన*చెక్కిలిగదియించెను॥ అలుకో॥
రమ్మనితిల్లగోవింద*రాజాయనిపిలిచితె
కొమ్మరో తనపేరుమువ్వ*గోపాలుఁడనెను

ఎమ్మెతో మీకిద్దరకు* నేనసియుంటిగాయంటె
నమ్మితో నాపెగగ నేను* నెలతయతఁడుతలయూచెను ॥ అలుకో॥౧౮॥

మధ్యమావతి* ఆది

పల్లవి — ఆడబుట్టువుబుట్టున*న్నలయింతుగ

అనుపల్లవి — వేడుకొన్నరా నేయిపుడు* విభుడుమువ్వగోపాలుడు॥ఆ॥

(మొ) క్కివేడినవినక* మోడిజేసేదిన్యాయమా
అక్కరో నామోహమి*ట్లాపదయ్యోగా
దక్కిదక్కించుకొనేనంటే*దయయెంతైనదెలియనీడు
నిక్కము వానికిగాని* నేమ్మెనిచెలువనేమిసేయు॥ ఆడబు॥
పండువెన్నెలకాకాయ* భావజుడమ్ములనేయ
గండుగోయిలరవళి* మెండాయనిపుడు
కండచక్కెరమోవిచ్చి*కౌగిలించడాయె
నిండువేడుకలవాని* నేనయవితను వేమిసేయ॥ ఆడబు॥
పపుమీల విన్నవాఁ*డెనసిన న్నేలిన వాడు
గాపుచేసి రాకున్నాడు*రమణిరో నేడు
పాపజాతినావలపు*పడతిరెూటులకూడు
కోపగించిరాడుమువ్వ*గోపాలుడైనవిభుడు॥ ఆడబు॥౧౯॥

ముఖారి*ఆది

పల్లవి — ఆలాగేమందినికాని*మ్మనవైరెూయమ్మా

అనుపల్లవి — బాలమువ్వగోపాలుఁడు*పంతమెసాధించెనమ్మా॥ఆలా॥

వినవేవానికినాచెలి*విడెమెననుగారాడట

ననమొమురుకట్లనిలి*చిన కాదట
ననుజూచిన పాపమట*నామాటంటె నైచదట
తనకుగానియీ మేను*దాచిమొవరికయ్యీ్యానమ్మా॥ ఆలాగే॥
విరిబోణి నేనున్నయింటి*పొరుగిల్లైనఁజేరడట
అరసినేవచ్చినదోవ*నైన రాడట
సరి నావలెనున్న ప్రతి*మల నైనఁగనుఁగొనఁడట
సరసిజాక్షియీపాపపు*జన్మ మేవరికయ్యీ్యానమ్మా॥ ఆలాగే॥
వనితమువ్వగోపాలుఁడు*తనుదానొచ్చుకొన్నాఁడట
తనతో నేమిపనియున్నదిపో*మ్మనినాడట
ఎనసినదికల్లలట*యిచ్చినబాసలేదట
మనసులేనివానితో నే*నుల్లాడియెందుకయ్యీ్యానమ్మా॥ ఆలాగే॥౨౦॥

సురట*త్రిపుట

పల్లవి — ఇంటికి రానిచ్చేనా*యీ మేనితో*నింతి వానిఁదలచేనా

అనుపల్లవి — గొంటుకాడుమువ్వగోపాలరాయఁడు*
తంటలుచేసి తేదండించకవిడిచేనా॥ ఇంటికి॥

ఇతనికి వేరచి నే*నీఁకలంచమిచ్చేనా
ఇన్నాళ్లవలెననుస*రించేనా
బతిమాలి నేరాయ*భారము నుంపించేనా
పలియనిమునుపటి*భక్తిదయలుంచేనా॥ ఇంటికి॥
ప్రేమఁదలఁచితన*మోమైనఁజూచేనా
ఏమిచెప్పిననిజ*మెంచేనా

రామఅయినదె గాని*రచ్చకు వెలి చేనా
ఆమాటసభలోనె*వనకవిడిచేనా॥ ఇంటికి॥
ఎనసిన మొకమాట* మెంతైన గాంచేనా
ఎంతో వేడినమాన*సిచ్చేనా
వనితపట్టినపట్టు*వట్టిదనిపించేనా
పనిఖూనిమువ్వగో*పాలయనిపిలిచేనా॥ ఇంటికి॥౨౧॥

కల్యాణి*ఆది

పల్లవి— ఇంటి కేలరా డేముద్దులబాల* నేతాళజాల
ఇంతిరో విరహమె చ్చె నేచాల

అనుపల్లవి — కంటకుడైయున్నాడు*కందర్పుడుమదిని
బంటుపంతమిదే మేలా*పడతిరో వరదుడీ వేళ॥ఇంటి కేల॥

చిన్ననాడే వలపించినాడు* నా మేలు వాడు
అన్నె కారిచాడివిన్నాడు
నన్నుకలలో నైనజో*డెన్నడెడబాయని వాడు॥ ఇంటి కేల।
భాసురాంగి సేయుమాయవల్ల*నలగినాడల్ల
భావమే మో తెలియదు మెల్లమెల్ల
నాసరివారిలో నెల్ల*నగుబాటుచేసె నేజెల్ల॥ ఇంటి కేల।
కూరిమితో మరు కేళిలోన* న్నేలుమువ్వ
గోపాలు డెంతో సంతోసాన
నారీమణి నెలి నేనైన*మీరిన మోహములోన॥ ఇంటి కేల॥౨౨

పంతువరాళి * చాపు

పల్లవి — ఇంతకంటెఁ దాన న్నేమి చేసిని * యింకఁ గొంతయున్నదో
అనుపల్లవి — పంతముతో మువ్వగోపాలరాయఁడా * పడఁతి యింటనుండి॥
ఇంతకంటె

ఆసతో నేఁ గాఁగిలించుకోఁబోతేను * అక్కడయుండుమ నెను
ఈసులేక మోవి తే నెలీ రాయంటె * నెంగిలయ్యీన నెను
కాసంత రమించక నోటివిడమిమ్మంటె * కసరి లేద నెను
నాసరి వారిలో నీయుదాసీనము * నలినాక్షిరో చాలదా॥ ఇంతకంటె॥
ఇందుండి యాకుఁజుట్టి చ్చెదనంటె * హీనవు గాద నెను
అందుండి మోమైనఁ గనులఁ జూచెదనంటె * నందుకు వద్ద నెను
పొందుగఁ బాదములొత్తెదనంటె వచ్చి * ప్రొద్దాయ బొమ్మ నెను
మందయాన నో నీమీఁదిమ్మమత * తలఁచితిన నెను॥ ఇంతకంటె॥
వీధి వారితోడ నామీఁది మనస్సు * విఱిగినద నెను
ఆదరించి నాతో మాటలాడనంట * నానలిమకొ నెను
వాదించి నీపొందు వద్దని గట్టిగ * వక్కలాకు లిచ్చెను
మోనముతో నన్నేలిన చక్రని * మువ్వగోపాలుఁడు॥ ఇంతకంటె॥ ౨౩॥

కాంభోజి * ఝంప

పల్లవి — ఇంతదయగల వాని నేలరావద్దంటి * వెంత నిర్దయురాలవే
అనుపల్లవి — సంతతము మా మువ్వగోపాలస్వామినీ *
సరసత్వము లెఱుంచునే * యో చెలియరో॥ ఇంత॥
వెలదిసీసుసుమ్మృతమనినించుకొలువులో * వేనోళ్లఁ గొనియాడనే

పలుమారునీకుసరిరూపవతిలేదనుచు* బాసజేసెదననియేనే
తెలిసిపదివేలజన్మములకునీరుణము* దీర్చుకోజాలనవేనే
తెలియతనమీఁదనీవలుకఁజెందినది తా* చేసినపాపమనేనే* ఓచెలియ
ఇంతదయ [రో॥

మునునీదుకెమ్మోవి తేనెలానఁగఁ బ్రాణ* ములునిలిచియున్నవనేనె
ఘన్నమైనవిరహవేదనకోర్వజాలనిఁక* కాచిరక్షించుమనేనె
తనువుతనసొమ్మెయిచ్చకముగాదీమాట* తనచిత్తమెఱుగుననేనె
వనజాక్షినవఁగబనిలేదునాపాలిదై* వముకరుణదప్పెననేనే* ఓచెలియ
ఇంతదయ [రో॥

ముందుమాముద్దుగోపాలరారాయనిన* ముద్దుతామఱువననేనె
కందర్పుఁడేఁకనేమిచేసునోయెరుఁగమా* కిలికితోదెలుపుమనేనె
మందెమేలముననేనాడినమాటతన* మదినుంచవలువదనేనె
యిందుముఖిసనుగూడిలాలించినసొగ* సెంతనుచుఁదలతుననేనె* ఓచెలి
ఇంతదయ [యరో॥

బిలహరి * త్రిపుట

పల్లవి — ఇంత తెలిసియుండి* యీగుణమేలరా

అనుపల్లవి — పంతమాముద్దుగో* పాలనాసామి॥ ఇంతదెలిసి॥

అలుకచేసియింటికిరా* వైతివినెనర్రైన
చెలికత్తెలున్నారా* పిలువవచ్చేరా
చెలికత్తైలైననీవె* చెలువుడవైననీవె
తలఁచిచూడనాపాలి* దైవమునీవె॥......................ఇంత తెలిసి॥

వింతదానివలెనన్ను * వేఁడుచేసిరా వైతివి
అంతరంగులు నా్న రాన*నా్నదరించే రా
అంతరంగమై ననీవె*యాదరించిననీవె
వింతించిచూడనా* జీవనమునీవె||............................ ఇంత తెలిసి||
శ్రీనిధిమువ్వగోపాల* చేపట్టిన న్నేలితివి
నా నేర్పు లెవ ర్తైననా*నందించేరా
నా నేర్పులై ననీవే*నమ్మికలిచ్చిననీవె
యానగాబలికెద నా*యానందమై ననీవే||..............ఇంత దెలసి||౨౫||

ఎదుకులకాంభోజి*ఆది

పల్లవి — ఇంతనిరాకరింతురె* యో చెలియనీ* వింతనిరాకరింతురె
అనుపల్లవి — పంతగించినీపీలాగు * పాపమునకొడిగట్టి || ఇంతనిరా||
తనువునీసొమ్మ నేనట*దయ వాఁడన నెనట
మనసునిలుపఁగాజాల*నని మొ కై్రనట
నినుదూర నోరురాక*తనుదాఁదిట్టుకొ నేనట
ననబోఁడినీవెంత రాతి *మనసుదాన వే||........................ఇంతని రా||
జిగిమోవియాననిచ్చి*జీవమునిలుపుమ నేనట
వగలఁబెట్టిన న్నేచ*వద నెనట
మగువ నేమసురంటె*మంచిదికాద నెనట
దిగనాడితేగట్టిగఁ* దెగువ సేతున నెనట||.......................ఇంతనిరా||
కలికిపింహ వేదన చేఁ*గన్నీరునించెనట
చెలియనిమూడిగము* సేతున నెనట

కలసియొప్పటివలెఁ*గరుణించుమనెనట

యలిగిమువ్వగోపాలు*వాదరించకయీవేళ||............ఇంతని రా||౨౬||



పంతువరాళి*త్రిపుట

పల్లవి — ఇంత ప్రొద్దాయ*నింక వాఁడేమివచ్చీని

అనుపల్లవి — చింతింపఁబనిలేదు* చెలియమువ్వగోపాలుఁ||డింత ప్రొ||

చేరినాతో నేస్తము* చేసినపాపమా

కీరవాణిరో నేలవే*గించే వేనీవు

నూరినగంధకస్తూరి*పారవేసి పవ్వళించు

పరమణియింటనున్నాడో*యూరెల్లమాటుమడఁగెఁ|| ఇంత ప్రొ||

భాసురాంగిరో వినవె*పక్షులు మొదలుగాను

వాసములు జేరితమ*వనితలఁగూడెఁ

ఆసించినఫలించే*దరుమగాదటవే నేఁ

జేసినపాపమెవ్వరు*చేసినారేయో చెలియ|| ఇంత ప్రొ||

పన్నీనవేడుకతోను*పడకిల్లుశృంగారించి

యెమ్మెకాఁడువచ్చునని*యెదురుజూచితి

సొమ్ములేలేవిరులేలే*సొగసెవ్వరుజూచెదరె

కొమ్మనన్నేలినమువ్వ*గోపాలునినమ్మరాదె|| ఇంత ప్రొ||౨౭||

కళ్యాణి*త్రిపుట

పల్లవి — ఇంత మేలుదానవా * యోచెలియనీ*వింత మేలుదానవా

అనుపల్లవి — ఇంతిమువ్వగోపాలు*నింటికేలసొమ్మంటివె||ఇంత మేలు ||

చిలుకొక్కటేమనులేదు*చిలుకపంజరమునఁ

బలుకకున్నదియల్ల * భావమేమో
తెలుసుకొందామని * తెరచాటుననుండిన
కలికిరో వాడెవ * కన్నెని వాండడంటివి॥ ఇంత మే॥
హరియేమంమవోయని * మాటాడక నీగుట్టు
సరిసెవనగేల * సద్దముగూని
మురిపేముతోనీదు * మోవిపిరివిచూచుకొని
నెకజాణవైనవా * నికినీకు లేదంటివి॥ ఇంత మేలు॥
వానిబంగారుదుప్పటి * వాసనజూచిగుబ్బల
పైనొత్తుకొనిమువ్వ * గోపాలయని
ఘూనియింకొకసారి * పొంగకేలపొమ్మంటివి నాడ
దానిబుద్ధియెంతమాత్ర * హనికూరుకొంటివి॥ ఇంత మేలు॥ ౨౫॥

శంకరాభరణము * త్రిపుట

పల్లవి — ఇంత మోహమేమిరా * యిందిరికంటె * వింతిచక్కనిదేమిరా
అనుపల్లవి — సుంత సేపుదాని * జూడకుండగలేవు
అంతరంగముదెలుపవదియేల * మువ్వగోపా॥ ఇంత॥
నీకెమరుగవచ్చునా * నెనరూరగ * నిందుకౌగిటజేర్చునా
ఆకుమడుపులిచ్చునా * తనచెలిమి * కైనవాడని మెచ్చునా * తమిహెచ్చ
పకచిత్తమునమిరిద్దఱు * వింపుసొంపుగనున్న ముచ్చట [నా
నాకువినవినవేడుకయ్యారా * యిపుడానలీరా॥ ఇంత॥
మోవిపానకమిచ్చునా * కొసరికొసరి * ముద్దులాడనిచ్చునా
తావిపువ్వులుదెచ్చునా * తనసొగసుకు * తగినవాడని మెచ్చునా * మనసి

నేవరే మొగడు కావలెనని * భావజుని ఘగాజలొనరించిన [చ్చనా
యావనిత పేరేమి సెలవీరా * సిగ్గేలలేరా॥ ఇంత॥
సంతోసముగ నాడు నా * తంబుర మీటి * సంచు పాటపాడు నా
వింతరతులఁగూడు నా * ఆసమయమున * విడువకుమని వేడు నా * కోనియా
సంతతమున నన్నేలుకోనియా * కాంతపై వలచినవుడెయిక [డున
కొంతయున్నదో మువ్వగోపాలా * గారడమేలా॥ ఇంత॥౨౯॥

వసంతభైరవి * ఆది

పల్లవి — ఇంతరాపు చేసితే * నే నెటులోర్తునే

అనుపల్లవి — ఇంతిమువ్వగోపాలుఁడు * వింతదానివలెనన్న॥ ఇంత

మొలవాడిడకు వచ్చి * మొక్కి పొందవలెనన్న
సనయుడవద్దు నేస్తమే * చాలునంటినే
కదసి నామాటవినక * కాళ్ల వేళ్లఁబెనగుచు
పదివేల బాసలు చేసీ * బాయజాలననే వాఁ॥..........................డింత॥
మనసు దెలియవలసి * మాయింటికి రావద్దన్న
కనుగొనదిటవు లేక * కన్నీరు నించెనే
పెనగొన్న తను కాన * పెదవు లేనడపుచు
నినుబాయలేనని * నెలతబతిమాలిన వాఁ॥...............................డింత॥
నీమాటనన్ను రాదోయి * నే చాలకోపగత్తెను
ఏమన్న నేమివచ్చునో * యెంచుకంటినే
మోముజూచి వాడుతన * మోహము మెప్పూటకాపని
కోమలిరో మువ్వ * గోపాలుఁడు ననుగూడి॥...................ఇంత॥౩౦॥

యదుకులకాంభోజిరాగము * ఝంప

పల్లవి— ఇంతలోనె అల్లవానినన్ను కూర్చి * యెడఁబాయఁజేసెగా దైవము

అనుపల్లవి — చింతింపఁబనిలేదు * సేయుపూజాఫలము ॥ఇంతలోనె॥

ఆరునెలలై ననుఅతఁడు నేనొకచోట * హాయిగాఁగూడియుంటిమా
మారుకేళికి నెంతో వెతఁజెందితిగాని * మనసుమనసౌక్కటైయుంటిమా
దూరుకులో నైతిఁగాని గడసేపై నను * తొడతొడసోకియుంటిమా
పేరెచెప్పిమాటలకొక్కటై నను * ప్రేమతోఁ బిలుచుకొంటిమా
ఇంతలోనె [ఓ చెలియరో

చక్కగావిభుఁడు నేనొక్కటై నను * సరసములాడుకొంటిమా
చక్కెరకెమ్మోవియానియొకరికొకరు * చవిజూచికొనియుంటిమా
అక్కలులుదీరఁగాఁగౌఁగిటిలోనడఁగి * యల్లిబిల్లిగనుంటిమా
పక్కలోపలఁజేరియాటలకై నసతి * పతులనుకొనియుంటిమా * ఓ చెలి
ఇంతలోనె యరో

బాళితోముువ్వగోపాలుని పై వేడ్క * పదమైనఁబాడుకొంటిమా
బాలనేనరునముచ్చటలాడుచువిరుల * పానుపు పైనుంటిమా
చాల ప్రొద్దుగ్రుంకి యొకనాడై నను * జాగరమైయుంటిమా
కాలమెప్పటివలెవానితో నేఁగూడి * కాపుజెందఁగజేసెగా * ఓ చెలియ
ఇంతలోనె [రో ॥ ౩౧॥

ధన్యాసి * చాపు

పల్లవి— ఇంతిరో వరదునికినీ పై * నెంత మోహమే

అనుపల్లవి— సంతతంబతని వెతజూడఁ * జాలకయుండువచ్చితిని ॥ఇంతిరో॥

చెక్కిటచేజేర్చుకొనెను*జిలునవ్వునవ్వుకొనెను
అక్కటనే(దలచినట్టె*నైరాదనెను
మక్కువమును జేసినచెలిమి*మఱపురాదాయనెను
చక్కనియూ చెలినిగూడని*జన్మమేటికిజన్మమనెను||............ ఇంతిరో||
పడతి(యుండుండి నేనేమి*పాపము చేసితిననెను
తడవుని న్నెడబాసి*తాళలేననెను
నుడువనోరాడదనెను*నోసటచేయుంచుకొనెను
అడిగితేమీరేమైన*నార్చ్చిరో...ర్చ్చిరోయనెను||.................. ఇంతిరో||
పలువరింపుచుమాముువ్వగో...లుడైనవరదు(డు
నలినాక్షియూనాటివింత*నడు...నోయనెను
తలచియసురుసురుమనెను*దైవమిట్లుచేసెననెను
వలపనేపాపముప్లగ*వారికైనగారాదనెను||............ఇంతిరో|| ౩౨||

మధ్యమావతి * త్రిపుట

పల్లవి— ఇంతేమోహములేదా*దిపుడు తెలిసెగదరా

అనుపల్లవి — పంతగించిమువ్వగో*పాలరావైతివి||ఇంతే||

నీవువచ్చినమొదలు*నిమిషమేయుగముగా
మావనితయొంటిగా*మదిగుందుచు
భావమున(గనుదానె*పలుమాటునొచ్చుచు
ఈవేళదాకభుజి*యించకనేయున్నది||........................... ఇంతే||
నేవరైననుమువంట్టి*నెలతలతో(బలుకక
కనుమూసితానొక*గడియనిద్రింపక

గానబునొమ్ము బెట్టక*కొప్పుచక్క-ముడువక
మనసిజుని కాక చేఁ*గనలుచున్నది||................................ఇంతే||
వలచిన చెలి నేడ*బాసియీరీతి గాఁ
జలముజేసెదవున*వ్వులకైనఁదోలుతఁ
గలిసిన వాఁడవిట్ల*అలగిన దెల్లమా
వెలత చేసిన పాప*ఫలమేమో అకట||..........................ఇంతే||౩౩||

కేదారగౌళ*ఆది

పల్లవి — ఇందుకుపగజేసెనా*యీద్దైవము।
అనుపల్లవి— కుందరదనవిన వేమువ్వ*గోపాలునేడబాపినది గాక||ఇం||
నాపుణ్యమిట్లైనందుకు*నాతిరో నీవుండిగదా
ఈప్రాణములు గాపాడితి*వింత కాలము
దాపున నెవ్వారుదృష్టి*దాకించిరో మోర్వఁజాలక
బాపురే నీకు నేఁడూరి*పైనమువచ్చెనా చెల్లె||........................ఇందుకు||
దంటచెలులునొద్దికైనా*జంటనీవుండగాను
నొంటినున్న దిగులుదీరి*యుంటినే నేను
మంటమారితనమున నే*మామనో యనినీ వెంచి
కంటికి ఱెప్ప గాదిన*క్రమమునఁబోషించితివి||..................ఇందుకు||
పడఁతిరో మామువ్వగో*పాలుఁడు ననుగూడి చాల
తడవాయనేమో గాని*తడజేసెననుచు
నుడుఁకుచున్న నామనసున*కొక్కింతైన భయము
వొడమ నీకి నాపచితపు*బుద్ధులుబోధించితివి||...............ఇందుకు||౩౪||



బిలహరి * ఆది

పల్లవి— యిందుకునే నేమి సేతు నే*యేమందునే

అనుపల్లవి—మందమైనమనసుసిగ్గు*మాలినదయ్యెనయ్యయ్యో||ఇందుకు||

దానింటికిబోయెనని*తరుణులచేతవిని
ఆనబెట్టిరావద్దనే*ననియుంటినే
వానిమోముజూచినపుడె*వలపురెట్టించిచాల
ఈనినపులివంటికోప*మెందుబోయెనో యావేళ||...............ఇందుకు||

అతివరో దానికిసొమ్ము*లంపించెననివిని
యతనిమోముజూడ*ననియుంటినే
కతవింటేయనివచ్చి*కౌగిటఁజేర్చినపుడె
అతిశయమైనరోష*మపుడేనో తోఁచదాయె||...................ఇందుకు||

సుదతిరో దానింటవానిఁ*జూచితిననివిని
యదిమొదలట్టిట్టుజేసె*ననియుంటినే
ముదముతోడుతవచ్చి*మువ్వగోపాలుఁడు
మదనకేళిఁగూడినపుడె*మాటలన్నియునుఁబోయె||......నిందుకు|| 3 ౫||

పున్నాగవరాళి*చాపు

పల్లవి— ఇందుకేమి సేతునమ్మా* యెవరుతోడితెచ్చెదరమ్మా

అనుపల్లవి — ఇందువదనకడపవేంకటేశుఁ*డెంతదూరానన్నాడో||
ఇందుకేమి

ఎక్కువమోహమునన్ను * నే వేళఁగౌఁగిటఁజేర్చువా
డొక్కడేపవ్వళించియుండ* నోపునటవే

పక్కలోన వెదకి కానక (ప్రా) ణేశుఁ* డెంతకలువరించెనో

మిక్కిలివిరహవేదనచేతఁ* జక్కనిసామికి మేనెంతచిక్కెనో|| ఇందుకేమి

నెలఁతరో నాకెమ్మో వానక* నిమిష మైనఁ దాళలేము

ఎలమినాపొత్తు వేగానిభుజి* యింపనొల్లఁడు

తెలియనైతిమాయిద్దఱివలపు* దృష్టిదాకెనమ్మలార

వలరాజునన్ను బాధించినట్లు నా * చెలువుని నెంత వెతలఁబెట్టెనో

ఇందుకేమి

పడతిరో మువ్వగోపాలుఁడైన* కడపవెంకటేశునిగూడి

ఎడబాయక యుందునని* యెంచుకొంటి

తడయకే నొకటితలఁచితే* దైవ మొకటిదలఁచినందుకు

తోడబడ నేతెగువఁ జేసెదనంటె * తొయ్యలివాఁడేమి చేసుకొనునో||

ఇందుకేమి|| ౩౬||

ఘంట * త్రిపుట

పల్లవి — ఇందు రాదగదు నే* వేలవచ్చితినమ్మ

అనుపల్లవి — అందటిలోఁ జాలమోస * మాయె వాడిందు లేఁడాయె||

ఇందురా

మునుమున్నె శృంగారించు* కొని తమకమున రాగ

ననుఁజూచి నీవైన వ* ద్దనవైతివె

వనజాక్షిగట్టిగ* వంచనలే చేసితివి

ఘనముగుట్టుదీరెనయ్యో * కన్నవారెల్లనవ్వగ||.............. ఇందురా||

పలువకనందుబోయేది* తెలిసివీధిలోఁ జెల్లులు

కిలకిలనవ్వే రుగుం*పులుగూడక
వలపుసిగ్గెఱుఁగదని*పలికె రానాట లెల్ల
చెలియువినినవములు* చేసెతివి వేకము లేక||......................ఇంచు రా||
కలికిముద్దుగోపాలుని*గలసినదాననై
చెలమిసఖులగూడిమా*యింటనుండక
పలికిబోంకడనుచు*పడుచుతనము చేసి
నిలువక వచ్చిన*ఫలముగలిగెను||........................ఇందు రా||౩౭||

సౌరాష్ట్ర౧ం*త్రిపుట

పల్లవి — ఇఁకనిన్నునమ్మరాదే*ఓ*యింతిరోమాటలేటికె
అనుపల్లవి— ఒకవేళనవనీత*మొకవేళ పాషాణ
మకటనీచిత్త*మయ్యయ్యో చెలి||...ఇఁక నిన్ను

పరసుఁడని మెచ్చుకొందువు*ప వేళనీ*చక్కఁనైనె మ్మొవియానుమందువు
తిరుగావేఁకోపము దెచ్చుకొందువు* నాదు*పరసకు రావుమొంచకనన్ను
ఇఁకనిన్ను [దూరేవు||

చెలువుఁడనిభక్తిసేతువు*తమి *దెలిసి ప్రేమచే జేరఁదీతువు
కలికిరోతిరుగాకాక సేతువు*చలమేల జేసేవు చాలుచాలుపదివేలు
ఇఁకనిన్ను

కూరిమినీవె నేనంటివి*ముద్దుగోపాలయనికూడియుంటివి
వేరేయింతులఛాడవింటివిది మేలా * వారిజముఖియేల వాదాడవచ్చేవు
ఇఁకనిన్ను||౩౮||

మోహన*ఛాపు

పల్లవి — ఇంకనిన్నుబోనిత్తునా*యిభరాజవరదా

అనుపల్లవి — శుకవాణిచేతనీ* సుద్దులెల్లవిన్నట్లాయె॥ఇంకనిన్ను

నవ్వులంటయున్నావేమో* నాపద్దుచూడుమీసారి
పువ్వుబోడులచేత* రవ్వసేయించకమాన॥......................ఇంకనిన్ను॥
జవ్వనమెల్లనీపాలు జేసి*చాలనమ్మియున్నందు
కెవ్వతెతోనో గూడివచ్చి*యిప్పుడు లేదనిబొంకేవు॥...............ఇంకనిన్ను
పన్నగమువ్వగోపాల*బాసలిచ్చినన్నుగూడి
వన్నెలాడికేలొనైన * వగలెల్లవిన్నారనేడు॥.........ఇంకనిన్ను॥ ౩౯ ॥

యమకులకాంభోజి*ఆది

పల్లవి — ఇంక నేల నే వానిగోడవ

అనుపల్లవి — అకటముువ్వగోపాలు* డనుకూలుడటవె॥ఇంక॥

వినవేమతిలేకయీరీతి*వాని
మనసుదెలియక మోసపోతి
కనుగొంటివానిజాతి*నెజెల్లి
మునుపేయిటువంటివా* డని తెలియనైతి॥..........................ఇంక॥
పొమ్మనవే అందుకేమాయ*వాని
నమ్మిమరేపోపోయిదివట్టిమాయ
అమ్మనామాటవెగటాయ*అల
మొమ్మెలాడేవాని * కెంతోహితనాయ॥................................॥ఇంక॥
వలదేలరచ్చబెట్టెవే*యీరాయా

భారమెందాకనడిచెదవే

తొలిపొందుచాల్ చాలుపదవె*ఆ

చెలిచేతిలోదారబోసితిగదవే॥..................................ఇం॥ ౪౦॥

భైరవి*ఆది

పల్లవి — ఇక్కడలేదేమనసు*ఇంతిరోవానికి

అనుపల్లవి — దిక్కుమాలినమోహము * తెలియనీదయ్యోనయ్యయ్యో

ఇక్కడలేదే

వచ్చినప్పుడుప్రేముచే*వానినెమ్మేనినిండ

పచ్చికస్తూరిమెలదియే*పాటిదంటేను

మచ్చకంటికొంతసేపు*మాటాడకయూరకుండి

హెచ్చుతావిబూశినవా * రెవ్వరనేను॥.....................ఇక్కడలేదే॥

కోమలియామాటవిని*కోపమడపలేకవాని

మోముజూచిపంటికొద్ది*మోవినొక్కితే

తామరసాక్షిరోనన్ను *దానిపేరబలుకరించి

వేమఱువనొచ్చీని మెుక్కె*విడువుమనేను॥...............ఇక్కడలేదే॥

దానిపైవానిబాళి*తప్పింపవలెనని

ప్రాణిముప్పగోపాలుని*బొందుచుండగా

మానుమనియనకమంచి*మాటైనవాడక

మానినీయుస్సురనేను*మఱినేజాలించితి॥...........ఇక్కడలేదే॥౪౧॥

కన్నడ*త్రిపుట

పల్లవి — ఇటువంటినావల*నేమిగాంబొయ్యానమ్మా

అనుపల్లవి॥చిటుకమన్న కోపము* సేయుము వ్వగోపాలుని పై॥నిటువంటి॥
వచ్చినప్పుడు నేనే* వద్దికిబోయే దేగాని
ఇచ్చటికి రారమ్మ నే* దెన్నఁడైనను లేదుగా
నిచ్చనిచ్చలులాలించి* నేనలముకొనే దేగాని
గ్రుచ్చి వాఁడు కౌఁగిలించు* కొనె దెన్నఁడు లేదుగా॥.........ఇటువంటి॥
ముందుగాను నేనే వచ్చి* ముద్దిడుకొనే దేగాని
ఇందమని కెమ్మోవిచ్చిన* దెన్నఁడైనను లేదుగా
అందంపు మోమునకోప* మసురియుండే దేగాని
మందయానన వ్వ నేవి* మనసున్న నైన లేదుగా॥ .... ఇటువంటి॥
బలవంతమున నేనే* పలుకరించే దేగాని
ఎలమి నాతో మాటాడే* దెన్నఁడైనను లేదుగా
అలసియుండిన నేనే* కలసికూడే దేగాని
చెలియ మువ్వగోపాలుఁడు* చేరికూడినది లేదుగా॥......ఇటువంటి॥౪౭॥

సౌరాష్ట్రం * ఛాపు

పల్లవి— ఇద్దరివలె నేగూడి* యెవరున్నారు తెల్పరా
అనుపల్లవి—ఒద్దికతో మనవలె* నున్నారా మువ్వగోపాలా॥ఇద్దరివలె నే॥
మున్ను నలరాజునీవే* ముదితదమయంతి నేనే
చెన్నగ శ్రీ కృష్ణుఁడునీవే* శ్రీ రుక్మిణిదేవి నేనే॥...............ఇద్దరివలె నే
అల రఘురాముఁడునీవే* అయినసీతాదేవి నేనే
ఇలమరంగేశుఁడు నీవే* యేలినరంగనాయకి నేనే॥............ ఇద్దరివలె నే॥
సత్యహరిశ్చంద్రుఁడు నీవే* సామిచంద్రమతి నేనే

నిత్యముమదనుఁడనీ నే*నీకురతిదేవి నే నే॥..............ఇద్దరివలె నే॥౪౩ ॥

కల్యాణి*చాపు

పల్లవి — ఇద్దరిసందునఁబవ్వళించియున్న *యింతిపేరేమిరా

అనుపల్లవి — ద్దరివగలమామువ్వగోపాల*

గాజులచప్పుడు నెవింటిఁగదరా॥ ....ఇద్దరి॥

అప్పటప్పటికినీదు కెమ్మోవి* యానీనయలవాటు చేతఁ

గప్పురగంధి మోవి నాపంటఁ*గలయనొక్కితిరా

అప్పళించిదాని మోవి తేనె*యనుభవించితి వెమోకాని

చప్పళించగబో తేనమలిన చెలుకు* పిప్పివలె నేచప్పనైయుండెగదరా॥

ఇద్దరి

కదసినీవంటదాని మేను*గ్రక్కునఁగాఁగిటఁనదిమిపట్టిన

నుదుటుగుబ్బలునాగుబ్బలపై*నొరసిక్రిక్కిరిసె

ఇదియే మోవింతగ్నెయున్నదనుచు*నిందుకునామదిచోద్యమంది

పదరితేనీమనసునొచ్చినని*ప్రాణేశ యావలి మోమైతిగదరా॥ ఇద్దరి॥

మునుపునన్ను నీవనుభవించియా*ముద్దులగుమ్మనుగూడితివే మో

అనుదినమునునీరీతిగా*నడియాడకువచ్చునా

మనసుపోహణగంటి నేడు*మదజనకుడైనసామి

విన్ననమ్మరామరమువ్వగోపాల*నీవగలెల్లనుదెలిసేనుగదరా॥ఇద్దరి॥౪౪

తోడి* త్రిపుట

పల్లవి॥ ఇప్పా ళ్లవలఁగాదమ్మా*మువ్వగోపాలుఁ*డెన్ని నేర్చినాఁడమ్మా

అనుపల్లవి — నన్నుకన్నులుమూసి*నాచెంతనుండిన

సన్నుతాంగి మోవి * చాలచప్పరించనే|| ఇన్నాళ్లు||

చలువచప్పరములో * సవతి నేనుండఁగ
బలిమి నామకొంగుఁ * బట్టుక చాటున
పలుమాఱుఁదొడలపై * గిలిగింతలిడఁగానె
తెలిసి నేనడిగితే * కిలకిలనవ్వేనే||................................ఇన్నాళ్లు||
మిసమిసలాడు నా * వొసలిపై తిలకము
పొసఁగదిద్దుచును * బొందుగనలదాని
కుసుమాస్త్రగృహముపైఁ * గొసరి చేవేయగానె
కసరి నేనడిగితే * గారడమ్మాడెనె||................................ఇన్నాళ్లు||
పదరకమ్మువ్వగో * పాలుడుఁనన్నుగూడి
మదిరాక్షిరోదాని * మమతదెచ్చుకొనెవె
కొదమగుబ్బలపైని * కోకటుదొలఁగింప
కదిసి నేనడిగితే * తుదనన్నుగూడెనె||........................ఇన్నాళ్లు||౪౫||

మోహన * ఆది

పల్లవి — ఇన్నాళ్లుగానల్లాడిన * దిందుకోసమా
అనుపల్లవి — మన్నించినాపైదయమఱువవద్దమ్మలార|| ఇన్నాళ్లు

మనసుగట్టిజేసుక * మగువలార వానిమీరు
కనుగొనవద్దనగానె * కనగోరుట
తనువు కాశించి కాదు * తగినచలిలేదాయే
ననిమీరు వెతజెంది * యసురుసురనేరని||........................ ఇన్నాళ్లు||
వానిమాయల వెలి * వగలమాటలమీరు

వీనులవినవద్దనఁగా నే*వినగోరుట
మానవతులార నాదు*మనసు దెలిసినసఖిని
గానమైతిమని మిగులఁ*గన్నీరునించేరని||...................... ఇన్నాళ్లు||
పలుమాఱుమామువ్వగో*పాలరాయని మీరు
కలయవద్దనఁగా నేఁ*గలయఁగోరుట
కలనైన నామాట*గడువవద్దని మీరు
దలఁచి జాలి చేఁజాల*తల్లడమందేరని||...................... ఇన్నాళ్లు||౨౬||

ముఖారి*ఛాపు

పల్లవి — ఇన్నివిధములఁ బూజించేర సామి*యింతివిననుగాచుమీ

అనుపల్లవి — నిన్నెంతోగా వేడుకొన్నందుకునా*
నెంజలిదీర్చుసుమీ నా సామి|| ఇన్ని||

కన్నెమోము నేను గనుఁగొనఁగలిగిన*పున్నమొక్కప్రొద్దుండేర సామి
కన్నులు ముద్దాడఁగలగిన నేజంట*జలువపువ్వులబూజించేర సామి
సన్ననూగారంటగలిగిన నాగుల*చౌతివ్రతములుండేర సామి
చన్నులంటగలిగిన బంగరుకల*శముశిఖరముపైనుంచేర సామి||...ఇన్ని||
తియ్యనిమోవానగలిగిన ననజుంటి*తేనెలారగింపించేర సామి
శయ్యపైదానిన న్నెనయఁ జేసిన నంత*చతుర్దశి చెల్లించేర సామి
ఒయ్యారి జిగిచూపుల నన్నుఁజూచిన*నొప్పుగ నారతులెత్తేర సామి
నెయ్యంపుఁబొందునఁ జెమటలదడిసిన*నిత్యాభిషేకము చేసేర సామి

ఇన్ని

బాలనన్ను బిలిచిననిన్ను మువ్వగో*పాలరాయఁడని పిలిచేర సామి

చాల ప్రొద్దు వేడుకనుండగలిగిన * జాగరములు గావించేరసామి
మేలుగరతులను మెలగిననీకుల * త్ర్యోకగల్యాణము చేసెరసామి
వాలుగంటియొదనుండఁగలిగిన సో. వేళనిన్ను నేఁడలఁచేరసామిఇన్ని ||౩౭||

కన్నడ * ఝంప

పల్లవి — ఇప్పటికీలాగున్నాను

అనుపల్లవి — ఇప్పటికీలాగుననున్న * యిటువంటి నా వలపు

ముప్పొంగనిచ్చేవో లేదో * మువ్వగోపాల||ఇప్పటి ||

ఎప్పుడంటప్పుడు నా * యిచ్ఛకువచ్చినట్ల
ముప్పిరిగొన్న తమక * మున బెనగుచు
జొప్పిలు తేనెలూరునీ * కప్పురంపు తావి మోవి
తెప్పలుగా నానితనివి * దీరనుప్పొంగుచు||......................ఇప్పటి ||

ఇదిసమయమవును నే * డిది వేళ కాదనక
కొదవఇంతయు లేదు * కోరినట్ల
గుదిగొన్న తమకమున * గుబ్బలకసిదీఱ న
న్నదుముకొని కౌగిలించి * ముదము చేబొదలి|| ఇప్పటి ||

కంతుకేళిఁగూడిన * యంతలో నెత్తమిరేగి
పంతసమునబంధవి శే * షములచేబెనఁగి
పంతముతో మువ్వగో * పాల నాసామ్మైదివని
చింతేమియు లేకనీ * సేవేజీవనమై||......................ఇప్పటి|| ౩౮ ||

ఘంటారవము * ఆది

పల్లవి — ఈమాటవలనఫల * మిఁక నేమిక[illegible]

అనుపల్లవి — భామరోచాలుముద్దుగో*పాలుపొందేమనకువద్దు||ఈ ||

వామాక్షిరో వాడీడకు*వచ్చేమనసు లేదు

రాను వాఁడు రాఁదలఁచితే*రానిచ్చేదికా

ఏమోనాటికాయాఫల*మింకబదిలేదు

నామేలు వానిపైనింక*నాటియుండఁగబోదు||......................ఈమాట ||

వనజాక్షిరో వానికొఱకై *దినదినమీపోరు

కనివినిమీరెంతతైనఁ*గాదనఁగలేరు

చెనకి వానితోనను మోడి*చేసుకొన్న నేరు

చనువు లేనిచోటయింత*వలదుమిట్లయీడేరు||..........................ఈమాట||

ఎంతలాలించికూడిన*హితవుమాటసున్న

వింతముద్దుగోపాలుని*విధములు నేవిన్న

అంతరంగముశోధించి*యలసితి నేనిన్న

రంతు సేయక చిత్తము*రాయిచేసుకొన్న ఈమాట ||౪౯||

ఘంటారవమ్ము*ఝంప

పల్లవి — ఈమేనుజీవునకు*నెంతప్రియమాయెనో

అనుపల్లవి — భామమాముద్దుగో*పాలుకౌఁగిటలేని|| ఈమేను ||

పడఁతి నేనొకచోటఁ*బ్రాణేశుఁడొకచోట

నెడబాసిమరుని చే*నిడుమలకులోనై

కడలేనివిరహాగ్నిఁ*గాఁగియున్నది చాల

పుడమిలో వేతెఱజన్మ*ములేదె సుదతి|| ఈమేను||

మోముజూడమనసై*మోవియాననోరూరి.

యాముకొన్న ప్రేమచే*నసురుసురనుచు
ప్రొమ్ముకౌఁగలజిక్కి*సొమ్మసిల్లేవేళ
కామినిరో యెడతెగని*కన్నీళ్లనిటులున్న ఈమేను||
కంకేళిముచ్చ గోపాలుఁ*గలసియున్నదితల్లిచ్చి
వింతతోఁచిననామనసు*వేవిధములాయెఁ
ఇంతిరో విభుసేమ్య*మీవరకువిననైతి
ఎంత వ్రాత వ్రాసియున్నదో*యింతకుఁదాళియున్న||...ఈమేను||౫౦

కాంభోజి*ఝంప

పల్లవి — ఈరీతిమదనసాంమ్రాజ్య*మిచ్చినచెలి
నేరీతిమదినెడసి[illegible]ంచు

అనుపల్లవి — పేరుకొనిరతికేళియందు*చెక్కులను
జీర్ణదనకొనగోటిలందు*పోకముడి
జారనోరకు[illegible]* కేరిపైకొన్నవగ
మీఁ[illegible]యదో * చెలియ||......ఈరీతి||

పిడిచిపోలేకనడ*వడిగొన్నసరులతో
ముడిగొన్నచన్నుఁగవసౌరు*కొవ్వునను
సడిలియాడెడువిరులచేరు*నుదటిపై
విడినకస్తురిచెమటజారు*కన్నులఘు
పడవాల్చు[illegible] టకడ*తొడలజీరెడుసౌరు
పొడగట్టినట్లున్నదో చెలియ||........................ ఈరీతి||
అదనైనమోవిపైఁ*గొ[illegible]కెంపులతో[illegible]

పదరినవ్వినతే నెజలుకుల*ముంగురులు
చెదరిబొమలనుసొంపుగులుకు*పడనెడను
బొదలునడుమునముద్దులొలుకు*మెనవులను
అదిరపలికినపలుకు*వదలకను నేమినా
మదినిలిచినట్లున్నదో* చెలియ॥.................................... ఈరీతి॥
ఎడలేనిపిలుపులను*దడబాటునడుగులను
నడురేయినాకడకువచ్చి*కూచుండి
విడెమడిగినుదుపులందిచ్చి*రవికముడి
విడిచినపుడే తమక మెచ్చి*కౌఁగిటముల
గడిదేరియున్న గోపాలయనికౌఁగిసినది
ఎడబాయకెదనున్నదే*చెలియా ఈరీతి॥౩౧॥

సావేరి* త్రిపుట

పల్లవి — ఈలాగటవేబుద్ధి*యిందుబింబాననా
అనుపల్లవి— నాలోనీతోభేదమేమే*నాతోనానదీవెయా
వేళమువ్వగోపాలునీ*మేలువానిచేయనా॥ఈలాగటవే॥
విద్దెలుచదువక*పెంచినచిలుకకు
సుద్దులుదెలుపక*సుదతిరోనీవు
అద్దమురాతిరి*యసుదుసురనుకొంట
ముద్దుమోముచూడ*నిద్దురలేకున్నాను॥ ఈలాగటవే॥
కోడెగుబ్బలపైని*కొంగుబచరింపక
తోడివారితోటకుల * తోమాటలాడక

ఆడికలకులోనై * యలమటనొందుచు
చేడె యేల చెక్కిట * జెయ్యి జేర్చుకొన్నావు॥ ఈలాగటవే॥
కూడిమువ్వగోపాలు * గుణములు దెలియక
కొడెగెపుమాటలాడి * కోమలిరో వానిబాసి
వాడలోనీసరి * వనితలునవ్వగ
ఆడాడభ్రమజెంది * నట్లదిరుగవిదియేమో॥ ఈలాగటవే॥ ౪౨॥



కన్నడ * ఆది

పల్లవి — ఈలాగు సేతురా

అనుపల్లవి — బాలరో మగవాడు * పాలుమారినగాని॥ ఈలాగు॥

మెచ్చి వాడునిలివెడుధనము * నీ * కిచ్చెదననగ నేమిఫలము
ఎచ్చటయీపాపము వినము * కాన * వచ్చెను నీ చెలికత్తెతనము॥ ఈలాగు॥
ఎవయ లేదని నాతోనంటి * వి వా * డేమి కావలెనో మచ్చికంటి
విన వేయింత సేపేలయుంటి * వో * వెలది నీమాయలెల్లగంటి॥ ఈలాగు॥
తోడ తెచ్చెదననియంచు జేరి * వాని * గూడుదుర టేదోసకారి
మోడితోనీవిపుడున్నదారి * తెలిసె * మువ్వగోపాలు సొంపుగోరి॥
ఈలాగు ॥౪౩॥

అసావేరి * ఆది

పల్లవి — ఉన్నబోటి చెలులైతే * ఓర్చుకొందురా

అనుపల్లవి — కన్నులానశాంతురాల * గాననేదాళితిగాని॥ ఉన్న॥

కలువరించి నీవల్ల * చెలి పేరబిలువగనా

అనుదినము కౌఁగి * లలిమి నేనదలించఁగ
మనసునిలుపలేనని * వనితతోడి తెప్పున్నందుకు॥……………………ఉన్న॥
కోపముదీరిమామువ్వ * గోపాలనినుగూడితె
ఆపెవలెహింతవరికా * దంటినీమాటలకెల్ల॥ ఉన్న ॥౫౪॥

ఆనందభైరవి * త్రిపుట

పల్లవి — ఊరకేచలముచేసె * వేరామ్రొక్కేరా
అనుపల్లవి— ఓరామువ్వగోపాలా * గారవించిచూడరా॥ ఊరకే॥
పద్దుసేయక వేగ * వద్దికిరారావట్టి
సుద్దుల నే తేలించి * పొద్దుబుచ్చకురా
ముద్దులయ్యేనీ మోము * ముద్దుగులుకుచున్నదిరా
ముద్దుబెట్టమనసయ్యీ్యరా * మోము మోమున జేర్చరా॥…………ఊరకే॥
అరమరగలు సేయకురా * పరాసుకైనదాననురా
తరుణులవలెవలపు * దాచనేరనురా
నెఱనమ్మినదాననురా * నిమిషమింకఁదాళలేరా
మరునిల్లు చెప్పగిలి మై * మఱువసాగెనురా॥……………………ఊరకే॥
అక్కరదెలిసి వేగ * పక్కనుంచుకోరా
చక్కనిమామువ్వగోపాల * చొక్కియున్నానురా
నిక్కనాగుబ్బలుగోట * నొక్కిమోదఁజేర్చుకోరా
యెక్కువైనరతులచే * గ్రక్కననన్నేలుకోరా ॥……………ఊరకే॥౫౫॥

యదుకులకాంభోజి * ఆది

పల్లవి — ఎంతచక్కనివాఁడే * నాసామివీఁ * డెంతచక్కనివాఁడే

అనుపల్లవి — ఇంతిమువ్వగోపాలుఁడుసంతతము నామదికి*
సంతోసముచేసెనే॥....................ఎంతచక్కని॥

మొలకనవ్వులవాఁడే*ముద్దుమాటలవాఁడే
తళుకుగాజుచెక్కుటద్దముల వాఁడే
తలిరాకుజిగిదెగడ*దగుమోవిగలవాఁడే
తెలిదమ్మిరేకుక*న్నులనమరువాఁడే॥......................ఎంతచక్కని

చిఱుతప్రాయము వాఁడె*చెలువొందువిదియచం
దురుగేరునొసలచే*మేలు యువాఁడే
చెలువువిల్తునిగన్న*దొరవలెనున్నాఁడే
మెఱుగుఛామనచాయ*మేనమరువాఁడే॥.................ఎంతచక్కని॥

పొవలు కెందామరలపెం*పొదవుపదముల వాఁడే
కోదమసింగపునడుము*కొమరమరు వాఁడే
మదకరికరముల*మలుపుచేతుల వాఁడే
సుదతిమువ్వగోపాలుఁడెంత*సొగసుగలవాఁడే॥...ఎంతచక్కని॥౫౬॥

ఆహిరి * త్రిపుట

పల్లవి — ఎంతటతెల్లవారదెంతటప్రొద్దుగ్రుంక*దేమరిదునమ్మలార
అనుపల్లవి— కంతుజనకుఁడైనమువ్వగోపాలుఁడుఁ*
కౌఁగిఁటలేనందుకు*అమ్మ నేఁజెల్ల॥ఎంతట॥

పతియు నేనుగూడిన*చిత మెల్లఁదలఁచుక
వెతలఁగొంత సేపు*వెన్నెల కాఁకకు
సతులు సేయుశైత్యోప*చారములఁగొంత సేపు

అతఁడిందు లేకలో*కాస్తమానమైనట్లు||..........................ఎంతట

గతముకొందఱింతులు*పతులఁబాసికూడిన

కతలఁగొంత సేపుఁగరి*గమనలుపుణ్య

వతినీపతి చేపే*వచ్చున వెడి

సుతులఁగొంత సేపు*నోరునిండినట్లు ||.......................*ఎంతట||

కోరినట్లమామువ్వ*గోపాలుఁడిందు వచ్చి

యూరడించికొంత సేపు*నొకనిమిష మొకయేఁడై

యారమణితోనన్ను *యదిదెలుపఁగొంత సేపు

మారుకేళిఁగూడినాఁ*మనసు దేర్చుకోలేక||..................ఎంతట|| ౫౭ ||

కాంభోజి*అది

పల్లవి — ఎంత లేదని యెంచకురా

అనుపల్లవి — కంతునిగన్న చక్కని*కరిగిరివరదా సామి||ఎంత లేదని

నినుబాసితాళలేను*నీసొమ్ము జేసితి నామేను

తనివిదీరఁగసోనీకు*సక్కితి నేను

ననువిడనాడే*వనువగమాను*వనిచెను మోహము నామదిలోను

తనరఁగనీవు నాదైవము గాను*మనసున నెంచితి మక్కువతోను

ఎంత లేదని

ఇక్కడనుండమన సాయ*ఇదియేమో తెలియనీమాయ

చొక్కుపొడిచల్లినట్లాయ*సుగుణవిధేయా

అక్కడనీవునన్న గమరసేయఁ*జిక్కితిమదనుని చేనిటరాయ

మొక్కనఁద్రిప్పవు మోమీచాయ*చక్కనిసామినీ చలమిట్లాయ|| నెంత||

తెలిసెముఖ్వగోపాల * దేవుఁడవై తివీవేళ
కలసియేచుట మేల * కంటినీలీల
సొలపుననను దయ * జూడవదేల
చెలిమిమానియే * చెదవు రచాల
వలచితిరానిను * వరగనాప్రాల్గఁ
గలవనినమ్మితిఁగరుణాలోలా॥........................... ఎంత లేదని॥౫౮॥

ముఖారి * ఆది

పల్లవి — ఎంతవింతరాచక్కనిసామి

అనుపల్లవి — కంతుజనకనాదు * కన్నులానకల్లగాదు॥...ఎంతవింతరా॥

ఆనబాలుచక్కెర * పానకముజుంటితేనె
లాగగించివచ్చితో అదిచెప్పరా
ఫ్రానినీచెక్కిలినొక్కి * పుక్కిటికొలఁదిగానే
నానఁగానానఁగాఁదియ్య * నైయున్నదినీకెమ్మోవి॥........ఎంతవింతరా॥
కలపముఁబన్నీరు * కదంబమునీమేన
నలఁదుకొన్నావేమో * అందముతోను
కులుకుగుబ్బలనిన్ను * గ్రుచ్చికౌఁగిలించుకొన్న
చలువవాసనలువెద * చలీరాసామినీమేన॥................ఎంతవింతరా॥
ఎన్నిమంమలిడితివో * ఏమినుంతరించితివో
చిన్నదానగాఁగామాయ * చేసితివో
నిన్నరతిఁగూడఁగూడ * నేడునాతమియగ్గలమై
తిన్నగావెంతైనఁదనివి * దీరదుముఖ్వగోపాల॥.....ఎంతవింతరా॥౫౯॥

అసావేరి*త్రిపుట

పల్లవి — ఎందుకుపగజేసెనో * కమలజుఁ * డికనై తెల్ప్రా యఁడో

అనుపల్లవి — అందుకందుకు చెలు* కమరికతోనున్నారు

చందమామయీ రేయి*చలనుండే దైవమా||..........ఎందుకు||

బలిమి నేమంటినో*నాసామిని* తెలియకసొమ్మంటినో

కలకంఠిరో విన వే*కలలోన వానిఁగంటి

చెలిమిఁజెలువుఁడేల*చేరదీయఁడు దైవమా||.......... ....ఎందుకు||

పగవారితోఁజేరెనో*నాసామిమనసు*బాళి లేకట్లాయనో

చిగురుబోఁడిరో విన వె*చిన్ననాటి వాపైని

తగుమేల్లెల్ల నేడు*విగసెనో దైవమా||..........................ఎందుకు||

మ్రొక్కుమంటే మ్రొక్కనైతినా. నేనిటుల*మోముచిన్న జేసుకొంటి

చక్కెరకెమ్మోవిచ్చి*చాలదయతో రాగ [నా

పక్కకుమువ్వగోపాలుఁడు రాడో దైవమా||.................ఎందుకు||౬౦

కాంభోజి*ఝాపు

పల్లవి — ఎందుకు*యీమాటలేల

అనుపల్లవి — ముందున్నెలఁగనా *మువ్వగోపాలా||ఎందుకు||

నిలుపు నాపై దయయీక*ఆ

చెలియతోనలగివ*చ్చితివో లేక

తలపు తెలిసెనిందాక*న

న్నలయించు దైవము*ననవలెఁగాక||.............................ఎందుకు||

మనసు రానిపొందుమాను*ఆ

కనకాంగివలెఁజ*కొ్రనీబానఁగాను
నిను మెప్పించ నేర్తునే నేను*ఓ
వనజాక్షసరసము*వద్దునాతోను॥ ఎందుకు॥
రంతుసేయకమున్నరావా*నే
నెంతోకోపించిన*నెదురాడినావా
యెంత లేదనియుండనీవా*అది
కొంత కాలమువ్వ*గోపాల తేవా॥.........................ఎందుకు॥౬౧॥

బేగడ*ఏక


పల్లవి — ఎందుకువచ్చానోకోప*మెవరేమన్నారు
అనుపల్లవి — అందుకిందుకుసరి*యాయరామువ్వగోపాల॥ ఎందుకు॥

ఎన్నఁడైననవ్వుకోమో*యెదురుమాటాడుకోమో
మొన్న రాతిరలిగి*ముచ్చటలాడుకోమో
చిన్నిముద్దువచ్చెనని*చెక్కిలినొక్కినందుకు
నన్నునీవొకటంటె*నిన్ను నే*నిన్ను నేనొకటంటి॥.............. ఎందుకు॥
ప్రేమ రెట్టించుకోమో*బిగికౌగిళ్లనుండమో
ఏమై ననుకోమో*యెచ్చుకొద్దులాడుకోమో
ఆమాటకామాట*కప్పుడే నేజాణనంటి
నామాటనీవుకాదంటే*నీమాట నేనుకాదంటి॥.................. నెందుకు॥
అతనుని కేళిఁగూడి*యంతమాయననుకోమో
మితములేనట్టినితమి*మేలనుకోఁమో
హితవెమువ్వగోపాలగుణంబులనేనలిగితె

అతికపాలగిరి * వప్పు దెనూడియిప్పుడు||....................ఎందుకు||౬౨||

కల్యాణి*ఝంప

పల్లవి — ఎందుదాచుకొందునిన్ను * నేమి సేతు నేను

అనుపల్లవి — అందమైన నీమోము * అయ్యాలూముద్దుగులుకుచున్నది

ఎందుదాచు

అందిందుఁదిరుగకుర*అతివలునీతోడి

పొందుగోరియే వేళ *పొగరుచున్నారు

ఎందఱెందఱని కాతు* నెంతవి నేవిన్నవింతు

పందెమాడుకొన్నారట * పట్టుకపోయెదమనుచు||......... నెందుదాచు||

పలుమాఱు నాసామి*బయలువెళ్లకు (మొ) క్క

నిలుపరాని మోహమున*నినుజూచి చెలులు

అలరునీమోవితేనె*యానిచప్పరించవలసి

కులుకుగుబ్బలఱొమ్ము*గుమ్మిపొయ్యెదరనుచు||............ నెందుదాచు||

ముదముతో మాముద్దు*మువ్వ గోపాలనాపామి

గుదిగొన్నతమకమునఁ*గూడియిద్దఱము

నిమరపరవశమున*వదలునో కౌగిళ్లు

పదిలముగా నాజడను*బట్టికట్టుకొందునా||............ఎందుదాచు||౬౩||

సావేరి *ఝాపు

పల్లవి — ఎక్కడతాళుదునే* నేమనిదూరుదునే

అనుపల్లవి— (మొ) క్కినరాడుకాఁగిలీడు*మువ్వ గోపాలుడో చెలియ||ఎ||

ప్రియముతోననుజూడడామె* ప్రేమతోఁచేపట్టడామెనో చెలియ|| ఎ||
బతిమాలినరాడాయెః* నన్ను * పగవాఁడై యలకంతుఁడేయ.
హితవనిననన్నేలడాయె* యెంతటిమాయయో చెలియ||........ఎక్కడ||
కూడియున్నదే వెగటాయె* నేను* వీడెమిచ్చిననొల్లఁడాయె
మోడిచేసిమువ్వగోపాలుఁడు నా * మోహమెన్నడాయెనో చెలియ ||

ఎక్కడ|| ౭౪||

సారంగ * త్రిపుట

పల్లవి— ఎక్కడినేస్తము లెక్కడినెవరు* లెవ్వరికెవ్వరే
అనుపల్లవి— మొక్కనవినక మామువ్వగోపాలు నా*
ముదితయింటికి ద్రోసిరే- ఓ చెలియ|| ఎక్కడినే
ఇదిగో యెన్నడు నిరుగుపొరుగు లెఱుఁగనివాని * కెన్నెన్నో బోధించిరే
అదిచక్కనిజాణయనివానిదానిల్లు* కదలకుండగ జేసి* వో చెలియ||ఎక్క
బలిమిని నా చేతనింతలోనింతైన* బంచుకబో సేతురే
చెలులుగాదా రెండుదలచరనియుంటి* చెలువుని యెడ జేసిరే* యో చెలి
[యు || ఎక్కడినే
మొలకప్రాయము నాడె మువ్వగోపాలుని* కలయుట దెలియరటె
లలనరో వాని చేల్లంచానికాసించి* చలపెట్టి పగజేసిరే * యో చెలియ||

ఎక్కడినే|| ౭౫||

నీలాంబరి * త్రిపుట

పల్లవి— ఎటువంటివాఁడే వాఁడూ* ఓ యమ్మా వాడెన్నడు నీవీధిని రాఁడూ ||
అనుపల్లవి— కుటిలకుంతలి మువ్వ* గోపాలుడట పేరు|| ఎటువంటి||

నల్లని మేని వాఁడట* ఓయమ్మ వాఁడు* నయము లెన్నో చేసునట
చల్లగా మాటాడునట* సరసము వాని సొమ్మట
కల్లగాదట వాఁడు* కళలంట నేర్చునట||......................ఎటువంటి||
బంగారు దుప్పటి వాఁడట* వాడే మేమో* పంతములాడుకొన్నాడట
అంగన లెందఱున్నైన* నలయక గూడునట
సంగీతలోలుఁడట* చాలాయీవి గాడట||......................ఎటువంటి
నన్నే లేనన్నాడట* అంతలోనా కు* చిన్నెలు దెలిసినాడట
మొన్న యిందు వచ్చెనట* మువ్వగోపాలుఁడట
చిన్నవయసు వాఁడట* చెలియ యందగాడట||..........ఎటువంటి||౨౬||

బలహరి* ఆది

పల్లవి— ఎటువంటి స్త్రీలపొందైన* హితవై యుండునా
అనుపల్లవి— కుటిలకుంతలి నామదిలో* కూరిమితో నుండగ || ఎటు||
మనసు మర్మము దెలియవలసి* మగువల గొందర దెచ్చి
కినిసి పక్క పదద్రోసి* కేరి నవ్వేరు
కనకాంగి నను బంపునప్పుడు* కన్నులనీరు నించుక
వినయోక్తులుగా విన్నవించిన* వితము మఱువనీయదు||..............ఎటు||
చెలిముద్దు పాదములాడిగ* స్థిరముదనక చక్కవనము
నలినసంభవునకు వ* ర్ణన సేయదరమా
అలివేణి దూరమైన* ట్టె తేమనసు దూరమా
వలపున నా తను వారమణికి* వారకమైయున్నగాను||..................ఎటు||
చెలువ మువ్వగోపాలుడైన* శ్రీ వేంకటరమణాయని

కిలకిలనగవులనాయెదగు*బ్బలగుమ్మ చూ
కళలంటిపరవశముజేసి*కంతుకేళినన్నేలిన
మెలతనుదలపఁనిపుడునా*మేనెల్లబులకరించెగా||.......... ఎటు||౬౭||

ఘంటారవ రాళి*ఆది

పల్లవి — ఎన్నటికినిటువంటిగుణ*మింకవలదె

అనుపల్లవి — నిన్నునన్నుగన్నవిన్న * కన్నెలునవ్వే రె||.....యెన్నటికి||

వామాక్షిరోమాట*వచ్చినపుడేనీవు నేను
నేమైననాడుకోమో*యెపుడైనను
నామోమునీవుజూడవో*నీమోము నేనుజూడనో
భామయింటికిరావద్దని*పలుకరింతురటవే||................ యెన్నటికి ||
మెలఁతరోనీమీఁది*మిక్కిలిదయవాఁడ
కలికినాపైనునసు*గలదానవు
అలిగియొకరికొకరు మో*ములుజూడవద్దనుచు
బెలుచఁదనమునఁనొట్టు*బెట్టుకొందమరటవె||................ యెన్నటికి ||
నీరజాక్షిరోయించుక*నిన్ను నేనాడుకొన్న
నేరక రెండుమాటలునన్ను *నీవాడుకొన్న
ఆరసిముద్వ్వగోపాలుఁ*డనికలయ నేమో
పారెకునీపొందులేక*క్షణమైననుందునో||............... యెన్నటికి||౬౮||

ముఖారి*ఆది

పల్లవి — ఎన్నటికని నేమెత్తు*నెంతనివినుతింతు

అనుపల్లవి— కన్నెనీవుజేయునుప*కారములుపదివేలు|| ఎన్నటికని ||

విరహసాగరములో*దరిథాపులేనపుడునీ
యూరమును దెప్పపైనుంచి*వెరపుదీర్చినందుకా
మరునివాడితూపుల*మనసువేగునప్పుడు
సరగునవచ్చిమది*చల్లజేసినందుకా||........................ ఎన్నిటికని||
మగువనినెన్నడబాసి*పగలురేయిఁజీకాకై
పగలఁబొరలునప్పుడునా*దిగులుదీర్చినందుకా
నెగడుకార్చిచ్చువంటివె*న్నెలచేతవేగునప్పుడు
జిగిమోవిపానకమిచ్చి*సేదదేర్చినందుకా||.................. ఎన్నిటికని||
మొలకనవ్వుమోముతో*మువ్వగోపాలస్వామి
కలసిచెమటలూరఁ*గౌఁగిలించునందుకా
అలిగినేనూరకుండిన*యంతలోనే తెలుసుకొని
నలినాక్షకోపమువద్దు*నమ్మితినన్నందుకా||...............ఎన్నిటికని||౬౯||



ఘంటారవము*ఛాపు

పల్లవి — ఎన్నితలఁచుకొందునమ్మా*యెట్లామరపువచ్చునమ్మా

అనుపల్లవి—కన్నెరోచక్కనినాదేవుడైన*కంచివరదునిమంచిగుణము||లె
మన్ననజేసియెప్పటికిదయ*మరువవద్దనిపాదములంటుచు
నన్నింతజేసినీవనుచుఁదెగువ*నవ్వునవ్వుచూ
కన్నులవీనులఁజెక్కులమోవి*గళముముద్దుపెట్టుకొని
తిన్నగనూరికిఁబోవుచునన్నే*తిరిగితిరిగిచూచినవగ||.........లెన్నిదలఁచు||
వెన్నవలెనెకరిగికరిగి*విడనాడనిమనసుతోడ
విన్నదప్పకచూచిచూచి*విన్నబోవుచు

వన్నెబంగారుబంతులవంటి నా*చిన్నిచన్నులు రెండుదన
కన్నులనొత్తుకొని మోము*గ్రక్కున నెత్తలేకున్నవగ॥... తెన్నిదలచు॥
పల్లవాధరిరో మిక్కిలి లేత*పాయపుదానవు తాళ లేవని
మెల్లగాదమి రేచినన్ను *జల్లగాగలయుచు
నుల్లమలరగదనయెద పైనన్ను *నుల్లెపూవలెనుంచుకొన్న
వల్లభుడుమువ్వగోపాలుడగుకంచి*వరదుడు జేసినమచ్చిక॥లెన్ని ॥20

పంతువరాళి*ఛాపు

పల్లవి — ఎవతెగూడిన నేమిచాలు*నిదినాతోననకురే
అనుపల్లవి॥కువయాక్షిరోయెప్పటిమామువ్వ*గోపాలరాయడువీడెగదా
ఎవతె

మంచితనమైననా డే*నుకువతో నెచెక్కునొక్క
కొంచక మోహావేశమునను*గోర నేజేరి
అంచులచేతనప్పళించి*యానియానితనిదీర
చంచలాక్షిరో నెచాల*చప్పరించినవాని మోవెగదా॥............ ఎవతె॥
ప్రేమతోదన రెండుచేతుల*బిగియించితమికొద్ది
వేమరుగబ్బిగుబ్బలగుమ్మి*వేడుకమీఱ
మోము వానిచక్కని మో*మునజేర్చి చేర్చి
వేమరో నేగౌగి*లించినవానిఱొమ్మైకదా॥...................... ఎవతె॥
హితవై యున్నమువ్వగోపాలు*డిందువచ్చేదినములెల్ల
సతమని నేనుపరతుల*సమరతుల
నతనినలయించితా*నలసిమఱియువింతవింత

వితముల నేనుభ*వించినవాని మే నేగదా॥.................... ఎవతె॥ ౭౧॥

సురటి* త్రిపుట

పల్లవి — ఎవరివల్లదుడుకుమా* యిద్దఱిలోసఖియా

అనుపల్లవి — వివరింపుమమ్మామా*విధము దెలిసియిపు॥డెవరి

రమణిబంగారుమం*చముపై నిద్దఱుచాల

మమతతోసరసంపు*మాటలాడ వేళ

కమలాక్షి పేరనన్ను*ఘనుడుబిల్వగాకోప

శమనములేక నాడు*జడకొద్దిగొంటినమ్మా॥.......................ఎవతె

ఘనుడనివానిపై *కొని నేను నెనరున

మొనగుబ్బ లెదను*గుమ్ముచునుండే వేళ

కనకాంగిరతికిట్టి*పనులజాణయనగ

వినిపందిటిలోసగ* మొనరించితినమ్మా॥............................ ఎవరి॥

కలికిమువ్వ గోపాలు*గలసిమనుపటివలె నె

తలిరాకువంటిపా*దములొత్తేవేళ

చెలియపెట్టినమందు*తలకెక్కి నాపక్క

గలువరింపగమోవి*గంటి జేసితినమ్మా॥...................... ఎవరి॥ ౭౨॥

ఊసేని*ఆది

పల్లవి — ఎవ్వతెనిన్నుబోధించెనో

అనుపల్లవి— మువ్వగోపాలనాడు*ముచ్చటజెల్లనియ్యక

ముదుగునడిపించుమని*ముమ్మాటికిచలపట్టి॥యెవ్వ॥

ఇన్నాళ్లదాక*నిరుచెవిమెలుగనీక

నన్నుగావలసినీవు*నడిచితివి .
మున్నున్నదయలేక*మొగనాలనిరొంచక
కన్నుమఱుఁగుగానిచోటు*గాఁజెక్కిలిఁజీరుమని||.............. యివ్వ తే||
విరివాసనగూడిన*వితమునీవు నేను
నరమరలేకయుండే*యందముజూచి
విరసమెందునలేదు*వీరికనిదలఁచి
గురుతుగానామోవి*గుమ్మెలుబోనొక్కుమని||..................మొవ్వ తే||
హెచ్చుతమినీవద్దను*జింతసేపు నేనుండిన
వచ్చితడవాయమాట*వచ్చినందువు
కుచ్చితమునమామువ్వ*గోపాలానన్నుగూడి
యిచ్చట తెల్లవారుదాక*నింటికిపోనియ్యవద్దని||............మొవ్వ తే|| ౭౩||

భైరవి* త్రిపుట

పల్లవి— ఎవ్వరినంపుమ నేమి సేయుదునీ వె*యిది బుద్ధియనవమ్మ

అనుపల్లవి— మువ్వగోపాలుఁడు*మోడిచేసుకొన్నాడు.

మొన్నటాలనుండి రాఁడు*నీతోడు నే|| నెవ్వరి||

అతివచులకననిని*యందుబోరాదని
యతనిబిలువనని*యంటె నామదిలోని
వెత లెట్లుదీరు*నెనాన్లుకున్న
మితిలేనిపోరు*నీకంటె నాకు
హితవరులెవ్వరున్నారు*పలుమారు||................................ నెవ్వరి||
మనసుగరగమంచి*మాటలాడినామీద

నెనగుబుట్టించేది*నీభారముగాకయే
వనితకేలా*దైవమునన్ను
వినవేనీపాలా*(త్రో)సినది
అనుమానమిక నేలా*యీవేళ నెవ్వరి
అక్కరోమువ్వగోపాలుఁ*డతనుకేళిఁగూడఁగ
ఎక్కడఘనసవి*చెక్కిలినొక్కితె
షక్కువలేని*వానివలెనె
(మ్రొ)క్కనేగాని*విడనాడెయీ
దిక్కుకురాక్షమాని*నినుగాని ఎవ్వరి|| ౭౪||

తోడి*ఆది

పల్లవి — ఎచ్చోటనున్నాడో*చెలియవా*డేమనుచున్నాడో
అనుపల్లవి — విచ్చలవిడిగాను*వెలపింతైనలేక
ముచ్చటలాడుచు*మువ్వగోపాలు|| డెచ్చోట||

వారిజాక్షియనుచునన*వద్దికిరమ్మని
తీరుగనుమాట*తిలకముదిద్దుచు
జారుకొప్పునసన్న*జాజులుముడుచుచు
గారవమునపక్క*జేరిముద్దుబెట్టుచు నెచ్చోట||
చాలననుచూచుచు*దనసాటిలేరనుచు
పాలుగారుచెక్కిలి*బాగుగాజీరుచు
సాలాయముగాను*వాతెఱయానుచు
పలపదముపాడుచు*నెలమినొక్కించుచు నెచ్చోట||

బాలరో మువ్వగో*పాలుడై నవరదుడు
కోలాహలముగ*గొసరికొసరి వేడుచు
నీల వేణినిరతి*లీలశయ్యానను
కూలముగమరు కేళి*గూడిలాలింపుచు॥.................. నెచ్చోట॥౭౫॥

కాంభోజి*ఝంప

పల్లవి—ఎటువంటి మోహమో గాని ఓ మొలనాగ*యింతంతయనగరాదే

అనుపల్లవి— మటుమాయదైవమీమనసు దెలియగలేక*
మనల నెడబాపెనయ్యో*ఓమగువా॥ ఎటు ॥

కలికినిన్నెడబాసినది మొదలునీరూపు*కనులగట్టినట్లుండునే
చెలియ నేనొకటిదలచెదనన్ననీసేయు*చెలిమితలపై యుండునే
సొలసినే నేమైన (వా) యనీయాకార*శోభనమెకనుపించునే
పిలిచిపేరుననొకటిబిలువబోయిననీదు * పేరుముందుగదోచునే * ఓ
ఎటు [మగువ॥

అతివనీయధరామృతముదలచినంత నే*యాహారమింపుగాదే
పణినీదుకౌగిటను ప్రతిదినము నెనసిన*గతి దెలుపనిదురరాదే
మతిలోననిన్నెగానితరంబు నెఱుగరతి*పతియానకల్లగాదే
సతతమునునినుదలపకుండెదనన్న * క్షణమైనమఱపురాదే * ఓమగు
ఎటు [వా॥

ఘనుడమామువ్వగోపాలరారాయని*కలసినదిమఱపుగాదే
దినమొక్క—యేడుగాగడుపలెవ్వరితరము*ననబోణియేమిసేతు
మనసిజునిబాణవేదనల నేసైరింప*మగువరో వశముగాదే

మనము చేసిన పాపమెట్టిదో యిరులతో*మాటాడ నేనైసదే*ఓమగువ ॥

ఎటు॥ ౭౬॥

భైరవి*ఆది

పల్లవి — ఏటిమమతయొక్కడియాస*యెవ్వరికెవ్వరే

అనుపల్లవి— పాటలగంధిమువ్వగోపాలునినమ్మరాదె॥ఏటి॥

కనుసన్నలోబిలువలేద*కరమువెత్తి మ్రొక్కినదిలేద
అనుసరించివెంటతిరిగి*యాడుకొన్నదిలేద
తనువుపులకించిసొక్కించలేద*తానెపైకొన్నదిలేద
తనివినైన ప్రొద్దుబోదు*తరుణినీకుబుద్ధిలేద॥...................... ఏటి॥
దక్కితిసంటనలేద*దండముబెట్టినదిలేద
మక్కువతో బాసలిచ్చి*మాటాడుటలేద
చెక్కిలినొక్కలేదా*చిత్తమిచ్చినడువలేదా
చిక్కంపుసొమ్ములిచ్చి*సింగారించిచూడలేద॥......................ఎటి॥
కురులుదువ్విముడువలేద*విరిసరులుజుట్టలేద
సరిగరవికదొడిగిమంచి*చలువగట్టలేద
విరిశరునికేళిగూడి*వేదనారాయణుడనగా
పరువంపుప్రాయమునాడు*పైకొన్నమువ్వగోపాలుని॥ ఏటి॥ ౭౭॥

భైరవి — త్రిపుట

పల్లవి — ఏటిమాటలమ్మ*యీచెలులతో

అనుపల్లవి — పాటలగంధిమువ్వగో*పాలుడురాడాయెనయ్యో॥ఏటి॥

మించినచింతలోనుండ*నన్నుమాటలాడించ నెట్టుమనసయ్యెనే

చంచలమాయనామదికి* చాలుచాలు నేడు నే
నెంచినయెన్నికలెల్ల* నీడేరదాయెనయ్యో॥........................ పటి॥
మీననేత్రి రోవినవేనా* మేలొకరి* మేలనిమది నెంతు
నేనెవ్వరికి పగ* దానవా నేడు నా
దీనతవిభునితో* దెలుపలేరయ్యో॥..................................పటి॥
చెలిమి నెప్పటివలె నే* మువ్వగోపాలుని* కలికి నాతమిదీఱను
కలసిసొంపుతోనుండ* గలిగీనో లేదో యో
చెలియరో దైవము* చలము సాధించెనయ్యో॥..................పటి॥ ౭౮॥

సౌరాష్ట్రము* చాపు


పల్లవి — పతీరున రమణిని గెలిచినీ* వెట్లరూపామవో

అ - ప - చూతము రా రా మదననీ* చేతిబలిమి మా చెలియబలిమి॥పతీరున॥

రాతిర నేమేనుగ నెక్కి* రాకాచంద్రుడు గొడుగుగాను
లేత తెమ్మెర మొదలైనబలముల* చేత గెలిచెదనంటి వా
పోతుటేనుగకుంభములే* సొలతిగుబ్బలు మోముచంద్రుడు
నా తిప్రాణము లేచలువ తెమ్మెర* జాతివారిలో పగలు గలదా॥పతీరున॥
జంటవిరిదమ్మియొద* నంటగుమ్మైదనంటివా
దంటవే చెవి కేలుదమ్మి* తమ్మియొక్కటేపుమ్మీ
తుంటవిల్లొక్కటినీది* తునియనివిండ్లు చెలియ కబ్బొమలు
ఇంట గెలిచి రచ్చ గెలువవలెనను* నెన్నిక లేకబూనితివి॥............పతీరున॥
అంచలు మా చెలినిజ్జాడి* యడుగెట్ట దెంచిచూడ
పంచవన్నెలచిలుక* పలుకు లేచాన పలుకులు

పంచ బాణమ్ములనీమ * పడఁతిచూపు లేతూపులనగ
నెంచశక్యముగాదామీద * నేలుకొన్నాఁడుమువ్వగోపాలుఁడు||పతీ||౭౯||

తోడి * త్రిపుట



పల్లవి— ఏమంటినమ్మా * నాసామి * నేమంటినమ్మా.


అనుపల్లవి— కోమలాంగిరో మువ్వ * గోపాలసామి|| నేమంటి||

వామాక్షి నాసరి * వారున వ్వేరవి
వేమాఱుమాటాడ * వెఱచి నేనుండఁగ
వామనసింతైన * నాథుఁడు తెలియక
ఆమందయానతో * నాడుకొన్నాడట||........................ఏమంటి|

బలిమి వానిగుట్టు * బయలు దేరనియ్య
నలి వేణితగవుగా * దని నేనుండఁగ
జెలువుడు నా మేలు * తెలిసీ తెలియ లేక
కలికితోఁ బలుమాఱు * గసరుకొన్నాడట||...................... ఏమంటి||

ముచ్చటదీరనా * మువ్వగోపాలుఁడు
పచ్చవిల్తుని కేళి * బరగనన్ను గూడి
విచ్చలవిడిదాని * యిచ్చకముల కేమో
గచ్చులాడితో నెంతో * నొచ్చుకొన్నాడట||.................ఏమంటి||౮౦||

కేదారగౌళ * ఝాంపు



పల్లవి — ఏమందునమ్మా * యీూవింత నే * నెటుగాననమ్మా

అనుపల్లవి— భామరో మువ్వగో * పాలు డేలిన భావ
మేమని తెలుపుదు * నే యో చెలియరో||ఏమందు||

ప్రేమతోసోకిన్*నాచెక్కిలి*వేమారునొకిన్
కామించిననుబిగియఁ*గౌఁగలించెనేగాని
మోముమోమునఁజేర్చి*ముద్దుబెట్టఁడాయె||...................... నేమందు||
వలపుమితిమీఱి*నావద్దికి*వచ్చినోరూరి
పలుచనికెమ్మోవి*సొలసి గ్రోలె నేగాని
కులుకుగుబ్బలపైని*గోరులుంచఁడాయె|| నేమందు||
పరిపరిగతుల*నన్నుచాల*పైకొనిరతులఁ
బరికించిమువ్వగో*పాలుఁడేలె నేగాని
చిరుదొడలపైఁదన*చేసోకనీఁడాయె|| నేమందు||౮౧||

తోడి*ఆది

పల్లవి — ఏమనిదూరితివేఁకోమలనీకోపము*కొల్లసోవద్దా
అనుపల్లవి — మోముజూడకయిట్లు*మువ్వగోపాలు|| నేమని||
పిలువకవచ్చునో*పెద్దమాటలాడునో
చెలిమికాదనునో*చేకొంచమెఱుఁగునో
అలుకచేయనేర్చునో*అందింపబోవునో
పలుమాఱెందఱిలోఁ*బడుచుదనముచేసి ||............................ నేమని||
మంచిమాటాడఁడో*మన్ననచేయఁడో
వంచనపరుఁడో*వచ్చిలాలించఁడో
ఇంచుగచిత్తమీఁడో*యెమ్మెలవాఁడో
అంచయానయిటుల*ననవచ్చుననరాదనకనీ||...................... నేమని||
నినుగూడడాయనో*నీయానమీఱెనో

కినిసి రాన నేనో * కేరడములాడెనో

మనసు రాద నేనో నీ * మాటజవదాటెనో

మొనసి కోపమోర్వక * మువ్వగోపాలుని ||..................వేమని || రా ౨ ||

ఆనందభైరవి * త్రిపుట

పల్లవి — ఏమని తెలుపుదు * నేలాగు తాళుదు || నేమి చేతు నే చెలియ

అనుపల్లవి — భామరో యూరికి * బయలుదేరెడు వేళ

ప్రేమరనా సామి * పిలిచి చెప్పిన మాట ||................ యేమని ||

అన్నమిందకి * అతివేతనొందకు

కన్నీరు నింపకు * కలువరింపకుమని

యెన్నెన్నో విధముల హితవులు దెలుపుచు

కన్నీరు నించుచుఁ * గాంతుఁడు చెప్పిన మాట ||......................యేమని ||

విడివి కన్నులనీరుఁ నించుచు దలయూచి

తడలేక వేగమే * తా నేవచ్చెదనని

అడుగడుగునకును * రసురనిమదిలోన

గడు మోహమున బ్రాణే * శుడు బలికిన మాట ||.................... యేమని ||

ఏనోము నోచితినో * యెంతని వేడితినో

తా నేమి వ్రాసెనో తలమీద విధియని

పూనిక తోడమా * మువ్వగోపాలుఁడు

సూనశరుని కేళి * సుఖియింత మనుమాట ||..................యేమని || రా ౩ ||

నాదనామక్రియ

పల్లవి — ఏమనె నేముద్దు లేమ నె నేబంగారుబొమ్మ

అనుపల్లవి — ఏమ నె నేమఱుఁ గేలదాఁచ కేరామతు పాకులరాయడు నీతో॥ నేమనె నే

మానినిముందుగా నా * మాటనీ వెత్తితివో
తా నెపలుకరించెనో * దయనాపయిఁగలిగి
కానుక తనచేతఁ * బూనెనో యందిమ్మని
యానతీవే నామీ * దానయో చెలియ॥..........................యేమ నె నే॥

వనితరో వాడీడకు * వచ్చెననో లేక
ననుతోడితెమ్మ నెనో * నా ప్రాణవిభుఁడు
నెనరుతో మాటాడెనో * నేరమించనో లేక
వినుపింపు వానిమాట * వినముచ్చటయ్యీని॥..................యేమ నె నె

వేడుకదు పాకుల * వేంకటకృష్ణుఁడు
గూడే వేళలో న్నై * నోడితినవి
నేఁడాసుద్దులే మై నా * నీతో మందలించెనో
మోడిగానున్నాడో * ముదితరో యేమె ॥..................యేమ నె నె॥౫౮॥

ముఖారి * త్రిపుట

పల్లవి — ఏమ నే వానతీరా యెమి సేతురా

అనుపల్లవి — తానుస మేలజే సేవు * దక్కి తిమువ్వగోపాల॥ఏమ నే వా॥

పదము బాడగవి నేవో * చదరంగ మెచూచెవో
సదయుడ కౌగిలించేవో * చక్కెర కెమ్మో వా నెవో ॥...ఏమ నే వానతీరా॥

తిలక మేదిద్దునో * దేవుడవని మ్రొక్కుమనో
పొలయలుక లెసేయుదునో * చెలిమితో లాలింతునో॥ఏమ నే వానతీరా॥

చేరికూడియుందునో * చెక్కిలి నేనొక్కుదునో
విడెమిత్తునో * గొబ్బుసమువ్వగోపాల||.........ఏమనే వానతీరా||౮౫||

మఃఖారి * ఆది

✓ పల్లవి — ఏమిర వరదని * మోముచిన్నబోయినది

అనుపల్లవి — నామనసునీమనసు * ప్రేమనిండియుండగ||ఏమిర

ఒడిమీద నేనుండగా * పడతులందఱు రాగా
వడిగా లేచిపోయినదే * వలపు లేనిదాననా
ముడిబొమ్మ లేలరానా * యడపకత్తెచేయాకు
మడుపులనంపించినదే * మమత లేనిదాననా||........................ఏమిర||

తెలయజూచి తేనీకు * దృష్టితాకీనంట
తలుపోరజేసినదే * తలపు లేనిదాననా
నలుగురిలోనీతో * నవ్వరాదనుచు నే
నిలుచేరవచ్చినదే * హితవు లేనిదాననా ఏమిర

ఘనుడమువ్వగోపాలు * డనుకంచివరద నే
తనివిదీరక యలిగినదే * నెనరు లేనిదాననా
వినరామెలమిపై కొని * వింతవింతగరతుల
పెనగిమై మఱచినదె * ప్రియము లేనిదాననా ఏమిర||౮౬||

ఉసేని * ఏక

✓ పల్లవి — ఏమిసేతునే * కొమ్మ నే * నెటులసైతునే

అనుపల్లవి — భామరో మామువ్వగో * పాలు దేలరాడె ఓయమ్మా||ఏమి

ఒద్దికతోడ జెక్కిటగోరు * లుంచనైతినా

దిద్దిమదనశాస్త్రమెల్లఁ* దెలుపనైతినా
ముద్దుముద్దుగనతనికేను* మ్రొక్కనైతినా
వద్దికిరమ్మనిపిలువనంపితే* గద్దరించెనటగదవేఁ ఓయమ్మా॥... ఏమి సేతు॥
వంచనలేకసిగనుపువ్వుఁ* లుంచనైతినా
ఇంచుకించుకసేపుకౌగి* లించనైతినా
లంచమిచ్చికెమ్మోవానిలా* లించనైతినా
కంచుపదనువంటిచన్నను* గనకవాడిందురా డేఓయమ్మా॥... ఏమి సేతు॥
చెలువుఁడాయనిచాలభ క్తిసేయనైతినా
చెలిమితోడ మోముమోము* జేర్చనైతినా
కలికిమామువ్వగోపాలరమ్మని* కలయనైతినా
అలుకచేసియల్లదాని* వలనుజిక్కెరా డేఓయమ్మా॥...... ఏమి సేతు॥ ౭॥

కాంభోజి* ఝంప


పల్లవి — ఏమి సేయుదు మోహ* మెటువలెనుదీరు

అనుపల్లవి — భామినీమణినిమో* వ్వరుతోడి తెచ్చేరు॥ ఏమి॥

వెలయనీమముఖార* విదంబులిఖియింది
అలరువాసనలు వ్రా* యగసేరనైతి
కళలొలుకునీ మోవి* గదసి వ్రాసితిగాని
నెలతా[illegible]యమ్మంచ* నేనేరనైతి॥...................................... ఏమి॥
కలికిహొగసైననీ* కన్నులు వ్రాసితిగాని
బెళుకుజూపులు వ్రా* యు*విత మెఱుగనైతి
గళము రేఖలు తెలియ* గాను వ్రాసితిగాని

కలికోకిలవంటి*పలుకువాయనైతి॥..........................ఏమి
తరుణిరోనాగబం*ధమురీతిగలయాటలు
కరినువాసితిగాని*పరవశముచేత
పరగమాముద్దుగో*పాలరారాయని
తిరుగరతులకుబిలుచు * తెలివివాయనైతి॥..................ఏమి॥రా॥

సావేరి*రూపకము



పల్లవి— ఏమైననేనందుబోనువేడుకొ*యింతినిబంపవే
అనుపల్లవి— రామనీవాడినమాటలకువాడు*రాడుమనసునొచ్చెను॥ఏ

చక్కనివాడనియూవికాడని*సరసుడనివానివేగమె
దక్కించకోవలెననికొండలు*చక్కెరబొమ్మలు
చిక్కులబెట్టియెనైనవగలు*చేసివానిపొందుగానగ
ఒక్కటెగాదెఅందలువేసారి*యున్నారేటిమాటలు ఏమై॥
విందులుబెట్టివానిమనసు*విరిచేసనిచెలులుకొందఱు
మందులెన్నోమాయలెన్నొ *మంచితనమెంతో
కందువతెలిసికుంటెనగత్తె*లెందఱెంతజేసిన
ఇందుముఖినీమోహ*మింతంతనరాదు ఏమైన॥
కలసివానిపైలేనినిందలు*కట్టియింటికిరావద్దంటివి
పలుమాటువానితోపోరువద్దంటె*యలుకచేసితివి
చలపాదినీకోపమింతకువచ్చెను*తెలుసుకోనేరవైతివినేడా
చెలికిముద్దుగోపాలునికెడలు*సేయనాచేతగాదు॥ ఏమైన॥రా॥

సావేరి * త్రిపుట

పల్లవి — ఏమో తెలియదెటువలెనున్నాడో * ఏమని దెలుపుదునే

అనుపల్లవి — భామరో నాపైని నెనరునచ్చటి *
సేమము తెలిసివచ్చేవారెవరున్నా || రేమో ||

పాలఁతియూరి దాక * పోయివచ్చెదనని
పలికి సంతలో * పలఁకన్నీరునించి
కిలకిలమనినవ్వఁ * తలయూచి యేమేమో
తలచి తప్పకచూచి * దయయుంచుమనినాఁక || యేమో తెలియదు ||
చురచురమని వేడి * చూపులెగయుచం
దురు కాక మేనెం * తో నొగిలెనుగదవే
మరుని రాయడి వెం * బడిని చల్లని గాలిఁ
ధరియింప భరియింపఁ * దరమా యెవరికైన || నేమో తెలియ ||
కవగూడి దయపైని * గానిశయ్యపైనిఁ
బవళింప నేర్చునా * పడతిము వ్వగోపాలుఁ
నెవతె యాదరించెనో * యెట్లనియెంచెనో
యువిదరో యీరేయి * నొంటినుండనాయ || నేమో తెలియదు || ౯౦ ||

కాంభోజ * త్రిపుట

పల్లవి — ఏమో నేరమెంచుక యెదురాడచున్నా * డేమి సేతునే చెలియా

అనుపల్లవి — భామరో నాపైని * యేమేమో విభునికి
పగవారు భోధించరో * యేమి చేసిరో || యేమో ||

అలిగియున్నాడని యలుకదీర్చఁగఁబోతే * అలుకలో * నలుకాయనే

చెలియరో నేనదినడ్డ సేయకపోతే॰ చెయిబట్టి నను దీసెనే॰ యో చెలియరో
యేమేమో నేర

అక్కరో నే వానిఁ మ్రొక్కి వేడుకోఁబోతే * మ్రొక్కులో మ్రొక్కాయనే
చక్కనైగాద ఓఁసకియరో వాఁడు నా॰ చక్కదనమె చూపెనే॰ యో చెలియరో
యేమేమో నేర

వగకాఁడు మువ్వఁగోపాలుని రతికేళి * సొగసులోఁ సొగసాయనే
మగువరో నేనపుడు మాటలాడఁగబోతే * మొగమొగమే జూపెనే * ఓ చెలి
యేమేమో॥౯౧॥ యరో

మోహన * ఆది

పల్లవి — ఏమోరాఁడమ్మ యిందుండిపోయి * జామాయనమ్మ
అనుపల్లవి — భామరో యాదివరాహుఁడె * పడతినిగూడెనో ॥ఏ॥

ఎన్నాళ్ళైన నన్నెడబాసి * యీలాగుండు నా
సన్నుతాంగి మాట * జవదాటని విభుఁడు
మన్ననతో నిపుడే * మగువవలదగిలెనో ఏమోరాఁడ

కలువదే నాననువాఁ నిజూడక నిమిషమైన
కలసిన వేళాగుణమో * కమలజు వ్రాతఫలమో
కలకంఠియిదే నిజము * కన్నులాన కల్లగాదు ఏమోరాఁడమ్మ
మువ్వగోపాలుఁడైన * ముద్దువరాహుఁడు
పువ్వుబోణిగితుల * పాలుపొందనను గూడి
నవ్వుల కేళిందు జేరి * నన్ను జూడకున్నాఁడె ఏమోరాఁడమ్మ॥౯౨॥

ఆహిరి*ఝాపు

పల్లవి — ఏరీతి వేగింతునే యో చెలియ

అనుపల్లవి — ఏరీతి వేగింతు*నెటుల నేఁ దాళుదు

సారెకుఁ బైకొను*సకియని న్నెడబాసి॥ ఏరీతి॥

సందప్రొద్దుకాడ*సమయమిదేయని
ముందుకౌఁగిటఁ జేర్చి*మోదముతో
దండనసేయక*దైవాలరాయనీ
పొందుగోరితినన్న*పొలతిని న్నెడబాసి॥............................. యేరీతి॥

ఆసబడిన చెలి*యనుగూడకయున్న
దోసము రాయని*దూరుచును
బాసలిచ్చినన్ను*బలిమినింటికి
వాసామిరమ్మను*వనబోణి నెడబాసి॥.............................. యేరీతి॥

పలుమారుమువ్వగో*పాలరమ్మని వేడి
నలమికౌఁగిట మో*వ్యానవిచ్చి
తలిరువిల్తుని కేళిఁదమిమీరగా నన్ను
గళలంటిక్రూడన*కలికిని న్నెడబాసి॥.......................... యేరీతి॥౯౩॥

శంకరాభరణము*త్రిపుట

పల్లవి — ఏల తెల్లవారెనయ్యో*యింత వేగమె

అనుపల్లవి — భామకో మామువ్వగో*పాలుతో మాటాడగానె॥ యేల॥

రాకరాకమాయింటికి*రమణుఁడుఁ వచ్చినంతలో
సోకముడివీడగాను*పొందుకోంచును

క్షేత్రయపదంబులు.

ఏకచిత్తమునశయ్య*నిద్దుఱఁముబవ్వళించి
యాకుమడుపులందిచ్చిన*య్యాటలాడునంతలో నే||..............యేల||
మేనుమేనుగదసినపుడే*మిక్కిలిబిగికౌఁగిళ్ల
పూని పెనఁగుచునిద్దఱముఁ*సొంకముమీఱి
సూనశరునిపాటలు*సొంపుమీఱబాడుకొంచు
వానికౌఁగిలించుమని*యడిగేటంతలో||.........................యేల||
వరసుఁడౌమాహేమాద్రి*సామిమువ్వగోపాలుఁడు
కరుణించిసమరతిని*గలయునంతలో
సురతానఁదమిహెచ్చి*చొక్కివేరేమితోచక
గురుకుచములఱొమ్ము*గుమ్మిపైకొనునంతలో నే||..........యేల||౯౮|

కాంభోజి*ఆది

పల్లవి — ఏలయలగినాడమ్మయీయలుక*యెవ్వరుదీర్చెరమ్మ
అనుపల్లవి— భామరోమామువ్వగో*పాలుఁడు నామనసుదెలసి||యేల||
వేడుకతోనన్నుదనవిడిదికిఁబిలువనంపితే*వెలదిరో నేరానంటినా
యెప్పుడైనఁదనతో*మోడిచేసుకొంటినా*పలుమారుదా
జూడగా నేవేడగాఁదా మోడిగానింతపరాకా
ఆడాడదిరుగుచుమనసీక*యలయుంచియింటికిరాక||.....యేలయలగి|
ఇందువచ్చినయెప్పుడైనహితవుగమాటాడక నే*నుందెమేలముననుంటినా
వేఱొకతెవలె నే*పొందుకుపైడిదెమ్మంటినా*దానిబోధన
విందురాతానిందురాక నెయ్యుందురా నే నెంతో తేరా
ఇందుముఖినాపైనేర*మెంచుటమేరగాదు||..................యేలయలగి|

బాల  యమునా డేవే వేల నేరములు జేసి తే*లాలించి మన్నించ లేదా
రతిలాహిరిలో నేయి*ల్లాలై ననునడవ దా*మువ్వగోపాల
బాలరా నేఁ దాళ రాచల* మేల రా అన్న దేత ప్పా
మేలోర్వని వారిలోన*న్నీలాగున చులకన జేసి॥.........యేల యలిగి॥౯౪॥

తోడి*ఆది

పల్లవి— ఏల రాచల మేల రా

అనుపల్లవి — ఏల రా మువ్వ గోపాల*యేమి చేసితి కోప॥ మేల రా॥

ఇందు రా రానవ్వితిని*యెంతైన సామివిగా వా
అందుకిందుకుని*న్నాడ నోగాదు నా కెమ్మో
విందరా యింత చిన్నబోయుందు రామనసు నొచ్చు కొందురా* చక్కని
ఏల రా [సామి॥

మంచి వాడవు నేనీ*మనసు జూచితినింతె
వంచన గాదు నీపై*వలచితి రా కౌగి
లించ రా నేనీ సొమ్మ నియెంచ రా రతులనలయించ రా*చక్కని సామి॥ ఏ॥
వేడుకై యింత సేపు* వేడుకొందు వనుచు
మోడి చేసితినింతే*మువ్వ గోపాల నన్ను
గూడ రా నాతో సరసమాడ రా నన్ను చల్లగ జూడ రా * చక్కని సామి ॥
ఏల రా॥౯౫॥

నవరోజు*త్రిపుట

పల్లవి—ఏల వచ్చితి వే సామి నేడ బాసి*యేలాగు కాల్గాడ నే*ఘోలలనరో

అనుపల్లవి— బాలరో మువ్వ గోపాలుఁడు నిన్నుదలఁచి*


పలువరింపుచునుందు నే*యోలలనరో ॥ యేలవ॥

ఉసురని తలయూచు నే*శయ్యపైనుండి*యులికి దిగ్గున లేచు నే
కసరి దిక్కులుజూచు నే*కన్నీరునించి*కన్ను లెఱ్ఱగజేసు నే * యోలలన
యేలవచ్చితివె [రో॥

తలవాకిట నే చేరు నె*నీదు కెమ్మోవి*తలచుక నోరూరు నే
వెలదివిధిని దూరు నె*తనలోఁదాను*వెఱ్ఱి కోరిక గోరు నె * యో లలన
యేలవచ్చితివె [రో॥

ననుచాలలాలించు నే*మువ్వగోపాలుఁ*డెనసిన వగలెంచు నె
చనువిచ్చి కరుణించు నె*యింకరిలో నీ*సాటిలేదని యెంచు నె * యోలల
యేల॥౯౭॥ [నరో॥

ఘంటా * ఆది



పల్లవి — పలవలచితినోయమ్మా*యెట్లా వేగింతు నేనోయమ్మా
అనుపల్లవి — ఈలాగౌటయేలుఁగనైతి*యెమగిరి చెలువగాయనిపై॥ పే

ఉన్నచోటనుండనీదు*ఒకగుపైనన్నొనరగనీదు
అన్నాహారము లేదు*ఆనబాలుఁడే నే చేదు॥..................పలవలచితి
చలువలై తెస్సై చదాయ*జాజులెంతో మొనలాయ
నిలుపరానిమోహమాయ*గట్టొగ్గులగ్గలమాయ॥........ నేలవలచితి
తలపువానిమీదనాయ*తలవాకిలెయెల్లాయ
పలుమాఱుఁగలసిన మువ్వగో*పాలుడా...ర్వాయనిపై॥ నేలవల॥౯౮

ఆహిరి * ఆది



పల్లవి— పలాగునరమ్మంటు నే యెటా భామవాని * నేలాగు రమ్మంటు

అనుపల్లవి — ఎలాగు నేనురమ్మందునీ* వేలాగుబిల్వను నేవు
పాలుమాలిముద్దుగోపాలుడీలీలనుండగ నేలాగున

అచ్చటవాడునదియు* నల్లిబిల్లిగాయుండగ
ముచ్చటలాడుచుండగ* ముద్దులుబెట్టుచుండగ
గ్రుచ్చికౌగిలించుకోగ* కొటికిమడుపులందియ్యగ
నచ్చికబుచ్చికలచే* నాపెత్తనైయుండగ నేలాగున

చెలిమినొకరికొకరు* దిలకముదిద్దుకోగ
కిలకిలనవ్వుకోగ* ...న్నొరమీటుచుండగ
గులుకుచునిద్దలును* కొక్కోకహముచూచుకోగ
జలువచప్పరములో* పరసములాడుచుండగ వేలాగున

నిమరకంటికిరాక* నీవు నేను వేగించగ
నదేమో వాడు రాడాయె* ననినీవుదూరుకోగ
మదరాక్షిముద్దుగోపాలుడు* మాటలో నెయిందువచ్చి
మదనకేళినిగూడి* మనసు లేకందుబోతె॥ యేలాగున॥౯౯॥

యదుకులకాంభోజి* ఆది

పల్లవి ॥ ఏలాగు నే వేగింతు నే* ఓముద్దుగుమ్మా,

అనుపల్లవి॥ బాలరోముద్దుగో* పాలుడలగిరాడాయనే॥ఏలాగు

చిలుకనంపినరాడాయనే* నాతో నెముద్దు
చిలుకమాటాడకపోయె నే* వానికిపుడు
అలిగియుండేదిహితవాయె నే* ఓర్వజాలని
అతివలరపమాయెనే* ఓముద్దుగుమ్మా॥ ఏలాగు

బలిమిన న్నెడజేసెనె*అందువల్లనా

చెలిమేపుణ్యముచేసెనె*మందుబెట్టి

అలవానినోరుమూసెనె*అంతలోనామా

టలుగాకుండజేసెనె*ఓముద్దుగుమ్మ||..........................పలాగు||

కూరిమి నేరమెంచెనె*మువ్వగోపాలుఁడు

కూడినదాకనలయించెనె*పైపోటిచేసి

ఆరామసొందుగావించెనె*నన్నువిప్పు

డంతలోనెమచ్చరించెనె*ఓముద్దుగుమ్మ||............ పలాగు||౧౦౦||

ముఖారి*ఆది

పల్లవి— ఐరాదేనేస్త*మమ్మలార

అనుపల్లవి — సారసాక్షిసోరేది*చాలునమ్మ చెలులతో||ఐరాదే||

నామీద నెనరుగల్గి*నావారివలనుండి

ప్రేమమోవిభునితో*నెగబోసిరే

ఆమాటనిజముచేసి*అతడిందురాకున్నాడు

వామాక్షిరోమేక*వన్నె పులివంటిచెలులే||......................ఐరాదె||

నుడువనోరాడదమ్మ*నూగింజైనవాననియరు

అడలినేనొకరితో*వాడుకోరాదె

పడతిరోఆమాటలన్ని*పలికేరేవిభునితో

ముడుచుకష్టోయేరు*మగనిముచ్చలీచెలులు||.........................ఐరాదె||

భాయకమువ్వగోపాల*భావమైనయఖిలాండ

నాయకుఁడైనవరదుఁడు*నన్నుగూడి

గాయకమేలుగదమ్మ*కటకట తెలియదు
కాయజునితలిరుపదము*కత్తులమ్మయీచెలులు||.........ఏరాదే||౧౦౧||

కేదారగౌళ* త్రిపుట

పల్లవి — ఒక్కరైన గానినా*యక్కరకొదిగేరా
అనుపల్లవి — ఎక్కువైనవిరహాగ్ని చే*జిక్కినపుడువచ్చి||ఒక్కరైన||
ముదితరో వాడిందు*మోడిచేసి రాకుండగ
అదినా చెలులతోడి తె*మ్మని వేడితే
ఎదగరిగినామాట*యించుకైన వెంచరైరి
మదిరాక్షులున్నారనే*మాటవాసియొకటేగాక||.........ఒక్కరైన||
ఇంతిరో విభు వెడబాసి*యెలమియొక్కింతలేక
ఎంతో నామనసుకరిగి*చింతనొందితి
చెంత జేరినన్నావేళ*ఎంతైనసడ్డసేయరైరి
అంతరంగులున్నారనే*ఆడికలొక్కటేగాక||............ ఒక్కరైన||
చానరో చక్కని*సామిమువ్వగోపాలుడు
సూనశరుని కేళిగూడి*సొక్కించగా
నా నేర్పులవాని*దానిల్లు జేర్చిరి
మీననేత్రులున్నారనే*మేలిమొక్కటెగాక||......ఒక్కరైన||౧౦౨||

మోహన*ఆది

పల్లవి — ఒక్కసారి కెయిూలాగైన*నో చెలియాయిచేటిరతిరా
అనుపల్లవి — మక్కువదీర్చ రమామువ్వగోపాల
సొక్కియున్న నీసొగసది యేమిర||ఒక్క

నెమ్మొగమున నీబడలిక లేమిర * నీటు కాడ యింత పొద్దు లేదేమిర
కన్నుల నిద్దుర గమ్మేదేమిర * గళమున జవుటలు గారేదేమిర ఒక్క
తిన్నని పలుకులు బలికే దేమిర * తెలిసి తెలియకున్నావదేమిర ఒక్క
ఇనపురి ముద్దుల మువ్వగోపాల * యెపుడు నను గలసితీవీ వేళ
మనమున నిన్నె నమ్మితి జాల * మాటు బల్కకున్నావది యేల॥ ఒక్క॥ ౧౦౩

ముఖారి * ఛాపు

పల్లవి — ఒక్కదరలరైతిరే మే * ఓ చెలులార
అనుపల్లవి — ప్రొద్దు బోయిన దాక * సుద్దులే తలపెట్టుక ॥ ఒక్క॥
చిప్పిలు తేనెమోవి యానవిమ్మని * చేతులెత్తి మొక్కగాను
ఒప్పగా నావదియొప్పు * డెప్పుడనగా
అప్పుడె వారవి కెముడి * విప్పగమీ కెటుకలేక॥ ఒక్క॥
అయ్యలు తాళలేవని * యాముకొన్న ప్రేమతోడ
వియ్యాన్ని యకదమి * నిలుపలేనన గాను
అయ్యయ్యొ నేకన్ను గీటి * అవర వేశినదాక॥ ఒక్క॥
నగుచు మువ్వగోపాలుడు మీరందబోతే * విగురువిల్లుని కేళి గూడ
మగువరో యీ చెలులు సైగ * మూలిన వారనగాను
మగవాని మనసు దెలసి * మతి నేబోమన్నదాక॥.............. ఒక్క॥ ౧౦౪॥

కేదారగౌళ * ఆది

పల్లవి — కంచివరదా నీవెక్కడ * గలిగితివి
అనుపల్లవి — మించు చెవోదరి జేర్చవో * మోహాంబుధిలో మున్న నన్ను॥ కం

ముదముతో వేగ మేముడి*వదలించి రవికె దీసి
కొదమగుబ్బలఁబొమ్మ*గుమ్మిగోరాడి
పదనుకమై నసుద్ది*పరగనీతోఁదెలిపెదనంటె
యిదియే మోహమాటకవకాశ*మియ్యమునన్నింత సేయ॥............ కంచి॥
నొక్కి నోరునిండ*నూరారుముద్దులిడుకొని
చొక్కి పరవశమైన*సుద్దులునీతో
మక్కువతోఁదెలిపెదనంటె*మదిలోఁజాలసంతసమై
యొక్కునైన నాదుమోహ*మడించెనింత సేయ॥..................కంచి
చలిచలివికలయుచు*నీవెఁ అగందుచునన్ను
తలఁచితలఁచిసొలయుచుఁ*కమినిల్వలేక
కులుకుచుఁజెక్కిలి*గొట్టిముద్దాడుచు
నలరిమువ్వగోపాలుడవై*నన్నుదక్కించుకొన్న॥... కంచివరద॥౧౦౫॥

కళ్యాణి*ఝంప

పల్లవి— కంటివ తెలియక నాపై మేలువాడను*కొందురితరులెల్లను

అనుపల్లవి — ఇందుముఖిరో మువ్వగోపాలస్వామి మా*

యింటికి రాగాజూచి॥ ॥కంటి॥

రచ్చలు జేసునీవీధిలోనన్ను *[redacted]ణులఁగూర్చుకొని
ముచ్చటై నేవద్దజేరిమాటాడితే*మోడిచేసుకొనును
సుచ్చకంటులిందరున్నారొకతై*మంచిదిగాదనును
వచ్చినందువల్లయేమి భాగ్యమటు*వలెనున్నది వానికి॥............ కంటివ॥
పొలతియింట్లెల్లఁదిరిగియీండకుసరి* ప్రొద్దువేళ మిజేరును

పిలిచినప్పుడెతలుపుదెరగవరాదాయని*చెలికత్తెనుదూరును
సలిరేగియించుకనిదురబోతివని*నన్నుజూచికేరును
తలపునామీదఁలేదుగనుకనేరమువేశి*దానింటికిజారును॥......కందువ॥
మనసువచ్చియొకనాడీడనుండిన*మాటాడకనిద్రించును
వనజాక్షిముందుగసఖులతోనను లేప*వద్దనిబెదరించును
ఘనమైనతమినేనిలుపలేకపైకొంటె*గ్రక్కునచాలించును
తనకితవుగనుకమువ్వగోపాలుఁడు*దానింటవసియించును॥కందువ॥౧౦౬

సావేరి * త్రిపుట

పల్లవి — కొంచెగత్తెలామీరోచెలియరో

అనుపల్లవి — కొంచెగత్తెలా నా* గుణముతెలియకనన్నడి
కించివాఁడుదాము*కేరికేరినవ్వేరు॥కొంచెగత్తెలా

అలగిరామత్తోడితె*మ్మనిసఖులనంపితె
చెలువుని తోడితెచ్చి*తలవాకిటనుంచి
అలదానిగూడిరా*ననెనంటెనామది
కలగికన్నీరునించఁ*గాఁతోడితెచ్చేరు॥ కొంచెగత్తెలా॥
పొరుగింటఁబతినుంచి*తరుణినీపతియూరి
కరిగెటప్పుడుదయ*ముయువవద్దనినీతో
నెరిగింపుమనెన*విరహవేదనచేతఁ
బొరలగనప్పుడువి*భునితోడితెచ్చేరు॥......................కొంచెగత్తెలా॥
నెలఁతమువ్వగోపాలు*నికినాపక్షిగట్టిన
వలువగట్టిస్త్రీవలెనె*యలవరించియిందుదెచ్చి

అలివేణిపవ్వళించు*మతడెందు రాడని
తొలఁగియచ్చటనుండఁ*గలసివిభుడునవ్వె||...... కొంచెకత్తెలా||౧౦౭||

ఘంటా*త్రిపుట

పల్లవి — కోమలిరో వలచినందుకు* గోపాలుడనరానన్ను
అనుపల్లవి — ఏమేమని పేరునబిలుతురో తెలియదు *
సీమలో జనులందఱయ్యయ్యో|| కోమలిరో||

ఆముకొన్నతమినిలుపలేనప్పుడు*ఆసలబెట్టితివి
కాముతూపులమనసుగరిగిబతిమాలిన*కరుణజూడవైతివె
రామరో యికదాళ రాదేలుకొమ్మంటే*రమ్యముగాదంటివి
సోమవదనరేపుమాపంటకడకు*జూజమెచేసితివయ్యయ్యో|| కోమలి||
చెలిమికై నేనెంతచుట్టుకతిరిగిన*చింతలబెట్టితివి
నెలతరో అందుకుకొలకులవడియు*నీరుదుడువవైతివి
లలననే వెన్నెలకాకకుదుకగాచ*లవిమాటలాడవైతివి
చలపాదివై పగసాధించి*జాలిమాలిబెట్టితివయ్యయ్యో|| ......కోమలి||
పలుకరించిమాముద్దుగో*పాలరమ్మనిబత్తిసేయవైతివి
నలినాక్షినన్నుగూడి నాడిచ్చిన*నమ్మికేమరచితివి
చెలియరో నీవద్దజామునిలుచుండినా*చేరదీయవైతివి
కలికిరో నావంటివానిమేలెన్నక*గర్వాననుంటివయ్యయ్యో||కో||౧౦౮||

మోహన*ఝంప

పల్లవి — గడియగడియకుమ్మనవి*గలదటవెకొమ్మా
అనుపల్లవి — పడఁతిరో నామనో*భావమెఱిఁగినదొరకు||గడియ||

కలనైనఁగలువరిం*తలనైనఁదననామ
ము లెన్నానివేఱొకటి*తలఁచదని తెలిసి
కలకాలమునునన్ను * గారవించినవిభుఁడు
తలిరుఁబోఁడిరో తానె*దయజూడవలెఁగాక॥ గడియ॥
ఎడబాసినన్నాతఁ*డెన్నడున్నది లేదు
పడుచుఁదనమునఁదన*పాదము లెగతియనుచు
పడఁతిరో యొకపట్టు*బట్టరాదు పట్టిన
విడువరాదదిమంచి*బిరుదుగలిగినదొరకు॥.......................... గడియ॥
ఆటపాలనునుటి*యన్నిటను నెఱజాణ
మేటియౌ తనకొకరు*సాటిలేరనుచు
మాటిమాటికినన్ను *మరుకేళిలో
బాటించుమువ్వగో*పాలునకునిఁ మీఁద॥.................. గడియ॥౧౦౯॥

ధన్యాసి* ఆది

పల్లవి — చక్కనిదయగలదాయిదినీ * జాగా చెవందిలింగా

అనుపల్లవి — యిక్కడికివచ్చినదేమో* హెచ్చుకంచివరదా॥చక్కని॥
చెలి కాడనిన్ను చూడవచ్చితి చెవందిలింగా
తెలిసెమాయింటికి రానిదేమో కంచివరద॥.......................... చక్కని॥
ఇందున్నా వచ్చియున్నాడవచి టి చెవందిలింగ
అందుకేమి యొప్పరిల్లి నిన్ను కంచివరద॥..................................చక్కని॥
కానీ వెనుర దాకాణిం చేగానిచవందిలింగ
యూనికతోమన మేకమై యున్నాముకంచివరద॥................ చక్కని॥

ఎవ్వడో యీ పడకింటిలోన వ్వేదివవందిలింగ
మువ్వగోపాలుఁడు నాకమతెవ్వరుకంచివరద||............చక్రని||౧౧౧||

యదుకులకాంభోజి*ఆది

పల్లవి — చలమేల జేసేవురా*చక్రనిసామి

అనుపల్లవి— చలమేల జేసేవురానీ* చక్రరమోవ్యానవిచ్చి
జలజాక్షునన్నాదుకోరా*చక్రనిసామి॥చలమేల||

చెలిమి చేసిచిన్ననాడె*చేపట్టినీకౌగిటిలో
నల్లవాట్లల జేసితివిరా*చక్రనిసామి
తెలియనైతినింతైనని*తియ్యబెల్లిమాటలెల్ల
చెలువుడాఁని జమనియుంటిరా*చక్రనిసామి||...............చలమేల||

అలుక చేసి రాని పొఁడ*వలయించి వెతలు బెట్టి
కలలో నేలవచ్చేవురా*చక్రనిసామి
నిలుపరాని తమి చేత*నేనీతీరుననుండగఁ
బలుకవయ్యోపగదానవా*చక్రనిసామి||..................... చలమేల||

ముద్దుమువ్వగోపాలనా*వద్ద జేరిరతికేళిని
దిద్దుకొన్నసామివిగాదా*చక్రనిసామి
వద్దురబంగారువంటి*వలపారడిబెట్టేవు
ప్రొద్దుబోయెఁదాళజాలరా*చక్రనిసామి||...........చలమేల||౧౧౧||

ధన్యాసి* త్రిపుట

పల్లవి — చల్లనాయలేరా*నామనసెంతో*చల్లనాయలేరా

అనుపల్లవి— చల్లనాయలేరానా*సామిమువ్వగోపాల॥చల్లనాయ

చెలరేగియదినీవు*చేపట్టుపట్టుక
కిలకిలనగుచువె*న్నెలలోరాగా

బలుమొనలందుకొని*పడతికియ్యగ(జూచి||......చల్లనాయ||
జోడుగూడియదినీవు*సొగసుపాటలుబాడుకొని
వేడుకమీఱగనీ*వీధికేరాగా
తోడిచెలివచ్చినా*తోవిన్నవింపగ
మేడమీదనేనుండిమీ*మేలిమిచూచిచూచి||......చల్లనాయ||
ముదమునసదినీవు*ముచ్చలాడుచుండగ
నదియేమోపదిరిని*న్నగనవిని
గదిమినిరాకరించి*కాదనియిందువచ్చి
కదలినన్నేలిన*ఘనుడవుమువ్వగోపాల||......చల్లనాయ||౧౧౨||

తోడి*ఆది

పల్లవి — చాలయిందుకేనా*మనసు*జాలిబొందెరా

అనుపల్లవి — తాళగలవాకంచివర*దానేనిన్నునెడబాయ||చాల||

ఇంతంతనామోవితేనె*లిచ్చినోరుదడపగ
వింతలోసొమ్మసిల్లే*వింకయేలాగో
కంతుజనకనేనిచ్చిన*కౌగిలివదలీననీ
యింతగాకనీ్నరుదించే*వింకయేలాగో||......చాల||
మొదటమడుపునొకటి*మోవిచేనందీయవని
ఇదిగోవిడెమొల్లకున్నా*వింకనేలాగో

సదయుఁడై పడకింటిలో
జవ్వాజి దెచ్చునంతలో
ఎదురెదురెజూచి* యింక నేలాగో ||....................................చాల ||
చేరమరు కేళినెన్తంత* సేపు కూడినగాని
ఏరాతనివిదీరదందు* యింక నేలాగో
ఓరామువ్వగోపాలు* డైన కంచివరదరాజ
ఈరాతిరేపైన మైతే* యింక నేలాగో ||......................చాల || ౧౧౩ ||

కాంభోజి* రూపకం

పల్లవి — చాలుచాలునీవల్లనేరమా

అనుపల్లవి || తేలించిమాముద్దుగోపాలునింటికి* తెచ్చిననన్నవలెను గాక

చాలు

అలివేణినీభుడునీవురిక నెన్నెడు* నలగియుండరో యొకరికొకరు
పిలువమనినన్ను వేడుకొని* ప్రియముచెప్పరో
చులకగాఁజూచెదవునన్ను తేరి* చూడవు మంచిమాటైన నాడవు
తెలిసెఁదెలిసె నేడునీయక్కర* దీరెఁగనుక నింకనే నేటికి ||........చాలు ||
నాసామినన్ను జేరనపుడె* నాతిరో నీవేననియుంటివి
వేసారకదినదినము కాళ్ల* వేళ్లఁబెనగితివి
యేపొమ్ము గోరిననిచ్చెదనంటివి* యేబుద్ధి చెప్పినవి నేనంటివి
వాసిగనేరుగడచి తేబుట్టి* వానికెబొమ్మన్న మాటనిజమాయ ||... చాలు ||
కోమలిరో దాని గూడినముద్దు* గోపాలుని దెచ్చి నిన్నుగూర్చితి
నామేలు తెలియనేరవైతి* వపుడెమరచితివి

నేమాటవాసికి బెనగితినింతే*నన్నుంచి నాతోరాఁదగిన దేమి
కామినియీకలికాలమునకుప*కారముగలదా యెవరికైన॥జాలు ౧౧౮॥

ముఖారి*ఛాపు

పల్లవి — చిత్తమువేత్తైనందుకే*చింతజేసేను

అనుపల్లవి — క్రొత్తలాయనా నాటికికినీ*గుణముకంచివరద॥చిత్తము ॥

ఏనాతికైననీకెమ్మో*విచ్చితివనికోపమా
ఆనీనిచప్పరించితి*యపహరించినా
నేనెంతో విన్నవించిన*నీవువినవువినకున్న
మానుమందువల్లనా*మనసునొవ్వగలేదురా॥.................. చిత్తము॥

ఎలమినెవతైకైనఁగౌఁగ*లిచ్చితెరోసమా
అలమీనిగుబ్బలగుమ్మిని*అమ్ముకొనినా
తెలియఁబల్కనుసమ్మ*తించేదిలేమలేకున్న
పలుమాఱునిందుకునే*నలగియుండలేమురా॥......................చిత్తము॥

అక్కటమువ్వగోపాలుఁడ*వై దానిల్లుజేరితే
మ్రొక్కినికలశని*మూలదాచినా
చక్కనగాదంటెమాట*లెక్కసేయవెందుకునీ
యిక్కవదెలిసెనుగనుక*యీారసించలేదురా॥........చిత్తము॥౧౧౯॥

శంకరాభరణము* ఆది

పల్లవి — చెల్లగోపాలగిరి*చెన్నుడేవీడుకొమ్మా

అనుపల్లవి — ఎల్లలోకములిత * డేలుననగావినవా॥చెల్లబో॥

పరిగేవానిచేతిపైడి*బట్టినదానవాయింటి

గురుతుజెప్పవద్దాయెంత*సరసురాలవకొమ్మ
కురిగాడుగనుకసి*గ్గునెవ్వరిననడుగక
వెఱచీసందుకాసంమకు*తిరుగాదోడితెచ్చితివి||..................చెల్లబో||

వచ్చినదాకతల*వాకిటనీవైనాను
నెచ్చెలువైననుండితే*నేరనుటవెకొమ్మ
ఇచ్చినపైడిచేతికి*వచ్చినదేచాలునటవే
హెచ్చుకొద్దులెరుగవలదా*యెవరంటయున్నావె||..............చెల్లబో

బాలరోమువ్వగో*పాలుడైనచక్కని
పాలగిరిచెన్నుడునీ*పాలగల్గెకొమ్మా
పలరేపువచ్చెనంటే*యింతైననన్మతించక
పలరావగ్దంటివేని*న్నేమందుచెలియ||....................చెల్లబో||౧౧౬||

ఊసేని* ఛాపు

పల్లవి — చెల్లబోయెంత వేగమే*తెల్లవారెరా


అనుపల్లవి — ఉల్లములోజాలవింతై*యున్నదిమువ్వగోపాల|| చెల్లబో||

ఇన్నరమీవరదాక*నెడబాసినవెతదీర
కొద్దిగానింతసేపైన*ముద్దులాడుకొంటిమో
నిద్దరమైనతమిదీర*నెలతరారమ్మనినీవు
ముద్దుబెట్టిననీమోవినా*మోవిపైనున్నదింతలోనె||............ చెల్లబో ||

చెలువుడనీవునేను*వలరాజుచేజిక్కిన
యలుకదీరమోవితేనె*లానుకొంటయుంటిమో
తలిరాకుబోణిరమ్మని*దయతోడనీవచ్చినట్టి

పలపులబిగుకౌగిలి*వదల లేదింతలో నే॥.......................... చెల్లబో॥
కళలంటి నెలలికిన*పలుకులువినిముద్దు
చిలుకపలికినందుకింత*నేపునవ్వుకొంటిమో
కలికిరోరమ్మనినన్ను *కడువేడ్క-మువ్వగోపాల
కలసియుపరతి నే నై *గమకించేటంతలో నె॥............... చెల్లబో॥ ౧౧౭

బిలహరి* ఆది



పల్లవి — చేతకాసులేదుగాని*చే సైగలే

అనుపల్లవి — ఈతరిమువ్వగోపాలు * డింతిరోపట్టియ మ్మె లే॥ చేత॥

గీరునామముబెట్టి*గిలుకుపావాలుమెట్టి
ఓరచూపుజూచుచు నే*నున్న తావున
జేరవచ్చినలోన*చిరునవ్వునవ్వుకొంటి
పారిపారియిందటిలో*పై బడవచ్చీని॥.................................. చేత॥
పిల్లగోవిచేతబట్టి*బిగియుదట్టియుగట్టి
వల్లెవాటువేశియుందు* వచ్చి మెల్ల నె
మొల్లసుగంధులందఱము*ముచ్చటలాడుచుండ
గుల్లకాడై మనయింటి*గురుతులడుగవచ్చీని॥........................ చేత॥
చిటికెనకొనగోరు*చిమ్ముకొంచుపలుమాఱు
చిటిపాటిపదములు*చేరిపాడుచు
అటునిటువచ్చికళ*లంటినయముచేసి
యటమటించిమువ్వగోపాలు * డందుమీదచే వేసె నె॥...... చేత॥౧౧౮

బిలహరి * ఝంప

పల్లవి— చేపట్లుకావచ్చునా*మీలోమీకు*చేపట్లుకావచ్చునా

అనుపల్లవి — పట్లకై నను నెంచదగునుమిమ్ము*

యీపటలోమీకింత తాళిమిలేక॥చేపట్లు॥

కోపమెవరికైన రాదా*తిరిగి*కూడియుండేవారులేదా

మావువచ్చెదనంటె*మంధిదనగరాదా

రావకెవానితో*నీపాటువినరాదా॥............................చేపట్లు॥

అలిగియున్నావలికైన్నెప్పోక్కే*లోకు*లోకులెకొందురనిలేక

పలుకకుండలేక*పదరిచింతయగాక

కలికితోల్లిటి*ఘనతయెంచుకోక॥.............................. చేపట్లు

కాముడుజేసిన సేతో*లేక*కమలజువ్రా సినవ్రాతో

ప్రేమగూడినవాని*చెమించేదిమి జాతో

భామరోమువ్వగో*పాలునితోనిట్లు॥...................... చేపట్లు॥౧౧౯॥

మోహాన* త్రిపుట

పల్లవి — తగిలితివికనిన్నదరలనీయనోయి

అనుపల్లవి — వగకాడమామువ్వ*గోపాలనాసామి॥తగిలితి॥

గందముచాటున*ఘనమైనజడవేటు

కందియున్నసొగసు*నుగొంటినోయి

సందిటనున్నయీ*చందురుపిల్లలు

అందమాయనోయిఅందుకేమోయి॥............................ తగిలితి॥

తావిమించిననీ*మోవిపైపలుకెంపు

చేవువానవినజూడ*కృష్ణయ్యానోయి
దేవరచిత్రము*తెలియదానినానీ
వీవేళకైననా*యిల్లుజేరఁవోయి॥.................................. తగిలితి॥
కళలంటివేమాటు*ఘనుడమువ్వగోపాల
కలిసితివందుకు*గాదననోయి
చెలినినేటనుండి*దలచనంటనాతో
పలికితేగానియా*పసికొలనోయి॥........................ తగిలితి॥౧౨౦

సురటి*యాపకర

పల్లవి — తరుణిరో నేనందాక జీవముబట్టుక * తాళియుండేనమ్మా,
అనుపల్లవి — వరదుఁడురాక యుండినంతట *
వలరాయుడున్నాడు నేనున్నాను॥ తరుణి

ఎన్నినోములునోచినఫల*మియ్యకపోయనా
పున్నమొక్క ప్రొద్దులూరకే*పొల్లుబోవునా
తిన్నగామీవంటిపుణ్యసతుల*దీవెనవ్యర్థమయ్యానా
కన్నుదెరచియేదేవుడైనను*గరుణజూడకపోయీనా॥.......... తరుణి॥
ఛానరోనాగ్రహచారమిఁకనైన*చక్కనగాకుండునా
దీనతజూచియేచెలిమైన*దిక్కుగాకపోయీనా
వానిపైనున్ననావిశ్వాసమైన*వన్నెసేయకపోయీనా
పూని నేనుముందుజేసినట్టిదాన*పుణ్యమైనలేకపోయీనా॥...... తరుణి॥
కామునితోఁగూడినాయాపద లేమైన*తాపురముజేసినా
పామరులాడుకొండురుదైవము*పగవారినిగూడీనా

రామరో మువ్వగో పాలుడింక నెవ్వు* రాకమానీనా
ప్రేమతోన న్నేలినదేవుడు* తామసమొనరించీనా॥......తరుణి॥౧౦౭॥

ఘంటా*ఆది

పల్లవి — తరుణిరో పుణ్యపాపము*తనచేతిది

అనుపల్లవి— పరమాత్ముడౌ మువ్వగో* పాలుతో విన్నవించవె ॥ తరు॥

చేరదీసినా మంచిదే* చేపట్టకున్నా మంచిదె
ఆరుదూరు చేసిన*న్నలయించినా మంచిదే
గారవించినా మంచిదె*కౌగిలించినా మంచిదె
పరీక్షివిన్నవించినా*యిచ్చకమైతో చీని॥.............................తరు॥
మనసువిరిచే చెలులచాడి*మాటలువిన్నా మంచిదే
నెనరుదానననియాదరిం*చినను మంచిదె
చనువుమాటలింక*చనదనిన మంచిదె
తనకైనయీ మేను* తానే మైన సేయనీవె॥............................ తరు॥
చెలులతోనను గవ్వ* చేసినా మంచిదె
చెలిమితో నెప్పటివలె* జేరినా మంచిదె
వెలదిరో నాపైమనసు*విరుచుకొన్నా మంచిదె
పలుకులేలమా మువ్వగో*పాలుతో విన్నవించవె॥...... తరుణిరో॥౧౦౮॥

కాంభోజి* త్రిపుట

పల్లవి — తరుణిరోనా ప్రాణేశుని* దాచుకొందునా

అనుపల్లవి— సరసిజాక్షులెల్లగూడి*సామివెంటదిరిగేరే॥ తరుణిరో॥

శృంగారవనములో* చెలువుడు నేను

రంగుమీరఁగచద*రంగమాడగను

అంగనరో అల*యలివేణులుకొందఱు

సంగతిగాకను*సైగజేసేరే॥......................................తరుణిరో॥

విడిదికివాడురాగ*వెలదులందఱుజూచి

వడిగరమ్మనిచాల*వగలదేలించి

విడములందిచ్చుచు*వెలపింతైనలేక

పడకకురమ్మని*బలిమిజేసేరే॥.............................. తరుణిరో॥

మక్కువతోడుత*మామువ్వగోపాలుఁ

చక్కరోననుగూడి*యతిశయముగను

పక్కలోనున్నవాని*పడతులుతమతమ

యక్కఅదీర్చువాని*యానబెట్టేరే॥...................తరుణిరో॥౧౨౩॥

కల్యాణి * ఝంపా

పల్లవి — తరుణులారవిభునేందు*దాచుకొందునమ్మా

అనుపల్లవి — వరదునేందుఁదిరుగులాడ*వద్దని మ్రొక్కినవినఁడుఁ॥తరు॥

అబ్బురముగఁవాడువచ్చే*యుబ్బుతెలసివంతువేసి

యబ్బైననుచుఁబిలువ*నంపెనటయొకతె

నిబ్బరమునవాఁడురాగ*నిలువుననిపైటదీసి

గుబ్బలుజూపిమోహింపఁ*గులికెనటయొకతె॥.......... తరుణులార॥

ఎక్కువతమితోఁగెన్నో*విమ్మనుచునోరూరి

యొక్కడనుచెయ్యెత్తి*మ్రొక్కెనటయొకతె

అక్కఱతోవాఁడిందురాగ*నడ్డగించికౌగిలిమ్మని

పెక్కువిధములనొట్టు*బెట్టైనటయొకతె ||.............. తరుణులార ||

అంచితముగమువ్వగోపాలుఁ*డై నకంచివరదన

న్నంచుకొమ్మనిచాల*నుడి వెనటయొకతె

పంచశరుని కేళిగూడి*భామనాతోమాటలాడ

పొంచులువినిమదిలోనఁ*బొగిలెనటయొకతె|| తరుణులార|| ౧౨౮||

మధ్యమావతి * త్రిపుట

పల్లవి — తలచునో తలచదో * తరుణి

అనుపల్లవి — చెలిమిమువ్వగోపాలు* డెలమికాడనినన్ను || దలచునో||

కుందరదనమొన*గోరికిమడుపొసంగ

యిందమనుచుదానె*యియ్యవచ్చి లేదంటే

అందుకు నేఁజన్న *నై యున్నాననినవ్వి

ముందామదుపుతోనే*ముద్దొసంగినసుద్ది|| తలచునో||

ఇంతినీదయలే*దింక నేనురానునా

యంతరంగమునొచ్చె*ననవినిదయవచ్చి

అంతలోఁగౌఁగిట*నలమినమ్మికలిచ్చి

సంతసమొనరించి*చింతదీర్చినసొగసు|| తలఁచునో||

ఆలించినామాట*లాలించిమువ్వగో

పాలగమ్మనిరతిఁ*దేలించిమనసిచ్చి

లోలాక్షినామోవి*లోపలించుకగంటు

గీలించిచెలరేగి*కేరినవ్వినబాళియులు|| తలఁచునో|| ౧౨౯||

సావేరి * ఆది

పల్లవి — తాళిమొకరికన్నావద్దా * ఓ చెలియరో

అనుపల్లవి—లోలాక్షిమువ్వగోపాలునికినీవుమాటలైతే॥ తాళిమొకరి।

వాడలుగనీవలుగ * వశమేమీకై తిరుగు

లాడిచాలునన్న * ట్లున్నది * యెవరుమెత్తురే

కూడకమీరి * ట్లున్నది * నేజెల్లమీకు

కోపముముకుఁ—న * నున్నది * చెలియరో॥ తాళిమొకరి॥

చలమునవాఁడొకటంటె * సైగగానూరకుండఁక

చెలియరోయిదేటి * కోపము * చెల్లునెమీతోడ

చెలిమిచేసిన * పాపము * యెందుకెమీకు

వలువనిమన * స్తాపము * చెలియరో తాళిమొకరి

ఎలమిపాలునీరువలెనె * కలసిమువ్వగోపాలునితోఁ

జెలియరోయూచల * మేటికి * యిటువంటిగుణము

చెల్లునేనీవంటి * మేటికి * వివేకమింత

వలువదాలెస్సాయను * నేటికి * ఓ చెలియరో॥ తాళిమొకరి॥౧౨౭॥

కల్యాణి * చాపు

పల్లవి — తెలియవచ్చెనురానీ వగలెల్ల * దృష్టిదాకీనిరా

అనుపల్లవి — వెలయుమువ్వగోపాలదానింటినుండి *

విచ్చేయుపొలయలుచూచి తెలిపుడు॥ తెలి॥

చకోరకెమ్మోవిపచ్చినీపలుకెంపు * సామినీకన్నులనిద్దురమంపు

చెక్కుటద్దముపై గ్రొ న్నెలగురులు* డెక్కునసలి వాతుదానిపై సొంపు
తెలియ

కులుకుసిబ్బెపు గబ్బిగుబ్బలపోటు* గుత్తపువన్నెలకీలజడవేటు
అలదానిపసుపుముప్పటిపల్లెవాటు* చెలువు వడలమించినతడబాటు|| తెలి
సందిటిబంగారుగాజులదద్దు* సకియదిద్దినసుదుటితిలకముముద్దు
అందముగాడమువ్వగోపాలయీ ప్రొద్దు* యిందువచ్చిన న్నెలినపద్దు|| తె||

పున్నాగవరాళి* త్రిపుట

పల్లవి — తెలిపియొకరిసొమ్మా* యెందుకెవిభుని*
తిరుగంబొమ్మంటినమ్మా

అనుపల్లవి — చలమునననువిలుతుండేసిన *
యలరుములుకులకలికియలసితి|| ...... తెలివి||

చేడెరోయేమందునే* విన్నటిరేయిరే* రేపది యేమొకొ
వీడుచల్లనివాండటంచును *జూడంజూడంగవేడిమాయను||............ తెలివి||
బాయరాని ప్రేమతో బాలమువ్వగో* పాలుడుననుకూడగా
కాయజునిరపమాయంబరవశ* మాయనుపరతిసేయనైతిని||...... తెలివి||
మైచల్లగాజేసెడికమ్మనిముద్దు* మలయమారుతమిప్పుడు
వీచినంతటజూచితే సెగ* గాచి నటువలెదోచుచున్నది||... తెలివి||౧౭||

మధ్యమావతి* ఆది

పల్లవి — తెలిసితెలియలేక* పలికేరుచెలులు
అనుపల్లవి — కలసియున్నసామిపైన గాకసేయవశమా|| తెలిసి||

చలపెట్టితపమబు* మలువినలేదని

యులిగి రేమి సేతు*నతివల్లో
చెలువుని ముద్దుమా*టలు నావీనులునిండి
తొలకుచున్నదితనమ్మా*టలకుచోటున్నదా||.......................తెలిసి||
కోనగంటఁదముగను*గొనదింత్తై నగాని
నెనరు లేనిదాయనంచు*నిందించేరు
ఘనమైనసామిరూపు*కనులునిండియుండగ
కనకాంగియితరులు*గానవత్తురటవే||..............................తెలిసి||
నాపాలఁగలమువ్వ*గోపాలసామితో
కోపించుకొమ్మని*కొమ్మలనేరు
ప్రాద్దునాసామి*మొదనిండియుండఁగఁ
బాపమింతే గాని*కోపమునకిమ్మున్నదో||...................తెలిసి||౧౨౯||

అఠాణా * త్రిపుట

పల్లవి — దక్కితినంటేదయసేయవు

అనుపల్లవి — మొక్కిలింపుమేల*మువ్వగోపాల||దక్కితి||

ఎవ్వతెబోధన వినావు*ఎంతో మ్రొక్కినగాకోవు
నవ్వైకయూరకున్నావు*నన్నురట్టుచేసేవు||.........................దక్కితి||
అంటినాచేబట్టరాదో*అవురానీమనసురాదో
యింటికివచ్చేవో లేదో*యిఁకనీకోపముపోదో||.................దక్కితి||
మునుపునన్నేలినావు*మువ్వగోపాలనీవు
నెనరేటికిదాచేవు*నిరాకరించఁజూచేవు దక్కితి||౧౩౦||

కాపి * ఝాపు

పల్లవి — దినములెటువలెవచ్చెను * దేవుఁడో ర్వఁజాలఁడాయ

అనుపల్లవి — మునుపటిదయ లెందుబోయె * మువ్వగోపాలవాసామి ॥ది

పరానీవంతటఁరాగానె * యెదురుకొనినాసామిరమ్మని

బారసాచి కౌగిలించిన * భామనేగాన

ఔరా నీరదము చేత * నలమి నామోవిపానకమాని

పారవశ్య మొందినట్టి * పతివి నీవు గావా నాసామి ॥ దినము ॥

పడతులు నేనారతులై తినీ * పాదములుకనీ్న టకడిగి

యడుగులికును మడుగులొత్తిన * యతివనేగాన

కడువడినాపైఁబవ్వళించి * గళమున నీముద్దుమోము

విడువజాలక యుండిననాటి * విభుడు నీవుగావా నాసామి ॥ దినము ॥

చిన్ననాడెనను జేరరమ్మని * సిగ్గున నుండగ నాచెమ్మొత్తినీ

కన్నులనొత్తుక చాలలాలించిన * ఘనుడు నీవుగావా

నన్నుగూడి మువ్వగోపాలయే * కన్నెలతోఁబొందు సేయవద్దని

మును నీచేతనమి కగిసిన * ముదితనేగా నావాసామి ॥ దినము ॥ ౧౩౧

భైరవి * ఆది

పల్లవి — దూరమెంచక యిటులసొమ్ముపై * దూరు లేలబలికేరే

అనుపల్లవి — తారుమారుమాటలేల నాడేరే *

తరుణులారతాళరేయిఁకచాలును ॥ దూర ॥

ఎన్నఁదగిన చెలులతోడఁ జెలిమిగ * నెన్నడైన బలికి నా

కన్నె లెంద రెన్నివగలు చేసిన * కన్నులెత్తి చూచినా

వన్నెమీఱ నేవరేమి పలికిన * విన్నవినగరిత నుండు సామి
చెన్నుమీఱ నా చెలిని గూడెనని * చిన్నమాట లేల నా డెదరే దూర॥

వారి యిండ్ల కెల్లనా సామి * వలసి పోయి నాడా
కోరి కోరి చేధనములా సంగి * వారి వేడుకో న్నాడా
వారిజాక్షి తావద్దికి రమ్మని * వలసి సొలసి చొక్కి తినని పిలువగ
చేరబోయి దాని చూచి వేనని * మీరి (భ్ర) మసికూడే నేమొ తెలియదు॥ దూర॥

కంతు జనకుఁ మువ్వగోపాలుడే * కాంత మునను మునునన్నుగూడి
కంతుకేళిలో పలబిగి కౌగిట * గళలంటి మెలగుచును
వింత వింత వగగులు సామి నే * యింతికై నదక్కి నాయూరకె
రంతులేల జేసె రెమిక్కలి * రమణులార వాని మనసు దెలియక॥ దూ॥౧౩౨॥

పున్నాగవరాళి * ఏక

పల్లవి — దొంతరవీడముతో నా * చెంత రాకురనీకు నాయానా
అనుపల్లవి — ఇంతకు నేడాళగలనా * పరవిజయరాఘువజాణ ॥ దొంత॥

జగ్గుగుల్కమై బుక్కాతావి * చప్పరించిన నీదు కెమ్మోవి
నిగ్గు సుదుటిల త్తుకక్రీవి * నీటుతోడను
దగ్గరనిలువకు పదరా * దాని కేను తాళగదరా
ఎగ్గు చేసినా వెదురా * యీలాగునని వెబొంకుదురా॥ దొంతర॥

సిబ్బెంపుగుబ్బలపోటు * చెమ్మిరేగినక్కీల్జడ వేటు
మబ్బుమీటినని ద్దురపాటు * మఱపుతోడను
దబ్బరలాడేవు చాల * దాని దెగదరయీశాల
గబ్బితనముని కేల * కలికితో మాటాడుమీ వేళ॥ దొంతర॥

చక్రిని విజయరాఘవ* సామిగాన నేనలినావా
తక్కులాడియింటికిపోవా* నుక్కవతోడను
ఎక్కడిపీవాడిసవిరులు* దిక్కుబడ్డనీకంటసరులు
నిక్కముదాని పైమరలు* నీవుదానింటికెతరలు॥ దొంతర॥౧౩౩॥

ముఖారి* ఛాపు

పల్లవి — నన్నా నేవానన్నా నేవా

అనుపల్లవి— నన్నా నేవాయింకనీవు* చిన్నదానవాఓయమ్మా
నిన్నువానిగూర్చినదే* నేమాలెస్సబాగాయ॥నన్నా॥

సతిపతులుమీరిద్దఱు* సరసములాడెడువేళ
నతడుని న్నేమన్నగాని* యాగనియనవలెంగాక॥ నన్నా నేవా॥

పాయరాని మోహమున* పైటకొంగుబట్టి లేను
నాయకుడనీకిది* నాయముగాదనవలెగాక॥ నన్నా నేవా॥

ప్రేమమువ్వగోపాలుఁడు* కాముకేళిఁగూడేవేళ
నామజయానరోనీకు* చక్కిలిగిలిగింతలైతె॥ నన్నా నేవా॥౧౩౪॥

అఠాణా* త్రిపుట

పల్లవి — నన్నునీవువలఁచేది* నాయముగాదు

అనుపల్లవి — నిన్ను నేనువలచేది* నీతిగాదుమువ్వగోపాల॥నన్నునీవు॥

ప్రొద్దునా కాఁగిటిలో* నెనయుచున్నవాఁడవు
రేపుచేసియేలాగైన* రానిపతిమాయ
కోపమైత్తేఘనమాయ* గుణమెంతోచక్కనాయ
ఈ ప్రొద్దునాలించుకొంటె* యింతకన్న సౌఖ్యము లేదు॥ నన్నునీవు॥

నేవిన్నవించినమాట*నీకుసమ్మతిగాదు
నీవెంత బాసచేసిన* నేనమ్మఁజాల
ఈవగలిట్లుండఁగ*నింపుసొంపులుబుట్టునా
దేవునమనసున మ్రొక్కి* తేకనులదీవించినట్లు||..............నన్నునీవు||
నేనునీవుమువ్వగోపాల* నేడుగూడియుంటిమి
ఆనాటివలెనేమైన*నందమయ్యీనా
నీనామనసునొచ్చితే* నెనరులేదుచాలించు
పూనిచెలులందఱుగుం*పులుగూడినవ్వేరు||..........నన్నునీవు|| ౧౩౪||

పంతువరాళి* త్రిపుట


పల్లవి — నన్నేటికిఁబొమ్మనే వే* వానివద్దికి

అనుపల్లవి — మిన్నక వానివద్దికి *మీరేపోరే చెలులార||నన్నేటికి||

పడఁతి నేనందుబోను*పలుమాఱుఁదననోటి
మదుపంమనయముచేసి* చేపట్టినన్ను
పడకింటికిరమ్మనెనే* నేగానంటె
కడువెఱపించిహుమ్మనెనే*అమ్మ నేవెఱతు||..................నన్నేటికి|
మచ్చకంటియిపుడిపుడు*వచ్చినలేతచన్నులను
నొచ్చిననగాఁబట్టెనే*వద్దంటేవినక
మచ్చరానగోరుబెట్టెనె*వచ్చేరనంటె
ముచ్చవగిలదోవగట్టెనె*అమ్మ నేవేఱతు||........................నన్నేటికి|
నెలఁతనమ్మికలిచ్చి*యలమువ్వగోపాలుఁడు
చెలిమితోననుదీసి నే*కుయ్యకుమ్మని

బలిమినోరుపూసెనే*పరవశమై

తెలియనైతినేమేమోజేసెనే*అమ్మ నేవెఱతు||...... నన్నేటికి|| ౧౩౬||



ఫంతువరాళి*ఆది

పల్లవి — నన్నేపెండ్లాడుసుమీ*నాయానమువ్వగోపాలా

అనుపల్లవి— అన్నినమాటవారువరా*లడుగకుండజేసేగాని || నన్నే ||

చన్నులురాకమునుపే*సరసములాడుచునీవు

ఎన్నరానిమోహమునవా*కిచ్చినబాసలుకలవి||.................. నన్నే ||

ఎంతెంతోననులాలించి*యింటికిదోడుకపోయి

వింతసేయకనామోవి*విందారగించినసొగసున||..................నన్నే ||

తెలియనైతిచిన్ననాడే*తేలించిమువ్వగోపాల

అలరువిల్తునికేళిన*న్నలవాటుచేసినసామి||...............నన్నే ||౧౩౭||

సైంధవి — ఆది



పల్లవి — నాకోపమేనన్నింతజేసెనమ్మా,

అనుపల్లవి—రాకేందుముఖినావద్ది*రమణులుతనిపైచాడిపలుకగ|| నాకో||

నేనేపోయిపలుకవలెనో*నెలతనంపుదునో

ప్రాణివారిచెలులతోనే*సొసగదెలుపుదునో

వానిమనసునామనసుదెలిసిని* వనితనీవేతెలిపేవో

ఈనేరములుగాచియిప్పు*డింటికిరమ్మనవె||..................నాకోపమే ||

వాడివేడిశరముల*వంటినాచుఱుకుమాటలకు

వాడుగాగదాళుకొని*వచ్చెనావిడిదికి

ఏడాయెనొకక్షణము*మెవ్వరితోమందలింతు

పోడిమిచెడియిట్లనా*బుద్ధికియింతమోసమైె॥..................నాకోపమే॥
చెలువముమువ్వగోపాలుడైన*శ్రీవేంకటేశుడునన్ను
వలరాజుకేళినేలిన*వగలెల్లనిపుడు
తలచినానేనుగల గెను*దైవముపగసాధించెను
నిలుపరానిమోహమాయ*నీవైనదోడితేవే॥........నాకోపమే॥౧౩౮॥

సౌరాష్ట్రం*ఆది

పల్లవి — నాదోవకురాకు*నాతోనవ్వకుమువ్వగోపాల
అనుపల్లవి — కాదనగడమురా*గమునిలుపనేవు॥నాదోవ॥

విరెలునేర్చినదని*వినయపరురాలని
దిద్దుకొందగినదని*తెలియనేరువావోరి
వద్దనుంటెయొకమాట*వాకిటనొకమాట
సుద్దులేలనీగుణము*జూచినదికాదా॥........................ నాదోవ॥
మెత్తనిమనసుగని*మేలుగలిపేదానని
యుత్తముగాలనిగయ *యుంచనేరువావోరి
చిత్తమునొప్పించేవు*సిగ్గింతైనవక్కనీయవు
హస్తదానివిగద*న్నాడుకోనేవు॥...............................నాదోవ
కొసరినేవేడుకొంగా*నిసుమంతసేపునన్ను
కుసుమశరుని కేళిం*గూడియలసినంటివి
రసికతగనవచ్చె*రాత్రినామనసునొచ్చె
ముసిముసినవ్వులేల*మువ్వగోపా॥..................... నాదోవ॥౧౩౯॥

నారాష్ట్రం * ఆది

పల్లవి — నావల్లమడుకులె * న్నటికైనను గలవా

అనుపల్లవి — మోవనాడు కలిగిన * మువ్వగోపాల దేవా॥ నావల్ల॥

ఏరాదికాగిలేనా * కిరవనియుండ లేదో
గారానిను దైవము * మారుగఁ జూడ లేదో
మారిమిఁ గొనరలేదో * కొమ్మనివిడమియ్య లేదో
దారితప్పినడువగ * దాళ నైతిగాక॥.............................. నావల్ల॥

అనువైన నా మేనునీ * కమ్ముకొన్న దాసగాదో
తనిపిదీరక నేను * తమినుండగ లేదో
మనసులోకృటిగాదో * మాటనిలుప లేక నీవు
ననుమీటి నేడు వేతే * నడచుకొన్నది గాని॥........................ నావల్ల॥

కూడియున్న దినములు * గూడియుండగ లేదో
వేడుక చెల్లింప లేదో * వేడుకొన లేదో
ఊడిగంపుపడుచు నై * యున్న దాననుగాదో
పాడిదప్పి మా మువ్వగో * పాలయింతవచ్చెగాని॥........ నావల్ల॥౧౪౦॥

తోడి * త్రిపుట

పల్లవి — నిమురవచ్చు నా కంటికి * చక్రనిసామి

అనుపల్లవి — కదసి మనలీలాగు * గలసి మెలసియుండగా॥ నిముర

గమ్మని వాసించు * గళము సవదనాబ్జముంచి
కిమ్ముకొని కౌగిట * గదియ రాదీసుకొని
నెమ్మితొడగడిమీద * నీపాదములుంచగ

ఒప్పునవాగుబ్బలుని*ఆరొమ్మునను౦చుకొన్నగాని||............... నిదుర||
చక్కనవలెనున్నది*చల్లనై యున్నది
అక్కఁ ఏదిరదెంతో*యానని నిమ్మనిమోవి
ఎక్కువదిదినాసా*మ్మెవరికీయవద్దని
నొక్కితేనేమోవి*నోరనుంచుకొన్నగాని||........................ నిదుర||
అలసినగాని మొదటి*నిలువరముదప్పనీక
తలపునమితిలేని*వలపుగలుగజేసి
కలికిమువ్వగోపాలుడైన*కౌగిలించి సిరదుడని
కలసినాయురముపై *గ్రక్కునబవ్వళించక||............... నిదుర||౧౪౦||

పున్నాగవరాళి*త్రిపుట

పల్లవి — నిన్నుజూడగలిగె నివాన్నాళ్లకు

అనుపల్లవి — నిన్నుజూచినాలుగై ము* నెలలాయెమువ్వగోపాల||నిన్ను
నిన్నరేయికలలోనా*కన్నులగట్టినట్లుండ
వెన్నుడాదిగ్గునలేచి* వెదకి కానక
కన్నీరుచేపైటదడసి*కరగిచింతనొందితి
నన్నుదలచితోలేదో*నానోముఫలము ||........................... నిన్ను
విడెమునియన్నమాని* వేడుకనినిదురయని
యెడబాసినదిమొదలు*లేమియులేమగా
అడవిలోస్రొద్దుగూకే*అంధకారమైనవానలో
తడసిదోవగానని*దానివలె యున్నతనకు||.........................నిన్ను
కన్నవారాడుకొనేది*కన్నెలునవ్వుకొనేది

విన్నావో విన లెదో * వినరాయీ వింత

నిన్ను గూడినదే మేలు * నీతోడిదే లోకమై

యున్నా నింతేవే రేమనసై * యుంటి నా మువ్వగోపాల॥... నిన్ను॥౧౮౨॥

కాంభోజి * ఆది

పల్లవి— నిన్ను నీవే నొచ్చుకొనే * నీమనసున గర గేవు

అనుపల్లవి॥ నన్ను తాంగి మువ్వగోపాలుని * చాల యారు దూరు జేసి॥ నిన్ను॥

తాళి మిగలిగిన వాడని * దండింపను మనసు రాదని

మేలు దాచి నే తాళ లేనని * యేలమున నను నొప్పించితివని॥........... నిన్ను॥

నిన్ను జూచి యుప్పొంగునని * నీవతని జీవనమని

కన్నె నీవింత కోపగించితే * కన్నులనీరు నించు గాయ నిన్ను॥.........నిన్ను॥

మక్కువ నమ్మిన వాడని * మా మువ్వగోపాలుడని

లక్కవంటి మనసు రాన్యు * లాలింప నైతి గాయని॥.........నిన్ను॥౧౮౩॥

కల్యాణి * ఛాపు

పల్లవి — నిలువున నిలి వెడదనము బోసినను

అనుపల్లవి— చల మేల మువ్వగో * పాల యీవ గలేల॥నిలువున॥

మాటల దేలించి * మర్మము భేదించి

తాటోటు వగలను * తరుణుల వంచించి

కూటమి సౌఖ్యంది * కూర్చి గుంపులు జేసి

తోటకూర దొంగవలె * దొలగి పొయ్యే వాడవు॥.....................నిలువున॥

తియ్య బెల్లి వగల * దేలించి సోలించి

చెయ్యని పనులెల్ల * జేసె (భ్ర) మియించి

శయ్యపైబవ్వళించి*సన్నచేయక లేవి
తొయ్యలిపైమమ్ము*మలిపిపోయేవాడవు||· ....నిలువున ||
అక్కరకాడవై *యందందే ప్రేరేచి
చక్కెరలూరించి*చాలామన్నించి
మొక్కబరచిచెలుల*మోహాంబుధిలోనుంచి
చుక్క బోడువలేచి*జునికిపొయ్యేవాడవు||.............. నిలువున||౧౪౪|

ఆహిరి*రూపకం

పల్లవి — నీకెనయరావలెగాక*లేకదిక్కెవ్వరు
అనుపల్లవి— పాకశాసనవినుతమామువ్వగో*పాలరాయనీమనసుకరి
నీకే

క్రొన్ననవంటిమేనుచిక్కిన*సన్నవలువలుగట్టియున్న
ఎన్నిదినములన్నమువూదిన*నేలాగునుండిన
చెన్నైనకురులుదిక్కబడిన*చిన్నినాచక్కని మోము వాడిన
జన్నయిదేటింకనుచువచ్చినా*కన్నీరుమడిచేకొన్నేలున్నారా || నీకే
విరహవేదనచేతసొక్కిన*వెతలజెందినపాపజాతి
మారునిమూకచుట్టుముట్టిన*మనసునొచ్చిన
విరతము నేనసురుసురనిన*నిట్టూర్పులచేనొగిలియుండిన
అరసియేడకుమనుచువచ్చిన*న్నాదరించేయతివలున్నారా|.........నీకే
నేరకనడిచిననేర్చినడిచిన*నేనెటువంటిదాననైన
సారెకునిన్నెందూరుకొనిన*చలము చేసిన
చేరరమ్మనికోపగించక*చిత్తమురంజిల్లజేసిచాల

కూరిమితో మువ్వగోపాల* గూడితి వెన్నటికీలాగె॥..........నీకే॥౧౪౫॥

బిలాహరి * త్రిపుట

పల్లవి — నీకేల భ్రమదీర దే* కంచివరదుడా* నెలతపై మేలువాడే

అనుపల్లవి— రాకయిందరిలోని* రాకరించియుండగ॥నీకేల॥

పిలువనంపెదనని* తలపే లె వాడుదావి

సొలపుచూపులకే* చొక్కియుండగ

నెలత వానిపాలికి* నేను నాన్నటవమ్మ

కలిబోసిననుటవం* కలుజూచెవయ్యయ్యో॥...................... నీకేల॥

ఆటపాటలునున* యాట్యలవిన్నాళ్లు

బూటకములు జేసి* పాటించెను

నేటికినీ వేలె* నే నేలె వానికా

గోటికవిగియుండగ* నేటిమాట లేచెలియ॥........................ నీకేల॥

సనిలేమమువ్వగో* పాలుడావగదుని

చనవునిక్కమటవె* చంచలచిత్తుడు

ననుగూడినాతో నా* డినమాటలునిలుపెనా

వనజాక్షిపైని ప్రొత్తు* వలపదిరెణ్ణాళ్లు॥.....................నీకేల॥౧౪౬॥

కల్యాణి* చాపు

పల్లవి— నీసొందుసేయకమాన* మువ్వ* గోపాలనీపాదమాన

అనుపల్లవి — నాసొంకునీవెడబాయకురా* చాల*

నమ్మితిగానిన్నునాప్రాణనాథ॥నీసొందు॥

ఎవ్వరాడినవాడని* సుగ* డేమిచేసినేయనీ

నవ్వేవారెల్లనవ్వనీ*యత్త*నన్నుదూరితేదూరగనీసామి||...... నీపొందు||
కన్నవారుగరవ్వసేయనీ*నా*కాపురమేమైనగాని
అన్నదమ్ములెడబాయనీ*చాల*ఆరునూరైతేకానివాసామి||...నీపొందు||
నీవునేగూడగజూడనీ*మామ*నేరములెంచిననెంచనీ
బావచాలరట్టుజేయనీ*చుట్టు*పక్కాలుదిట్టినదిట్టనీసామి || నీపొందు ||

సావేరి*ఆది



పల్లవి — నీమేలుమఱతునటె*యోముద్దుగుమ్మ
అనుపల్లవి — కామినితిరువళూరివీరరాఘవునిపొందు*
గలిగెనెన్నటికైననోచెలియా||..........నీమేలు||

ఇంతినీవంటిసఖిని*నెన్నిజన్మములకైన
సంతరించుకోగలనా*సగముదేహమిచ్చిన
ఎంతైననీగుణముదీరునా*మదిలోనివేదన
నెంతటనైనచల్లారునా*నీవురాకున్న
కాంతుడునన్నుజేరునా*యెన్నటికైన||.......... నీమేలు||
మనసుచీకటిగమ్మి*మాటాడచెలులులేక
ఘనమైనవిరహాగ్ని*గాఁగేటప్పుడువచ్చి
ననుజేరదీసితివి*తనుమధ్యప్రాణే
శునిదారజూపితివి*ననుజెప్పిన
వనజాక్షులనోరుమూసితివి*యెన్నటికైన||..........నీమేలు||
బాలరోమువ్వగో*పాలుడౌవీరరాఘవుని
కీలాగుననున్నసుద్ది*హితవుగవిన్నవించి

వాలాయమింపుచెప్పించితివి* తేరిచూపని

వాలుగంటుల మెప్పించితివి*ననుగూడిన

వానిచే బాసలిప్పించితివి*యెన్నటికైన||.................. నీమేలు||౧౪౮||

భైరవి*ఆది

పల్లవి — నీలవేణి వానికినీవేల* బాలబుద్ధివై పదరుట మేల

అనుపల్లవి — ఏలనే వేడుకొనేది చాలకోదువే* వానికై బాళి చాలుపదవే||

నీలవేణి

వినవేమున మెలుగవా వెత్తీదాన*వనితకైన నగ వానికైన

నెనరుబో తెలితరువాత* నెనయరో తేగుట్టుతోనుండెరితే||... నీలవేణి||

చెలియరో మునుపటివలె నెవాడా*తలపుగలిగి తెత్తా నేరాడా

పిలువరాదే మనము వానికనీపై * వలపులేదే వానికినీకుతోలుత వాదే ||

నీలవేణి

బలిమిని మువ్వగోపాలునిగూడి*యెలనాగరో యిక నటికి మోడి

తెలుసుకొమ్ము నీలోనీవే వానితో*చలమువలదే కొమ్మ వాడు రెండుకలచె

నీలవేణి||౧౪౯|| [నమ్మా||

భైరవి*ఆది

పల్లవి— నీవే వచ్చితివి* నేనువచ్చినట్లు

అనుపల్లవి — భావము దెలిసి మువ్వగో * పాల నేడుమా యింటికి| నీవే||

దినములెల్లనూరక పోయె*నిన్నుగనుగొంటి నేటికి లెస్సాయె

మనసెంత జేసె విటరాయ *యింక* నిను నే నెంతని పొత్తు నెనరుననమ్మ

నీవే [నాయ||

వెలదులు మెచ్చుకొనగాను * నీ * పతమెల్లను పేనులవింక
చెలులకు లికియూరకుందు * నోరి * బలిమి పైకొందునోయని పదరితమితో
నీవే [నుందు||

కూడితి నాముచ్చటదీఱ * మువ్వ * గోపాలచాల హాలుయలు మీఱ
నేడు నాకోరిక లీడేరె * యింక * వీడనాడకు నా మది వేదన చల్లారె|| నీవే ||



నవరోజు * త్రిపుట

పల్లవి — నెంజిలెటువలె * దీరునమ్మ

అనుపల్లవి — కంజాక్షివినవమ్మ * కంచివరదుని బాసి || నెంజిలెటు||

ననబోణి నెనరున * నా తలోదరముపై
తనవదనముంచి మో * దముమీరగ
తను రెప్పలచేత నా * చనుమొనలప్పళించి
తనువుపులకరించి నా * తమిరేచే సామి బాసి|.................. నెంజిలెటు|

భామా నను తనతొడల * పైబవ్వళించుమని
మోము మోమున జేర్చి * మోహము మీర
నా మోవి తానాన * నమోవి నేనాన
ప్రేమతో నుపము * ప్పించిన సామి బాసి||.................... నెంజిలెటు ||

పరమాత్ముడౌ మువ్వగో * పాలుడై నవరదుడు
సరసరతులనుడి * జల్లజేయుచు
నిరుపమకరుణచే * నిదురబట్టిన దాక
సురటిచే విసరిన * శోభనాకారుని బాసి||................. నెంజిలెటు ||౧౫౧||

తోడి*ఆది

పల్లవి — నెలతఅతడుఅలిగెదెల్ల*నెనరుగాదటవే

అనుపల్లవి— వెలవెలబోనేలమోము*చెలువునితోడితెచ్చెదనే॥ నెలత॥

కాటుకకన్నులనీరు*ఘనమైననీలములవలెనే
పైటవడిసిరవికదూసిగు*బ్బలపెనిండెనే
పటికెయిూవట్టివెతలు*ఇందువదనవెలువకువె
నేటిమాపటివేళ*నీవిభునినిసనుగూర్చెదనే॥.......................... నెలత॥

వానిప్రేమతెలియకనే*వలపునీవునిలుపలేక
మేనెంతోకరిగియున్న*దానవేలనే
ఓనాతినిన్నెవరైన*నూరడించేచెలులున్నారా
నేనునీదాననైయుండగ*నీవోరులవేడదగునా.................... నెలత॥

వనితమువ్వగోపాలుడో*వరదుడునినుగూడిన
వెనకకనులెత్తియే చెలి*నిన్నైనాజూచునా
మనసుగట్టిచేసుకోవే*నుగువనామాటవన్నవే
కినుకవలమలాళుకోవే*ననబోణిగెలుపునమండవె॥...... నెలత॥ [illegible]॥

కాంభోజి*త్రిపుట

పల్లవి — నోరెత్తనైతినమ్మా*ఓచెలియనే

అనుపల్లవి — వీరువారందరు*వింటెసిగ్గయ్యీనన్ని॥నోరె [illegible]

కలికిరోమోవిపై*కాటుకవిగ్గులతోను
చెలువుడింటికివచ్చె నె*అందుకులోలో
పలనెనోచ్చుకొని*పలికినందుకువిభు

ఉలికిపంతులు జేసెనే * ఆసుద్దులు
చెలులడిగి తేమన * వ్వులకని వారితో
మలయజగంధిరో * మఱుగు జేసితినింతే॥......................... నో రె త్త॥
అదరుబెదరు లేక * నుదుటిల త్తుగతోను
గదిసి కౌగిలిమ్మనెనే * అందుకు నేను
అదరి వచ్చినకోప * ముదుచుక మెల్లనే
యిది మేరకాదంటినే * అందుకు వాడు
అదలించి తెనాకు * యిదియేమానోయని
అరటాకుసా మెత * యట్లు వానితో నె॥......................... నో రె త్త॥
చినకినా, గళముపై * పీడెంపురసముతో
నన్నుకెమ్మోవిమ్మనెనే * అందుకు నేను
ఎన్నడు వచ్చిన వాని * మనసునొప్పించుట
ఘనము గాదనియుంటినే * అంతలో వాడు
మున్ను పటివలెనన్ను * తనియకలసి తేను
ముద్దుగోపాలుని * మోమాటముచేత॥.................. నో రె త్త॥౧౫౩॥

ఆహిరి * చాపు

పల్లవి — పచ్చియొడలిదానరా

అనుపల్లవి

పచ్చియొడలిదాన * పాపడు నిలువడు
వచ్చి గూడుటకు * వేళగాదు
వచ్చితాళవోయి * వదలనునీపొందు

మచ్చికనోయ్యారి*మాముద్దుగోపాల|| మచ్చి||

మిసమిసలాడేటి*నోసటిసొంపుజూచి

కొసరిపైకొనేవు*కొల్లలుగా

కసరితెనొకవింత*గారాబుజేసేవు

రసకుడయీవేళ*రారాదుపోపోరా||......................................మచ్చి||

పట్టకురారొమ్ము*పాలంటజేతులు

ఎట్టుంగోతునానుపరు*లేమందురు

వట్టిపోతేమొఱ*బెట్టునుపశిబిడ్డ

అట్టెనునిసుబిగ*బట్టుకోరెంజెల్లు|| మచ్చి||

కారము దిన్నాను*కరకరలాడిన్ని

యీరేయిశ్రీరం*గేశుడవా

మారుకేళిగూడ*మాముద్దుగోపాల

ఆరడిబెట్టకు*మోరినాసామి|| మచ్చి||౧౫౪||

ముఖారి*ఆది

పల్లవి — పదరి వానిచేపైడి*బట్టుకొనకుడి

అనుపల్లవి — కొదవలయ్యానిముద్దు * గోపాలుడలగివచ్చెను|| పదరి||

విరిబోణిమీరు మేము *వింతవారముగాము

సొరిచూపకుంకంచము*సొత్తువారము

అరమరిక లేనిచుట్ట*లగుమీకుమాకు

విరసమయ్యాననుచు*నెఱుకచేసెదమీకు పదరి|

చెలిమినాయురుగుసొరుగు*చెలులబిలుతునని

తొలుత నాయొద్ది మీసము * దువ్వుకొన్నాడు
వెలది యారోసానవాడు * వేయాలులీయజూచెనే
చెలగి యందము కాసించి * చేరి వాని చేతమీరు॥ పదరి॥
ఎప్పటివలెనే వా * డిందు వచ్చిన నెలితే
అప్పుడు చెప్పెను గాని * యాసుద్దులెల్ల
కప్పురగంధిరో వాని * కసరి వేసారుకొక
మొప్పెతనమున * మువ్వగోపాలుడలిగి వచ్చెను॥ పదరి॥౧౫౫॥

మోహన * ఆది

పల్లవి — పరదేశమున జేసిన * పనిలిందు జెప్పగాకు
అనుపల్లవి — తరుణులాగయి దెక్కడిజోలి * తాళగదరె మీ పుణ్యమయ్యావి

పర

దానియింటికి పోయి వలది * ధనమునిచ్చి వేసుకొన్నాడా
వానిచక్కదనమె చూచి * వలచి నైకొని బతిమాలి
గానవిద్యాప్రౌఢిమిచే * కరగించినట్లుగా బోలు
మానినిగవాడుగనుక * మనసునిలుపలేడాయ॥ పర॥
పూవిరితం గేడుపలెనే * భూషణభూషితురాలై
చూచి పరుడంపిన మోహిని * సుదతి వలెనే వచ్చి నిలిచి
ఓచక్కని ముద్దుసామి * యొంటినుండ మేరగాదని
లేచి వచ్చి మాయింటికి లోబవ * రించనానె గాబోలు॥ ప॥
ఎన్నగ మదుగాపు * రీతుద్దైన మువ్వగోపాలుడు
నన్నుమారు కేళిలోగూడిన * నాటనుండియు నన్నె మెలుగడు

చిన్నెలవాడుగాడమ్మ * చెలియరో గాంభీర్యశాలి
కన్నెరో నెదగ్గర లేడా * కాంతాళాననైనట్లుగాబోలు ||......పర||౧౫౬||

కాంభోజి * త్రిపుట

పల్లవి — పలుకు లేటికి దయలు * బట్టబయలాయెనే
అనుపల్లవి — ఎలనాగ యవకాశ * మెమున్న దయ్యయ్యో ||పలుకు||
నెట్టుకొన్న ట్టి నుమత * నిలుప లేక మోవిమ్మంటె
పట్టితో సినునను * కట్టిచేసుకొంటివి
చుట్టము లేనివాసు * సుదతి యెవ్వరినో
పట్టుకొని పొకలాడి * వట్టాయ నావలపు ||......పలుకు||
వాతవు గాని పొంకములె * కనియనినమ్మియుంటి
యితరుని గాజూచిలి * వేమి సేతు సుదతి
సతుల నమ్మ పాప * జాతినగ వారికి
గతులు లేవను మాట * కలికి కోనిజమాయ ||...... పలుకు||
మొగమాటలేల నే * మువ్వగోపాలుడగాన
అగపైతి నిన్ను గూడి * యంకటిలోన
మగువ వాకిట్లోనొకటి * మదియొకటి నెంచుకొని
తెగనాడితివి మున్ను * చెలియ నే నైతినీతోడ ||...... పలుకు||౧౫౭||

కేదారగౌళ * ఆది

పల్లవి — పిలువనంపెనన్ని వేళ * ప్రేమమీర గానిపుడు
అనుపల్లవి — చెలియ మువ్వగోపాలుడు * చిత్తము రంజిల్ల నేడు || పిలువ||
విరిబోణి గోరమ్మని * విటులు జడను జుట్టి

పరువమయిననాటికి*పైడియిందేనుచూ
మరువకుమీమాట*మనకిద్దఱికిపూట
చెరుకువిల్తుడెసాక్షి*చెలియనిననాసామి||...................... పిలువ ||
ఎమ్మెకాదునేను*నెనసినచిన్ననాడె
సమ్మతిగానొకచోటఁ*జదువుచుండగ
పమ్మినవేడుకతో*భావనీవుప్రొద్దైతె
కమ్మనివిల్తునికేళి*గలసేమన్నదినిజమై||...................... పిలువ ||
ఎలమావితోఁటలో*నింపొందనొకనాడు
ఎలమిగౌరిపూజ*సలుపుచుండగా
అలమువ్వగోపాలు*డగువెంకటేశుఁడు
కలువలశయ్యపై*గలసేమన్నదినిజమై||................ పిలువ ||౧౫౮||



కేదారగౌళ*ఆది

పల్లవి-- పోయిరమ్మ నెమ్ముద్దుగుమ్మ

అనుపల్లవి — నేయముగాదువద్దంటె * నిలిచెదిమెరగాదు || పోయి ||

పలకనీరునించేవే*పమిటికానబెట్టేవే
పలవేడుకొనేవె*యీప్రొద్దుమంచిదినము||...................... పోయి||
తరుణిరోవానితో*నేలతరుచుమాటలాడేవే
తరువాతనడచేసుద్ది*తానెఱనబోయీనాని||...................... పోయి ||
కలసినదేకల్లలాయ*కలలోనిసుద్దులాయ
పలుకులేలమామువ్వ*గోపాలునిమహరాజువలెనె||......పోయి||౧౫౯||

సావేరి * ఛాపు

పల్లవి॥ బాగాయనీవగలెల్లమా బాగాయ

అనుపల్లవి— బాగాయెముద్దుగో * పాలనీవగలెల్లమా॥ బాగా॥

నీకు నేమడుపులిచ్చేది * నీవా * వెలతచేతికందిచ్చేది
లోకులందఱునవ్వేది * యది * గాకమరేమోటగడముచేసెదెల్లమా॥
బాగా

నిన్ను నేగౌగిలించేది * నీవా * నీరజాక్షినిదలచేది
నన్నునీవ్వాడుకొనేది * అల్ల * సనబోణియింటనునవ్వుకొనేదెల్లమా॥
బాగా

కూడి నేనినులాలించేది * ముద్దు * గోపాలనీవలగేది
చూడి మాటలువినేది * నను * చౌకచేసెయల్ల సఖినిమెచ్చెదెల్లమా॥
బాగాయ॥ ౧౬౦॥

సావేరి * ఆది

పల్లవి— మగవానికట్టుబెట్ట * మనతరముగాదే
అనుపల్లవి— మగువముద్దుగోపాలుని * మనసు తెలియనిదానవా॥ మగ॥

మాటికినీ వేమన్నాను * మర్మముమదినుంచునా
బోటినిన్నుజూడకయె * చోటనైననుండునా
కోటిచేసివానిపైని * సారిచూపులకేమెమో
సేటికీ సేత * లింకలైనచాలుచాలు॥.............................. మగవాని॥
ఆరాతిరి వానితో * నీవాడినమాటలువింటె,
క్షేలాడిగో పాళ * నకమానెవరికైనా

అన్నిటనేరజాణగాగ*నతడుతా వినుగనుక
యెన్నటికీమాట*లెత్తవద్దూరకె చాలు||......................మగవాని||
భామరో మువ్వగోపాలుడే*పడతికై నజికే–వాడా
వేమఱునీమదిలోన*వెతనొందనేటికే
ఆముకొన్న ప్రేమచే*నతడునీవెప్పటివలెనె
కాముకేళినిగూడి*కలశిమెలసియుండరే||.............. మగవాని||౧౬౧||

మోహన*ఝంప

పల్లవి— మగువతనకేళికా*మందిరము వెడలె

అనుపల్లవి— వగకాడమాకంటి* వరద తెల్లవారెననుచు || మగువతన ||

పడజారుగొజ్జంగి*విరిదండజడతోను
కడు చిక్కబడి పెనగు*కంటసరితోను
నిడుదకన్నులదేరు*నిదురమబ్బుతోను
తొడరిపదయుగమున*దడబడెడునడతోను||.................. మగువతన||
సొగసిసొగయనియలపు*సొలపుజూపులతోను
సగిపగలఘనసార*వాసనలతోను
డిగివిుంచు కెమ్మోవి*చిగురు కెంపులతోను
నగముకుచములవిదియ*చందురులతోను|| మగువత
తెరితీపు సేయుసమ*సురెబడలికతోను
జిరతపావడచెఱగు*జాగ్రై వటతోను
ఇరుగడలగ్రై దండ*లిచ్చుతెరుఃబులతోను
పరమాత్మ సా నర ౧౦ తెల్లవారెననుచు|| మగువతన

బేగడ * త్రిపుట

పల్లవి — మగువయింతదుడుకుతగునె వానికి నేను * మగనాల గాదటవే

అనుపల్లవి — నగధరుడౌ మువ్వగోపాలునికి మేర *

నగవులౌననిదలచి మొగమాటాడినను॥ మగువ॥

రమ్మని నామనవి * కొమ్మని నేనిదు

సొమ్మనుచువచ్చి * క్రొమ్ముడిలోమంచి

కమ్మనివాసన * గ్రమ్మువిరులుదురిమి

నెమ్మితోడుతముద్దు * లిమ్మనిపిలిచెనే॥........................ మగువ॥

పట్టుపటావిస్రూల * పావడసరిగల

బుట్టాలరవసెల్లా * గట్టగావచ్చిచే

బట్టిపెంజరించి * దిట్టముగానాదు

గుట్టుజూపుమనుచు * మట్టుమీఱినవ్వెనే॥........................ మగువ॥

ఒంటిగా నేపడక * టింటనుండగవచ్చి

జంటకుచములగోరు * లంటనాటిమోని

పంటమోవినొక్కి * దంటవగలకళ

లంటిరతులసొక్కించి * వెంటవెంటదిరిగెను॥..................మగువ॥౧౬౩॥

బిలాహరి * త్రిపుట

పల్లవి — మఱచితివానన్ను * మగువా

అనుపల్లవి — గురుతెరుగవా మువ్వ * గోపాలుడనుగాన॥మఱచితివా॥

సుదతియొన్నడునన్ను * జూడనట్లనేవు

విసుకకునేగాదా * నేవేళమిచ్చినది

కోదమగుబ్బలమీద* క్రొన్నెలలేమాయనో||..................మఱిదిరివా||

సన్నుతాంగిరో యెన్ని * జాణతనములు జేసేవునీ

కన్నెరికమునకు*కంటసరులిచ్చినది

మొన్నగాదట వెనీ* మోవిగంటి చేసినది||.................... మఱిదిరివా||

పాటలాధరిముద్వగో*పాలరమ్మనిమంది

తేటము త్రెపు సేరు*తీసుకగూడిన

వాటిబడలికింకా* నేటికిదీరదు||......................మఱిదిరివా||౧౬౪||

భైరవి* త్రిపుట

పల్లవి — ముందటివలెనాపై నేనరున్నదానా సామి* ముచ్చటలిక నేల

అనుపల్లవి — ఎందుకు మొగమిచ్చకపుమాటలాడే*

వేరాముద్వగోపాలనా సామి|| ముందటి||

పిలువనంపిన రావు*పిలిచినాను వినవు

పలుమారు వేడిన*పలుకవు

వలపునిలుపలేక *చెలువుడవనినిన్ను

తలతలచిచాలా*తల్లడిల్లు టే గాని||...............................ముందటి||

చిన్న నాటనుండి*చేరిన దెంచక

నన్నుచౌకజేసేది*న్యాయమా

వన్నకాడనీదు*వంచన లెఱుగనా

నిన్ననబని లేమ* నేజేసినపూజకు||.................................. ముందటి||

కలువల రేడంచు*కంచివరదనిన్నా

లలనయింతదూరను*గాని బే, వా

అలరువిల్తునికేళి*నలముకొనుచునన్ను
కలసినపాపానికి*కన్నులజూడవచ్చితివో॥..............ముందటి॥౧౬౫॥

హుసేని* త్రిపుట

పల్లవి — ముచ్చటతీరదు*మువ్వగోపాల

అనుపల్లవి — (గు)చ్చియకున్న జేర్చు*కొనక రేయునుబగలు॥ముచ్చట॥

మచ్చకంటియని మోవితేనె*యిచ్చలుగాదయ జేసిన
మెచ్చిదేవరచిత్తమిచ్చిలాలింపుచు* హెచ్చోయుపచారములెన్నైన జేసి
ముచ్చట [న

చక్కెరబొమ్మరమ్మనినన్నాదరించి*మిక్కిలిదయతోడను
దక్కితినీకుదయవాడవనుకొని*పుక్కిటివిడెమిచ్చి చెక్కిలినొక్కిన॥ము॥

సరససల్లాపములగళలంటి*యురముపైనుంచుకొని
కరుణించి చౌశీతిరతులనన్నేలిన* మెరసిమువ్వగోపాల మేలునీసొమ్మునిన
ముచ్చట॥౧౬౬॥

శంకరాభరణము* త్రిపుట

పల్లవి — మూవ్వగోపాల*ముచ్చటలేలా

అనుపల్లవి — నావిధిగానినిన్న *నబనిలేమ॥మూవ॥

కడనుండిమాటాడెగాని*యూరకయుండు
తడవాయవచ్చియె*కూడికిసోవలెనో
విడనాడితివింతే*విడమైననోల్లవు
జడియకుమీయాపె*సఖులిందులేరు॥................................ మూవ॥
మిగులవెతలు వల్ల*నాగమాయలాడికి

నగవు లేటికి గాక*నన్నగరాజశయనా
తెగువతో నైనరా*నిరికించు గాలేవో
పగలినోటిమాటలకే*పగలాయనగదరా॥ మువ్వ
ఈవే మెచ్చగగూడి*యీజగమెఱుగగ
సేవ జేసినదినీ*చిత్తాన లేద
నావంటిదాననే*నన్నుమువ్వగోపాల
ఆవనితకుసతమయ్యె వానీవు॥ మువ్వ॥౧౬౭

కాంభోజి*త్రిపుట

పల్లవి — మేరకాదురన్ననవే*నాసామిని

అనుపల్లవి — మోరతోపు సేయక*మువ్వగోపాలసామిని॥ మేర॥

అనిగేవారలులేరో*అంతలో నేసన్నగించి
కనిసేవారులేరో*కలికిరోయిపుడు
చలపట్టియుండరాదు*చాల (మొ)క్కినవినదు
పలరాజుబారికోర్వ*వశముగాదోయన్న॥ మేర
నెనగున నేనొక్కటంటే*నెలతయదే నెపముచేసి
అనరానిమాటలాడి*అలయించెనే
వనితమోహాంబుధిలో*మునిగియట్లోదుర్దాన
ఈనవంటిసామికిది*నగవు కాదే కొమ్మా॥ మేర
మానుతత్తో చిన్నవాడే*సాచ్చిక చేసినన్నా
సమరతులమేలినట్టి*చనువుగనను
గనుకించి నాపంతం*గంటి జేసినినది

రమణిముప్వగోపాలుడు*రాకపరాకు జేసెనే||.......... మేర||౧౬౮||

కల్యాణి*ఆది

పల్లవి— మేలువాడ నేనిను బాసి*తాళజాలనే

అనుపల్లవి— పలుకోముప్వగో*పాలుడనుగాన||మేలు||

సగ్గజేరి హాయలు*ముద్దుముద్దుగనీతో

ముద్దులాడక నెట్లు*పొద్దుబోవునె ||.................................. మేలు||

ముడుపుసగముకొటికి*సుమతతోనీవియ్యక

పడతిరోకన్నులాన*విడెమింపుగాదె||.............................. మేలు ||

మునుపటివలెనె*ముప్వగోపాలరమ్మని

దినదినముగూడక*తనివిదీరునా||.............................. మేలు|| ౧౬౯||

సావేరి*త్రిపుట

పల్లవి || మోసబుచ్చిరమ్మ మగవానియాడదంట*ముదితలందఱుగూడుక

అనుపల్లవి — చేసిన సేతకుమనసుకరగి నేను*

చీకాకుపడియుంటినే*ఓచెలియరో||మోస||

అత్తమామకూతురనగ(మొ)క్క తేపెండ్లి*యానవిదీవించెనే

చిత్తమువచ్చినమగనిదెచ్చెదగాని*సిగ్గేలలెమ్మనెనే

గుత్తంపుగుబ్బలువ(ట్టు)వులౌనని*కొనగోరనొక్కి జీరెనే

హత్తుకురమ్మనిచేపట్టినదీసి * బువ్వముదినిపించెనే * ఓచెలియరో||

మోస

రాసురోరమణుడూర లేడు*రమ్మన్నపడుకొంటినే

భాగ్గో స్త్రదుబోను మోరిపంటి*సానము సేనానునే

12/4/70

కోమలియిద్దఱమాడవారైతిమి * కోరికదీరదనెనే
ఏమటి నేనిమురబోవగజూచి * యేమేమోసేయజూచెనే * ఓచెలియరో ||

మోస

నిమురకంటికిరాదుమగపనులుసేతామా * నెలతయిద్దఱమనెనే
ముదితరో అంతలోనాడదనుచువాని * మొనసినేపైకొంటినే
వదలకుండగబిగికౌగిటలియ్యమై * వంచనతనమునను
కదసిమామువ్వగోపాలుడుతానని * కళలంటిననుగూడెనే * ఓచెలియరో|

మోస||౧౬౦||

కాంభోజి * ఆది

పల్లవి — మోసమాయనే * నాబుద్ధికి * మోసమాయనే
అనుపల్లవి — మోసమాయనే నిన్నేసేతు * మువ్వగోపాలుడు నేడు *
మ్రొక్కి వేడినరాడె ఓచెలియ|| మోసమాయ|

అందటిచల్లనైనచందమామ నాపాలిటి * కనలమాయెనయ్యో చెలియ
ముందునేనెవ్వరిపొందెడబాపితినో * అందుకునే నీలాగైతినో చెలియ

మోసమాయ

వలవలనాకన్నీరు వెలువలాయనేటికె * వెలదిమోము జూచితినో చెలియ
చిలుకవగసాధించెనేదీని బెంచిన * చేతు లెటువంటిదో చెలియ|| మోసమా
ఏప్రొద్దుప్రాణవిభుల నెడబాయనియింతు * లెన్నినోములునోచిరో చెలియ
దాపునగూడున్నవిభునిదవ్వులబెట్టు చెలులు * నాపాలగలిగిరో చెలియ

మోసమా|| ౧౬౧||

ఘంటా*ఆది

పల్లవి

మ్రొక్కేనుజాగు సేయకువే*మా*చక్కనిమువ్వగోపాలునితోడ తేవే

అనుపల్లవి — ఎక్కువైన ప్రాణసఖినీవే*యనినమ్మితి*

నింతయుపకారము సేయవే॥ మ్రొక్కేను॥

కాయజుబారికి తాళజాల*నీవునన్ను*కాచిరక్షింపనిదియే వేళ

ఓయమ్మ పారిచూపులేమేలా*యీసమయాన*నోదవనిచెలికత్తెలేలా ॥

మ్రొక్కేను॥

వేడుకొన్న నాపైకయలేదా*అయ్యో నా పాలి*విధినామనవివిన్నవించ

అడబుట్టువుబుట్టలేదా*విరహవేదన*అతివనావలెనీకుగాదా॥ [నీదా

మ్రొక్కేను॥

ముదితరో నేనున్న తెఱగు * విన్నవించి తేమువ్వగోపాలునిమనసుకరగు

మొదలనన్నేలినమోహమెఱుగు*మాటలేటికి*ముమ్మాటిజోద్చి(?)నీనీను

మ్రొక్కేను॥౧౭౨॥ [రుగు॥

తోడి*ఆది



పల్లవి — మ్రొక్కేరచలమేల*మువ్వగోపాల

అనుపల్లవి— అక్కరతోనీకౌగిట * నలముకోగయీవేళ ॥ మ్రొక్కేర॥

అరుదుగాదానీమేలు*అలిగేదియీపాటచాలు

సరసమాయనేన్మేలు*చాడివింటివిగాబోలు................ మ్రొక్కేర ॥

మారుడేసెపూవుదూపు*మనవాయింతైనరాపు

కోరియున్నానునీ, ప్రాపు* పన్నే తేమెంత సేపు॥......... మ్రొక్కేర॥

నన్ను నేలితివి చాలా*నను విడుల్లు కేళి దేల
మొన్నటిచలమిక నేల*మువ్వగోపాలయీవేళ||... మొ|| కే-ర||౧౨౩||

కేదార*త్రిపుట

పల్లవి — రమ్మనవే సముఖాన*రాయబారము లేలే

అనుపల్లవి — కమ్మవిల్తుని గన్నచక్కనిమువ్వగోపాలుని||రమ్మనవే||

సొగసు జేసుక వచ్చి*సుదతులందఱు జూడ
వగలు చేసి తల*వాకిట నిలిచి
తెగవా డేవిధమేమో*దినదినము క్రొత్తలాయ
యిగురుబోణిరో వచ్చి*యెంత సేపాయనో||......................రమ్మనవే||

ఇరవందనిన్న మా*యింటివరకు వచ్చి
తిరుగ వేంచేసెనట*సరిప్రొద్దు వేళ
విరిబోణిరెవ్వరో*వేళగాదనిరట
తరుణిరో మేమంత*దొరలమా బాగాయ||.........................రమ్మనవే||

రామరో తా నెన్నడు*రా లేదో పో లేదో
కామకేళి నన్ను*గలయ లేదో
ఏమే నేనందాక*యెదురుగా రావలెనో
మా మువ్వగోపాలుడు*మనసు శోధించెనేమో||.........రమ్మనవే||౧౨౪

ఆహిరి*ఝంప

ప|| రామ రామ ప్రాణసఖి నెడబాసి*రాముడెటువలె దాళెనో ముందు

అనుపల్లవి — తామరసాక్షి కడలచి తె నాగుండె*

గలడంటుండె నేమందునయ్యో||రామ||

కలికిచిలుకలపలుకులీలాగుననతనికి * కర్ణశూలంబులై యుండలేదో
నెలరాయడతనిపాలిటికినీలాగున * నిప్పులకుప్పయైయుండలేదో
తెలకను రాతిరిపగలునీతీరువను * దిగులుమదిలోదోచదాయనేమో
చెలియనేడబాసినప్పటినుండినామనసు * చిందరవందరై యున్నదయ్యో
రాము [వ్వో

మరుగుపగవాడగుచునీలాగునాడల్ల * మనుజేశునలయించదాయనేమో
కెరలియాగంతుగోయిలనాదమీలాగు * ఘోరమై యతనిబాధించలేదో
విరిపిగానతనికాహారని (ద్రా)దులును * విరసంబుగాకనింపాయనేమో
విరిబోణినేచెబాసినదిమొదలునేనిట్ల * వెడవిల్తుబారిపాలైతినయ్యయ్యో
రాము

చేమాలునావలెనుదనసతికినాతడును * వేడగనునమ్మికలుగయ్యలేదో
కామినీమణివద్దలేనప్పుడతనికి * కనుగవలనీరిట్లు గ్రమ్మలేదో [మో
తామసపు(ప్రే)మచేసతడునావలెగాక * ధైర్యంబుదెచ్చుకొనియుండెనే
కామించిననుమువ్వగోపాలరమ్మనుచు * కలసినచెలికనులగప్పెనయ్యో
రాము॥౧౭౫॥ [య్యో

కేదారగౌళరాగము * ఆది

పల్లవి — రారరారయింత * రాపుజేయక
అనుపల్లవి — కోరియున్నానుమువ్వగోపాలనీకు (మ్రొ) క్కేను॥ రార॥
తేరిజూచిమాటాడితె * తేనెలుజిందునటర
కూరిమిగోరంతలేక * కోపగించేవు
చేరినేనెంతవేడిన * నీతమేలకరగదు

సారసాక్షుయిదేటిచలము*చాలుచాలుయీవేళ॥.................. రార॥
ఎందాకనన్నేచేపురా*యెంతసేపనితాళుమురా
మందబుద్ధివై నేడునా*మాటవినవు
చిందరవందరలై మనసు*జెప్పినటుచేయదు
అందగించికౌగిట*నలముకొందువుగాని॥.............................. రార॥
పంచబాణుకేళినిలా*లించినన్నేలితివిపుడు
మంచివేళగాగానేమో*మువ్వ మీఱ
వంచనతోనీమనసును*ళ్లించుకొనియింతలోనే
మించినాపై లేనినేరం*మెంచకముువ్వగోపాల॥............ రార॥౧౭౬॥

కల్యాణి*ఆది



పల్లవి — రారాసామిరారా

అనుపల్లవి — రారానావలపు*వారకమించెనాసామి॥రారా॥

ఎంతసేపటితాళుదానరా*మోహ*మింతనరాదునీయానరా
చెంతచేరికెమ్మోవియానరా*నన్ను *చింతలబెట్టదిమానరానాసామి॥
రారా

పరానీకుపగదాయనా*చూచి*యేలేటంతపాటిలేదాయనా
చేరినీపదసేవజేయనా*యిపుడే*చిన్ననాటిపూటమిపోయెనాసామి॥రా
కూడితివికదయవుంచరా*మువ్వ*గోపాలనామోహ మించరా
వేడుకయ్యానికౌగిలించరా*నన్ను * వింతసేయకగారవించరా॥రా

సావేరి*త్రిపుట

పల్లవి — లేమరోవామువ్వగోపాలుడుండెనే*లెస్సయుండితేబాలు

అనుపల్లవి — వేమారులుగా రేదివగ నా బావిలోనీరు*
వెల్లువబోయ్యానటవే* మొంతటిదిటవే॥ లేమ॥

నాపుణ్యముచక్కనౌ నాటిదివసములెల్ల* నన్ను చేపట్టలేదా
ఈపట్లవిడనాడె వెన్నెలదీకటి* యెవరికైన లేదా* నాదితో వాద॥ లేమ॥
పలుమారు నా వెతజూచి నొచ్చినకోట* బలుకబోయ్యేరుసుమ్మి
అలిగినీ చేత నే నాడించిన కైతె* అతనిమనసు నొచ్చునె* యేమివచ్చునె॥
లేమ
కన్నెరోననుకూడి కౌగిటనియ్యమై* యున్న మువ్వగోపాలుడు
వెన్నెవంటిమనసు రాయిచేసుకొన్నాడు* విడనాడియుండరాడు* మో
లేమ॥ ౧౭౮॥ [సు జూడదు

కేదారగౌళ* ఆది

పల్లవి — లేమరో యింక కే పవ్వళించియుంటినే
అనుపల్లవి — మామువ్వగోపాలునికే* నీమాటబోధించవే
ఆమాటేమియు లేక* అతడాకడ నేనీకడ ॥లేమరో॥

వడివడికోపముతోను* వచ్చి ముసుకు బెట్టుకొని
పడకింటిలో మాటాడక* పవ్వళించెనే
విడమియ్యనే బోదుగదా* వికలించివేసెనంముసు
నుసువనో రాడకయిది నా* నోముఫలమనుకొని॥.................. లేమరో॥
మొదలితే శయ్యనైన మేను నా మేనంటునని
ఒదిగి తామంచముకోటి* యోరజేరెనే
కదసి నా కౌగిటలో నే* నదముకమో వానబోతె

ఉదరిలేదిపోయ్యానని*పదరేదిమేరగాదని||.................... లేమరో||
అలగియున్నవిభుడెప్పటి*అలవాటునవాయందుదిరిగి
కలికినిదురపరాకెమో*కౌగిలించెనె
సలలితముగనేనప్పుడు*సంకోచిమువ్వపురి
నిలయునితోగలసిమెలసి*నేనునతడునవ్వుకొని||........ లేమరో||౧౭౯|

ముఖారి*ఛాపు

పల్లవి — వచ్చిననేమిరాకున్ననేమి*వనితరోనీవద్దికి
అనుపల్లవి— ముచ్చటదీరమామువ్వ*గోపాలయని*
మోవియానవిచ్చేవోచెలియ|| వచ్చిన
చేరదీసేవో*యిందురమ్మని*చెక్కునొక్కేవో
వారిజాక్షినీపై*వలచినవాడని
గారవించేవో*రమ్మనినన్ను*కరుణజూచేవో
నేరములెంచేవు*నెనరులేనిచోట||..................................వచ్చిన||
చిత్తమిచ్చేవో*దేవుడని*సేవచేసేవో
పుత్తడిబొమ్మనీ*పొందుగోరిననన్ను
పొత్తుజేరేవో*సురుని చేతి*సోరుదీచేవో
మత్తురాలవునీ*మాటనమ్మియుందు||....................................వచ్చిన
మనవివినేవో*బాగాలిచ్చి*మదుపోసంగేవో
మనుపటివలెన*న్నెనసినోరునిండ
ముద్దుపెట్టేవో*నామదిలోనిమోహమెంచేవో
ననుమువ్వగోపాల*నాదరించేవో||......................వచ్చిన||౧౮౦

పంతువరాళి * ఝంప

పల్లవి — వచ్చేననవో రానిననవో * వనిత నీవే తెలుసుకోవే

అనుపల్లవి— అచ్చట కంచివరదు * డాడినమాటలివిగో ॥ వచ్చే॥

మొకట నేబిలిచితే * ముదిత నీ వెవ్వర నేను
కలసినదాననటే * కన్నీ గుసంచెను
ముదమున నీవంపిన * ముద్దుటుంగరము నొసగితే
సదయుఁడం దుకు వద్రి * సకియ కేలనుంచెను॥ వచ్చే॥

తొలుత టెనుమాటలు * బెళిమిలాలన వగలు
వలపులు వకట్టణజాబు * వ్రాసినగని
పలుకరింది వాని * పాదముల చెంతనుంచగ
అలివేణి తాచదువుక * అనరుసునన నే॥ .... వచ్చే॥

ముద్దుమువ్వ గోపాలుడునన * మిగ్గజిని భ్రమయించి
అద్దము రేయినిన్న * సద్దు సేయక నేలి
దిద్దిన సైగ నే * తెలియ జేసినంతలో
ముద్దియ దయమలు వకుమని * ముమ్మాటికి నను నేను॥...... వచ్చే॥ ౧౮౧

కాంభోజి * త్రిపుట

పల్లవి—వదరకవో వేవాడేల వచ్చెని * వద్దురా వద్దనవే

అనుపల్లవి—అదియొక్కటయుగము వేతోజన్మ మిపుడు *
అత డెవ్వరో నే నెవ్వతో ఓ చెలియ॥ వదర॥

చిచ్చ విచ్చలు నేడే వచ్చెనిరే పైన * వచ్చేనను చునాదిలో
చిచ్చ గాబలు వేఁడిగట్టు గాప్పల చేత * నింతిరో పెదవు లెండె

హెచ్చైనవెన్నెలచిచ్చులరాత్రు లు*ఎన్నోగడచిలిచిక నేటిమాటలే
వదరక

వలపుకానిదేకడావచ్చుననుచుదెరు*వులుజూచివేసారితి
నెలలెంచియలసితినిలుపరాని ప్రేమ*నెమ్మదినడచకొంటి
కలకంఠశుకనాదములుమించుమధుమాస*ములుగడచితీ వట్టిముచ్చటలిక
వదరక [నేలే||

భామరోశకుసుములడిగితిమువ్వగో*పాలుడువచ్చుననుచు
కామించినాథులగలయుచెలులజూచి*కరగిచింతనొందితి
రామరామయీమేనితోనిక వాని * మోముజూడవలెనామొదటిపొందే
వదరక||౧౮౨|| [చాలు!

ఘంటా*ఆది

పల్లవి—వన్నెకాడింమరాగా నే*వద్ద నేరమ్మ
అనుపల్లవి—కన్నీరుచెలులకుపాన*కముగాబోలు||వన్నె

అందముతోమంచిమాట*లాడుచునుంటె
అంతెనావంటివార*లనియుంటినమ్మ
ఇందుముఖి ప్రాణేశు*నెడలుజేసినదనక
కందువతోనిందుకే*కంకణముగట్టెరే!!..............................వన్నె||
నెనరుతోనాయింట*నేయున్నాడనిపారెకు
మనసుపలగవలెనని*మందలింతురె
వనితవారిమాటలు*విన నైనమ్మతిజెల్ల
కనిసికలపిలేనిః యే*మనిబోధించిరో||..............................వన్నె||

పలుమాఱుమువ్వగో*పాలుని నేను

కలసితనజీవము*వలెనుంటినమ్మా

మెలతలందఱికి నా*మేలుకినులకు వెగటై

చలపట్టివారేమి*సాధించుకొనిరో||......................వన్నె||౧౮౩||

మధ్యమావతి*ఛాపు

పల్లవి—వలచినవాడ నేనీమీఁద చాల

అనుపల్లవి—కులుకులాడిమువ్వ*గోపాలుడ నే భామ|| వలచిన||

నిను బాసికంటికి నిదుర రాదు*నిమిషమైనగాని ప్రొద్దుబోదు

ఎనసినమరుబారికోర్వఁగ రాదు*యిక నాతమినిలుపవశము గాదు|| వలచి||

బాళి నెంతో తరుణి యీ వేళ*తాళలేను నాపైదయ దాచిన మేల

చాలనన్ను కరుణించి యేల*నేలుకొమ్మంటె నీ జాగు లేల|| .... వలచి||

ఏపట్లఁదెలియ లేక యిటువలె నీవు*పాపజాతిమరుని పాలు జేసేవు

కోపగించి నెనరు గొసరిన రావు * కొమ్మ మువ్వగోపాలుడని కౌఁగిలీవు ||

వలచిన||౧౮౪||

పున్నాగవరాళి*త్రిపుట

పల్లవి—వలపనేదెటువంటి*వస్తువో తెలియదే

అనుపల్లవి—తలిరుబోణి మువ్వగోపాలుని*

తచ్చనల కేలో నైతి నే తాళ జాల నేమి సేతునే*అమ్మయ్య||వలపనే||

కన్నవిన్న మేలు గా*దున్నచోట నుండనీదు


అన్నము హితవు గా*దగేమో ప్రొద్దుపోదు

కన్నెరో వలపునన్నింతగా జేసెనో లేదో * కటకట తాళ నావశమ * అమ్మ
వలపనె యయ్యా॥

రోయుపగలు నిద్దురలేక * రేట్టించి వానిపై ప్రేమ
వోయమ్మ మించెనే తమి * యోర్వ నావశము
మాయిగాడు మువ్వగోపాలుని * మచ్చికల కేలో నైతినె నె గాయకము తె
లియనైతిని * అమ్మయ్య॥ వలపనె॥

కలలో మెలుకువను వాని * కలువరమే గాని
చెలులతో మాటాడనా * చిత్తము రాదె
అలవాటు లేని మో * హముగాక నెలయ్య యొయ్యేమి సతునె * అమ్మ
వలపనె॥౧౮౫॥ [య్య।

పంతువరాళి * చాపు



పల్లవి — వలపుదాచ నేరనె యో భామ * వారిపీరివలెనె
అనుపల్లవి — తలపున తనమీది * బాసలిచ్చి చాల తరితీపు చేసెనాడె * ఓ భామ
వలపుదాచ

ఇదిగో వాడు వాకిట వచ్చెనని వింటె * ఎదురుగ నే బోదునె
పసరక చేలాగొసగి తోడి తెచ్చి * పానుపు పైనుంతునె
ముదమున వాని తొమ్మనగుబ్బ లానించి * ముద్దుబెట్టుకొందునె
ఆదనుగ సతి చేసి బాగాలిదిగో యని * యాకుమడుపులిత్తునె వో భామ।
వలపుదాచ

తిలకము యందము మీగ నాకొనగోట * దిద్దివేడుక జూతునె
బలిమి సుగంధము పన్నీట మర్దించి * బాగుగ నలదుము నె

సొలపున వానిపై పదము బాడి వీణ*సొలపుగ మీటుమనే
పలుమారు నామీద దయయుంచుమని వాని*పాదములొత్తుదునే ఓ భామ

వలపుదాచ

మోసబుచ్చి నన్ను మువ్వగోపాలుడు*మోము జూపకున్నాడే
వాసిదాననని తెలిసి తెలియలేక*యాసలూదగ జేసెనే
రోసము నిలువ దెటుల తాళుదునా*దోసకారిని గూడనే
మీసముగల మగవానివలెనే వచ్చి*మీసరమున నేలెనే ఓ భామ||వల||౧౮౬||

పున్నాగవరాళి*ఆది

పల్లవి — వాడిచ్చిన సొమ్ము*లేలవద్దంటి

అనుపల్లవి — నేడు యీమాటలు వింటే*నిను నవ్వరా చెలులు||వాడిచ్చి||

హితవు గూర్చి నీతో*యింత కోపము వద్దని
బతిమాలే సఖులు నీ*పాటిగార
అతివ వాని చేతు*లంటిన నీ గుబ్బలు
న్నతములై నీ రొమ్మున నను*న్నదియిందు కేలాగే||.............. వాడిచ్చిన||
నవనీతము వంటి మ*నసు రాయి జేసుక
ఎవరు దెల్పిన కన్ను*లెఱ్ఱ చేసేవు
అపుడె యిన్నాళ్లు వా*డానిన కెమ్మోవి
కువలయాక్షి యించేది* కొమవ గాదటవే||.......................వాడిచ్చిన||
కోరి నిన్నేలిన మువ్వ*గోపాలుడింత వచ్చి
నేరములు గాచి మ*న్నించుమనిన
ఆరుమాపె జేసేవు*ఆతడు సంతరించగా

మీరియున్నటిరియా * మే నేమి చేసేవే॥.................... వాడిచ్చిన॥౧౮౭

ఊసేని * త్రిపుట

పల్లవి — వానికి నే నేల వలచితినిటువంటి * వాడని తెలియకను

అనుపల్లవి — నే నేపురామాలినదాననై నంమకు *

పూనియెవ్వరినైనదూరుకొనగ నేలే॥...వానికి॥

అలరుశయ్యాపైపై * న్నెలబైటనుండగ

చలివెట్లనైగచే * సితివిరాయంటె

అలివేణియిట్లందు * వనిగదాయూగకే

అలదానిరమ్మంటి * నని బొంకులాడెనే॥.............................. వానికి॥

నెనరుతో వాయొద్ద * నేయుండి దానిర

మ్మనిముద్దులిడుకొంటి * వని నేనడిగితె

నినుజూచిచూచి నా * కనులిరులుగ్రమ్మియా

వనితనీవనియుంటి * నని బొంకెనమ్మ వానికి॥

కూరిమి మామువ్వ * గోపాల నెజూడ

పారసాక్షినియెట్లు * జేరితివంటె

వారిజముఖియీలాగు * జేరితినని తనివి

దీరపారెకురతుల * దేలించెనమ్మ॥.............................. వానికి॥౧౮౮॥

యదుకులకాంభోజి * త్రిపుట

పల్లవి — విందుబూచితిరిగి నే * తిల్లగో * విందుడింటువచ్చి నేమో

అనుపల్లవి — ఇందువదనయింటి * సుందర నెంతవింతగ॥విందు॥

కులుకుచున్నయాలు * కుచ్చిళ్లగిరిగి నె

కలకలమనుచు పై డి * కంటపలికీనె
మొలనున్న నెటికోక * ముడియిప్పుడువదలీనె
ఇలలోననీశకున * మెవరికయ్యానమ్మ||..............................విందు||

జక్కవగుబ్బలు * చాలయుప్పొంగీనె
చక్కెరవర్తికె వ్యా * సోకదరినె
మక్కసంధటిదండలు * మాటిమాటికిబిగిసేనె
పక్కనతోరణగొళ్ళి * పలుమాఋబలికీనె||.......................... విందు||

తలచినట్లనేడు * దైవముతోడయ్యానె
కలికెరోయిది * ముఖారియయ్యానె
ఎలమినీవాముభు * మిపుడిదిగోయకరినె
పలుమాట్లుముద్దుగో * పాలుడనినుగూడీనె||............... విందు! ౧౪౯||

ముఖారి * ఆది

పల్లవి — విడువిడుమమ్మయి దేటిసుద్ది
అనుపల్లవి — పడతింటికిపోలేదని * బాసచేయించుకోవలె||విడు||

కద్దుకద్దనిపించెదాక * కట్టినదేదానికోక
సుద్దులుబల్కియుండాక * సుదతింటికివచ్చేగాక||........................విడు

ఎదిరించితే కాదనేరు * పటికేయీయారుగూకు
పదిరేదికాదునాతీరు * అదిగోనె చెక్కటగోరు||........ .... విడు

ఘునునన్నేలినట్టిమేటి * ముద్దుగోపాలడెప్పాటి
దినదినమునాతోసాటి * పవిటలలో నేటిపోటి|| .... విడు||౧౫౦||

కాంభోజి* త్రిపుట

పల్లవి — విననైతివిగదా

అనుపల్లవి — వినికమావారుకా*దనరామువ్వగోపాల॥విన॥

చిన్ననాటినేస్తము*చేరిచితివిగదా

మన్నించుమనసిబతి*మాలితివిగదా

పన్నతశయననన్ను*బలిమిబట్టితివిగదా

తిన్నగానేనెంతో*తెలియజెప్పినగాని॥......విన॥

తగుఋలువిశ్వాసమా*తకులనెవుగదా

సొగదిప్రతముచెడిన*సుఖములేదాయగదా

ఎరిగిగెముఖలుచేక*నీయనుగదా

అరగడియమాత్రాన*కపుడెపన్నెగాని॥......విన॥

అలుకదీరి గూపెనీవు*గలుసుకొంటిరిగదా

కలకాలమీకిద్దలికి*గానిసైగిగదా

చలపటినీవునన్ను*చౌకచేసితివిగదా

పలుచనాయగదానా*బ్రతుకుమువ్వగోపాల॥......విన ౧౮౧॥

బేగడ* త్రిపుట

పల్లవి — వెతకితెరాపోయివేరువెల్లంకి

అనుపల్లవి — హితవైనచెలులిక*నెవరువద్దనులేరు॥వెతకి॥

ఒట్టుబెట్టినగాని*ఓరివిననైతివి

తిట్టినతిట్లు*దీవెనలంటివి

పట్టుకొంటివిరానన్ను*బలిమిగూడితివి

ముట్టునెలదప్పెను* మొగవాడూరనులేడు||........................ వెతక||
నిందకోడిగట్టితిని* విన్ననబసిలేదు
ఇందనీయదుపహా* డికనేమిసేతు
మందుమాకులడిగ రారా* మంత్రసానులవద్ద
సుందరవదనలుగూడి* గుసగుసలాడకమును పె||........................ వెతక||
ఊరికిపోయినమగడు* ఉట్టిపడ్డట్టువచ్చి
ఈరేయినను గూడె* నికదూరుబాసె
కోరినకోరికోలెల్ల* గొనసాగెమువ్వగోపాల
నీరూపమునేనేను* నీకేగందుమగవాని||........................ వెతక||౧౯౨||

ఆనందభైరవి* ఆది

(శ్రీ) పతిసుతుబారికి నే* నోపలేకనిను వేడితే
గోపాలమువ్వగోపాల
పసొమ్ముదానింటిలోనే* కాపైయుండినీసరసస
ల్లాపాలమువ్వగోపాల
పైపూతమాటలనేర్పు* జూపుదానిరతిపైనింత
తీపేలమువ్వగోపాల
చూపులనవ్వులదేరిచూడనినాతోలేనిక
లాపాలమువ్వగోపాల
నాపాందెల్లదానికిచ్చి* యేపాందులేకయుసురనుసే
నాపాలమువ్వగోపాల||..............................

సౌరాష్ట్రము * ఆది

పల్లవి — సవతిగాడి నెలపూటలాయరా * చాల తామస మేలరా

అనుపల్లవి — సమయము రాముద్వ గోపాల *

సామి యేమో యనియుండేవు॥ సమ॥

అడుగడుగుకు నిన్ను గనుగొనవలెనని * వడిగా కన్నులు బారిరా
నడివీధిలో నిను జూచిన నావల * యడుగుంచ మదితోచదురా
విడెమీయగ నీ చేసోకిన నా * యొడలెల్ల జల్లుజల్లనురా
కడువేడుకతో బలు * కలసిముచ్చటైతిరా॥..........................సమ॥
గుబ్బచనువ ట్రువై కీకరించెరా * కొనగోరులుంచి మనసిరా
గొబ్బున నిను గౌగిలించవలెనని * కోరిక లెన్నో యన్నవిరా
నిబ్బరమగు నీ మోవి తేనెలకు * నిను జూడ నోరూరెనురా
దబ్బరలాడ నేరను రా అల * తా వెల్లద మిదడి సెగదరా॥.................సమ॥
నిన్నటినుంచి విరహము మించి * నిదురకంటికి రాదురా
అన్నము నోటికి నింపుగా మర * ఆ పని పై భ్రమ జెందనురా
కన్నెప్రాయమున నొక నాడైనను * గలసితి వపుడేమి తెలియదురా.
నిన్నెడబాసియున్నియు రోసి * నిమిషము ప్రొద్దుబోదురా॥...సమ॥౧౯౮॥

బేగడ * త్రిపుట

పల్లవి — సరసముగాదిక * సకియా

అనుపల్లవి — సరసముగాదిక సకియరో కరిగిరి *

వరదుడు నా గుణ మెరుగక నడిచెను॥ సరసము॥

పదరి వాడెంత సన్ని * పదరి ... సౌ ... తె

ఐమురలేపవద్దని* నెలతనీవనుమీ

కదసి మెల్లననిచ్చ* కములకు వాడు నా

పదములొత్తవచ్చితే* బట్టనీయకుమీ॥................................ సరసము॥

అతివవినవే నాలు* గైదుదినములదాక

బతిమాలించక గాని* భయము రాదమ్మ

అతితమిగౌగిట* నదముకొని కెమ్మోవి


యతడానవచ్చితే* అంటవద్దనుమీ ॥................................సరసము॥

పరగమువ్వగో* పాలుడైనకంచి

వరదుడు ననుగూడి* వదలకనుండి

నాగరిమోమెన్నిక లేక* గరివించిపొరిగింటి

హరిణాక్షినడిగించె* సదివింటినమ్మ॥.........................సరసము॥౧౯౫॥



తోడి* ఆది

పల్లవి — సరసిజాక్షినీజన్మము* సఫలమాయెను

అనుపల్లవి — పరమాత్ముడైన మువ్వగోపాలుని హస్తము సోకినంత నె॥స

నమ్మికలిచ్చినీవు నన్నెంతకైనను* అమ్మకొమ్మనగ

నమ్మతిగముద్దుముద్దుగనిన్ను* రెమ్మనసుంచగ

నెమ్మితో రాతిరిపగలు వాడు* నీవద్దయుండగ

కొమ్మరోకోపము వచ్చినంతనె* కొట్టరాదట నేవో చెలియకో॥ ...సరసి॥

నలినాక్షినీవెంతకసరుకొన్న* నవ్వు చేసుకోగా

చెలువము గానీకుదగిన సొమ్ములు* సింగారించగా

వెలదినీకురులు దువ్వి* విరులుమరుముగా

అలుకవచ్చినచేతన*న్నదలించరాదటవే*వో చెలియరో॥ ...... సరసి ॥

సారెకునీకుదృష్టిదాకీనని*చాటుననుంచగ

చేరిమువ్వగోపాలుడునీకు*సేవసేయగా

కోరినయప్పుడెనిన్నుగూడి*కూరిమికోసరగ

శ్రీరామరామనిన్నువాడు*చెనకరాదటవేవో చెలియరో॥సరసి॥౧౯౬॥

ముఖారి*ఆది

పల్లవి — సామికిసరియెవ్వరే*నాచక్కని

అనుపల్లవి — భామరో తిరువళ్లూరివీరరాఘవ॥ సామికి॥

నెలతరోమొప్పునైన*నేనెచెక్కనిజేరి

కలగిమెలుకలేకయే*చెలియజేరెనంటె

తెలుసుకొన్ననుగాని*యలగిమాగుబలుకక

చలియించకనిందుకుండ*వలెనుండునమ్మ॥........................ సామికి॥

కదసినేనేనాగమోవి*గంటిచేసినప్పుడున

ముకరియాలాగుననే*వడతిడుంచెనందునే

అదరినగోపగించిన*అలసినసొలసిన

మదిరాక్షినాదిత్తమున*నమ్మితిబలుచుమునమ్మ॥.....................సామికి॥

భామరోమామువ్వగో*పాలుడావీరరాఘవుడు

కామకేళిహాయియలుగ*గలసియుండగ

ఏమగుపవర్ణనైన*యీలాగుండువోయంటె

ఈమాటెట్లంటివని*యెంతోయుస్సురనేనమ్మ॥.......... సామికి॥౧౯౭॥

కాంభోజి * త్రిపుట

ప॥సుదినమాయనేయీ ప్రొద్దుసుదినమాయనే * యీ * నుదవావతారుని
సేవమనకుగలిగెనే

ప్రొద్దుననిలువుటద్దముబోడగన్నఫలము * ఈ * ముద్దుమోముజూడ
గలిగెముద్దులగుమ్మ

ఈ ప్రొద్దుపూర్ణకుంభమెదురైనఫలము * ఈ * భూపాలకుంజరునినేబో
డగంటినమ్మ

ద్విజరాజులసేవించిన * దివ్యశకునము * ఈ * విజయరాఘవశౌరిని
విడిదిలోగంటి॥౧౯౮॥

ఆనందభైరవి * ఆది

పల్లవి — హితవుగాదేమోనీకెన్నడైనమాయింటికి *
బతిమాలినరావుగోపాల

అనుపల్లవి — సతమైతివనియీూడు * సరసిజాక్షులలోన
ప్రతిలేదనియింటి * గోపాల హిత

నీవెల్లజాణవైతివో * నీపై మురలుకొన్నదాని
భావముదెలియలేవు * గోపాల

నావెంటబడినట్లు * నీవెంటబడకున్న
భావజునికేమాయ * గోపాల॥...హిత॥

ఏపట్లదయజూడవునీ * వెవ్వరనవేనేమి
పాపముజేసితినో * గోపాల

ఈపుట్టువుబుట్టించి * యింతనన్నలయింపు

పాపవుపిధి నేమందును*గోపాల||.................................. హిత||
కలసినిన్ను చౌరీతి*గతుల దేలించినను
భళియననోరురాదా *గోపాల
నలచినావలెనున్న *వనిత లెందఱో నీకు
బలవంతమాయెన్వ గోపాలా||................................హితవు ||౧౯౯||

పున్నాగవరాళి*త్రిపుట

పల్లవి — అయ్యయో నావంటి త్రొయ్యాలి నే చేది*అయ్యాలూ తగునటరా
అనుపల్లవి — నెయ్యముతోనిన్ను *నెఱనమ్మలేదా
గయ్యాళిబోధన*కాదనరాదా|| అయ్యయో||
ఇచ్చిననమ్మిక*లేమాయెనలనాటి
మచ్చికలన్నియు*మఱచితివో
ముచ్చుమందులమారి*ముదితననవలెగాని
యచ్చోటనిన్నన*నగునా నాసామి||.............................. అయ్యయో||
కలనైననీమాట*కాదనలేక
చెలిమికే హితముగా*మెలగుచును
వలచినట్టినన్ను*పద్దికరిమ్మని
పలుకరించవు నీకు*పగదాననటర||............................ అయ్యయో||
మాలిమిమునున*న్నేలినముద్దుగో
పాలయాచలమేల*లాలించగా
లీలజాలవిరహ*తాపమగ్గలమాయ
జాలిబెట్టకు మీకు*సరసుడరారా||..............................అయ్యయో||౨౦౦

పురుషవిరహము

ఘంటారవము - రూపకము

పల్లవి — అలగివేలయింత వచ్చితి*నయ్యయ్యో యింక నేనేమి సేయుదు

అనుపల్లవి—చిలుకలకొలికి యింతలో నెంత*చిన్నబోయెనో||........అలగి||

జలజాక్షి నాయురమున నేకాని*శయ్యపై నెన్నడు పవ్వళించదు

అలరు నా మోవి పానకమే గాని*యన్నము ముట్టదు

చెలియ నా పాదములకే గాని*చేయెత్తి దేవరకైన మ్రొక్కదు

ఎలనాగ విరహవేదన చేత*నెంత నొగిలెనో||...................... అలగి||

కలికి నన్నే కాని మొగులఁగల్లైన*గన్నులఁ జూడనొల్లదు

ఎలమి నన్నే కాని మనసున*నేమి యుదలఁచదు

పలుమారు నాతో నే కాని ప్రాణ*పదమైన చెలులతో ముచ్చటలాడదు.

కలకంఠి నను బాసినందువలన నెంత*కన్నీరు నించెనో||........... అలగి||

కూరిమి నా సామి యనుగాని మామువ్వ* గోపాలుడని పేర బిలువ దెన్నడు

ఆరూఢ రతికేళి తానే కాని*న్నలయనీయదు

వారిజముఖి నేనలిగితే తానే*వచ్చి వేడుఁగాని మొగులనంపదు

పరితాపమేనో యెటువలె నున్నదో*యెంత బడలెనో||...... అలగి||౨౦౧||

నాథనామక్రియ* త్రిపుట

పల్లవి — ఇంతహోయావింత

అనుపల్లవి — కంతుజనక నా రెండు* కన్నులాననీతో సొంతు || ఇంత ||

ఆనవాలుజూంటితే నె*లారగించినివో యెడ

ఆననీయ గాఢటానా*సంకసునాను

బూనినీ చెక్కిలి*పుక్కిటాకులందియంది
యానగానానగాతీయ*నై యున్నదిరా గోపాల|| .... ఇంత||

కలపము పన్నీరుజాతి*కదంబము నైనిండ
నలమకొన్నావు గాబోలు*నందముగాను
కులుకు గుబ్బలను రెండు*గుమ్మి కౌగిలీయబోవ
జలువవాసనలు వెద*చల్లీరాముద్వ గోపాల||........................ఇంత||

ఎన్నిమందులిడితివో*యెంతనుచువిన్నవింతు
జిన్నదానినీమాయల*జిక్కితిలేరా
నిన్నుజూడజూడగ*నేడునాతమిమింఢి
తీన్నగానెందైనతనివి*దీరదముద్వగోపాల||............*ఇంత||౨౦౨||

తోడి*జంపె

పల్లవి||ఇందుకేపగజేసెనా*కమలజుండు*యికనైనలెస్స్రవా సునె||
అనుపల్లవి—అందుకందుకు చెలులు*నవ్వరికతోనున్నారు*
చందమామచల్లనుండెనా*దైవమా||......... ఇందు||

బలిమితో నేనుంటినా*భాగ్యములు*తెలియలేక పొమ్మంటినా
కలకంఠిరోవినవే*కంటికలలోదాని*చెలువుండేల చేరకున్నాడో*దైవమా
పగవారితోంగూడెనా*సామిమనసు*పాలుబోయినీల్లాయెనా [ఇం||
చిగురుబోణిరోవినవే*చిన్ననాడిచ్చినబాస*పగలెల్లవాడాయెనా*దైవమా
మ్రొక్కుమంటె మ్రొక్కనైతినా*నేనిటుల*మోముజిన్నజేసుకొంటినా||
చక్కగకెమ్మోవిచ్చి*చాలదయతో రాగ*దక్షనిముద్వగోపాలుండు-నేడు
ఇం||౨౦౩||

మోహన*చాపు

పల్లవి— ఇద్దరికిసరివలపులాయె* నెవరికైనవశమా

అనుపల్లవి— ముద్దుపిల్లగోవిందునికి* మోహనాంగికి॥ఇద్దరికి॥

విభుడుపాంచాలవిభుడు* వెలదిపద్మినివంశజాతి

యుభయవాదులమనసులుసుమత* లుచిదలారతెలిసితెలియలేమ ॥ఇ॥

కంతిరావింటిగాపీరియూపము*కంటెగంటనుగన్నవారలు

ఒంటియొంటములుచేసియెడసేయ*నో భామినీనీచేతనాచేతనా॥ ఇ॥

నాలుగుజాతులవేళలుదెలిసి*నాతివిభుడుకలసిమెలసి।

తేలించమాముద్దుగోపాలుడె*పిల్లగోవిందరాయుడైనాడె॥ ఇ॥౨౦౪॥

భైరవి*అట

పల్లవి—ఇటువంటివాడురా నేలె*యీలాగైతే* యేటివేడుకతనమె ॥

అ॥విటరాయుడచ్యుత*విజయరాఘవుడెంతో * వెఱచునమ్మా దానికిఓ [చెలియ॥ఇ॥

అలివేణిరాగాజూచి*చిలుక*యన్యావచ్చినాడంటెవందు॥

కలికిదినాయిల్లుయాయింతిసొరుగని*చిలుకనుకండింతు వా

యిలలోనయిటువంటి*మగవారివరస*లెందైనగనుగొంటిరా* ఓచెలి [యా॥ఇ॥

ఈగాతిరిమాయింటి*పావురము*హెచ్చుతమిగలిగినదీ

సారివావుపగతి*సల్పితేపలుక*పూరకుండునటవె

యాంతికూజిత*మాటేమివినేనంట* యలికినేనేమిసేతునే* మోచెలి

కలికికోవిజయరా*ఘవుడుతానునేను*గంతుకేళిగూడగ [యా। ఇ।

పలుమారుగిలుకల*కోళ్లపట్టెనుంచముఘులుఘలుమంటెను [యా॥ఇ।

మెలతరో యాసద్దు*నాపెవినేనంటె* మోం నేసము―

శంకరాభరణము * చాపు

పల్లవి — ఎవ్వడే యెవ్వడే * యో భామ

అనుపల్లవి—ఎవ్వడె నేను * బవ్వళించిన వేళ *

బువ్వ బాణము వేసి * రవ్వ జేసిపోయె॥ఎవ్వడే॥

గరిత వానికి నేను సతమా * నన్ను * గద్దించి పలుక నుచితమా * నా *

పురుషుడూర లేని * ప్రొద్దు మాపటి వేళ • సుద్దులం దేలించి • ముద్దు బెట్టిపోయె॥

పట్టపగలు వాడు వచ్చి * బలు * దిట్టగ నాయిల్లు జొచ్చి * వా * [ఎ॥

డట్టె నన్ను బెట్ట * బట్టి కౌగిలించి * గట్టిగ నా మోవి * గంటు జేసిపోయె॥ ఎ॥

పేదసాదలకిది యూరా రా * యిందు * చిన్న పెద్దలెవరు లేరా * యీ *

వీధి వారలెల్ల * వింత జూడ నెగాని * దాదు పెర్యాదీ * ధరణిలో లేదాయె। ఎ॥

వెన్న దిన్న చిన్నతనమా * యల్లి * వ్రేతల గూడిన గుణమా * నన్ను *

గొన్న గనక నీవలె * గొంగు బట్టి తీసి * రవ్వ కునను బిలిచి * రాపు జేసిపోయె॥ఎ॥

నీల మేఘ శ్యాముండు * మంచి * మేలు పీతాంబర ధరుడు * వాడు *

లీలం బదియారు * వేల గోప స్త్రీల * నేలిన మువ్వగో * పాలుండని పోయె॥

[ఎవ్వడే॥౨౦౬॥

కాంభోజి * ఆది

✓ పల్లవి—ఎవ్వగని జూచి నాడె * యింత తిరోనన్ను

అనుపల్లవి— జవ్వని మువ్వగోపాల * సామి నా మర్మము తెలియక॥ఎవ్వగని॥

మానగలేని * మనసు భ్రమలే । కానగలేని * కపటపు బాలా।

తా నేయింటికి * దాగగ నేలా । పనుగ నెక్కి—దిద్ది * నిక మూరగ నేలా॥ ఎవ్వ॥

కదసి దిగులుతో * గతిగూడతమి । సగము దమ్మై యున్న * సామియితడేమి।

తుదమొదలైననేమి*దొడ్డకొంచమైననేమి । చదువకవేయింటిపై*జ
।వ్వాజమాకేమి ॥ఎవ్వరని॥

పరిపరివిధములబడతెపై నేమందు । సరసవిరసమైతే* సామి నేమందు।
మరుకేళిక్రొత్తలాయె*మామువ్వగోపాలుసొందు।యిరిగెదిమీబిరుదె*
యపుడెకూడియుందు॥ఎవ్వరిని॥౧౦౭॥

కల్యాణి*త్రిపుట

పల్లవి—పలాదయ నేలరా* నేనీకుబగదానా॥

అనుపల్లవి — చాలావలచినానురా * గోపాల॥ప॥

చనువీయవు నామీఁదనీకింత*చలమేలరా
ననువంటిదినీకువింత*గోపాల॥................................. పలా॥
తరితీపేల జేసేవు*తెగవాయింటికిరావు
కరుణతోననుజూడవు*గోపాల॥................................. పలా॥
శ్రీనిధిమువ్వగోపాల*చెలులలోననుజాల
లాలించిమేలితివీలీల*గోపాల॥........................... పలా॥౧౦౮॥

ఎదుకులకాంబోజి రాగము*అటతాళము

పల్లవి—పలము న్నవ్వగోపాల*యీచలమేలరా ॥

విరహాము నేదాళరా*మదనునికిపుడే వేళరా*దిన్నెడబాయజాలరా॥ప॥
నెనరుననినుఘన-మనినమ్మితి-నన్నేమేరా-మొక్కేదనీ-చనువీరా-కౌగి
లించవ-ద్దనమేరా-కోపమేలగ్రా-క్కునరారా॥ ప॥
అందునిందున-న్నందగ తైనుగా-డందురా-ఆచెలిమాటలు-విందురా-యి
వ్వాడనీమన- సం...

బలుచెలిమిచేసిన-గలసితినంటే-పలుకావు-మునుపటివలె నే-యలుకవు- క
సూరినాపై-జిలుకవు-మాటలకైన-నలుకవు॥ యేలమువ్వగో॥ ౨౦౯॥

కల్యాణి * జంపె

పల్లవి—ఓయమ్మ మీ రెంత * యోర్వజాలరమ్మ

అనుపల్లవి—సోయగమునదుపాకిక్రు * ష్ణుడు నేనుగూడియుంటే॥ ఓయమ్మ॥

పంటికొద్దినా మోవి * పైవిభుడునొక్కగ
గంటిజూచినవ్వే * నాకలికి
జంటబాయకనాతో ము * చ్చటలాడవద్దని
కొంటెతనమునగనరు * కొనియెనాపసరువ॥ .... ఓయమ్మ॥

బత్తివానిమోవి నా మోవి * పైనుంచగాజూచి
నత్తిగాదనియె * నాతరుణి
హత్తిమోవితోమడుపు * లందీయవేఱగంది
యిత్తరియివిగాకదయలని * యెనాయింతి॥ ఓయ॥

పన్నెమీవిభుడునా * పద్దికిరాగానె మ్రొక్కితే
ఎన్ని పేర్చేననియె * నాభామ
నన్నుగూడితుపాకిక్రుష్ణ * నగనాథుడాదరించితే
తన్నదిట్టుకొనియెనా * తామరసనేత్రి॥ ఓయమ్మ॥ ౨౧౦॥

ముఖారి * చాపు

పల్లవి — కావలెనమ్మ వానికల్ల * కంబుకంఠి॥ కా॥

అనుపల్లవి— ఈ వేళమువ్వగోపాలుడో * నాపద్దజేసినవింతలకే॥ కా॥

ముందుముందుమారడిమాయజలి * మెంమబొగడజేసిగసు

అందుబోవద్దని నే*నంటి చేబట్టుక
సందెజాము వేళబోయి*సరగ దానిల్లుజొచ్చితే
ఇందేలవచ్చితివంటది*యెన్నైన బాసలిచ్చినదట|| కావలె||
మగువ నేటికిటువంటి వానికి*దగునే కొమ్మ
పగలు రేయిమనుపువద్ద*బాయక దానితో నె
నగవులెక్కడ నయములెక్కడ*నన్నాడుకో నేదెక్కడ
ఇగురుబోణి నామదిలో*నీసుబుదీగ నేసినది|| కా||
మొన్నటి నేగము లెంచక నేను*మొదలమువ్వ గోపాలదేవుని
ఎన్నిక జేసి నామదిలో*నే ప్రాప్తుబాయక
జెన్ను గరతులగలసి మెలసి*చిత్తము రాను సేవజేసి
కన్నెరో నేమించుకొన్న దెంచక *గ్రక్కున దానింటికేగనతడువ|| కా||

ఎమకులకాంభోజి * అట [౨౧౧

పల్లవి—కోపము రాదా యెవ్వరికైన

అ||బాపురే మువ్వగో*పాలుని చెలి కాడు*చేపట్టిన మొదలు* చెప్పండి
లింగ* దాపెయింటిలోద*న్నాడుకొన్నదివింటె|| కో||
నాటి నాటికి వాడు*నావద్దికి వచ్చి
వాటముగామూగ*వానివలె నె నాతో
మాటలాడక యల్లా*మగువయింటిలో నైతె
వ్రేటుగజ్జె లేతంబూర*మీటివింతపదాలె యది గాక
మీటుజాతులెల్లా*మెలతయింటిలో నైతె||

సరసిజాక్షి నీకో—

నెఱయసొగసుగాఁ*డింతయినలేక

వంసకువాడిందు*వచ్చియుండుబోతే

బుసుసుసుమాలె*బోడితలకుబొండుమల్లెలె * || కో ||

విరులుపరాలెయిదిగాక *సరిగదుప్పటివల్లెవాటుతోబోతే

చెఱువుఁడుచక్కఁని*చెవ్వందిలింగడు

అలుక జేసిముగి*వానివలెను నాతో

గలసియుప్పుడల్ల*కలికియింటికిబోతే

గళిరివములెపావురంపలు*కులెయదియునుగాక

అలివేణి వేణిదాని*కళుకువాడ్డైయాంటె|| కో|| ౨౧౩||

కాంభోజి*ఆది

పల్లవి — గిలిగింతలయ్యీర నాసామిచ*క్కిలిగింతలయ్యీర

అనుపల్లవి — గిలిగింతలయ్యీర*కలికివిజయరాఘవ

మొలకచన్నునీపంటి మొనను నొక్కఁకుమన్నా|| గి||

కురులుహుడనివిరుత*పరువాననన్నునీ

వరులుమరులు జేసి*నన్నులయించుచు

విరువాజశయ్యపె*మదనవిమంత్రములచే

బరిపరివగవింత*పలుకునా చెవిసోకె|| .... గి||

పలుప నేంది లేత*వయసుననన్నునీ

పలుకుల నేసొక్కఁ*జల్లికళ రేచుచు

మొలనూలుగూసిపోక *ముడిలోపలచేయి వేసి

అక్కర తెలియని*యరపిరి ప్రాయాన
దక్కనదయవానివలె*దప్పు మ్రొక్కులు మ్రొక్కుచు
బక్కలోనే పవళించి*బాసలెన్నైన జేసి
అక్కున జేర్చిలోతోడ*యంమనొకేరావు॥........................౪॥-౨౧౩॥

ముఖారి రాగం*ఆది

పల్లవి— తనచిత్తము వచ్చినటుల*దయసేయగనవే ।

అనుపల్లవి— వనజాక్షి గోమాముద్దుగో*పాలుడైన నా సామిని॥తనచి_త్త॥

చెలిని వేడుకున్నాడట*చెయెత్తి మ్రొక్కినాడట
అలివేణితో నన్నేమో*అనుకున్నాడట
నలినాక్షికి గుడివాకిట*నమ్మికలిచ్చినాడట
జలజగంధివిభుడెందైనా లె*స్సెన్నియ్యండి తెచ్చాలునే॥ తనచి_త్త॥
తొడరియారానికుజూచితె*దోషమువచ్చునెనట
పడతివద్దమీసము దువ్వి*పదుగుకొనెనట
తడయక నా పేరుజెప్ప*పుడకభ్రమించివెచెనట
అమగులో వేయిగుణములయితె*అతనిదిక్కెవరితరమె॥ తనచి_త్త॥
మోహానాంగుడు నన్నదొలుత*మోసపోయిచూడెనట
ఆహరిసాక్షిగయికన*న్నంటుకోడట
సాహసురాలననినిందు*సభలో వాడుకొన్నాడట
స్నేహమునాటియుండితె*చెలువునికెదయవచ్చిన॥ తనచిత్తము॥ -౨౧౪॥

ఆహిరి రాగం*ఆది తాళం

పలవి— సాళగానమా ...

అనుపల్లవి—తాళగామగదమ్మ*తరుణినాసామినిబాసి|| తాళ||

వన్నెవిగురుపగడము*వంటివానిపాదములెన్నడు
కన్నులనొత్తుకొందునో*కలికిరోయిపుడు|| తాళ||
మురువైనవానిముద్దు*మోముకన్నులజూడక
పరితాపమెట్లదీరునె*మరుబారిచేతను|| తాళ||
అణివెరోమువ్వగోపాలు*డైనశ్వేతవరాహుడు
రతికేళిగూడుటెప్పుడో*గతమింటివలెనె|| తాళ|| ౨౧౫||

హుశేనిరాగము*అటతాళం

పల్లవి—తెలిసెనెవగుకానిజాడలు*తేటతెల్లమిగను

అ|| వలదునిలుపుమీమాటలకేమి*వచ్చెమువ్వగోపాల*నాసామి|| తెలిసె||

మనసుకలిగితెదిననొకసారి*మాయింటికిరావాయొకసారియెంతో
చనువుమీరగౌగలించినుద్దిడె* సరసమించుకోవా
తనివిదీరలాలించికర్పూర*తావిమడుపులీవా
తనువునీదనినమ్మికజేసిన*తప్పునలేకానికొంచకాడవా|| తెలిసె||
ఊరిదాకపోయివచ్చెనని*యూరికెయరలేదాయి
దారుదినములందుండిమోమొక*సారిచూడరాదా
వారిజాక్షిహితవై తెనేమి*పేరుతలచనీదాక
న్నీకునుందినయనురువకునున్నది*నీతోనెకాదాసరియాద || తెలిసె||
గూడియుండబెదానను*గూడికూరిమితోనీవ్వా*యిపు
డాడకాడయెమేమొకలచుక*యంతరంగమీవు
జోడుబాయనేరనిబతిమాలినె* నేడవలదనేనువా

యీపదము వారికసక్యమునేయుట*యింత చేసినావుమంచివాడవు॥ తెలి॥

బిలహరి*ఆది

పల్లవి— తొయ్యలినావిభుడెవ్వతెనైనా*దోడిదెమ్మనువా

అ— వెయ్యైననాముద్దుగోపాలరాయడీ * వెలదులకుజిక్కినా ॥ తొ॥

కొలువుననున్నయప్పుడొక్కతె*గుబ్బలుగానరాబయ్యెదదొలగించి

యెలమితనదేవునికన్నులజూడరా*నీయరాదేమొయెంచి

వెలదులుసముఖాననున్నవారిని*వినగనొత్తిముందర

నిలచితళుకుజూపులజూచి తేతను*నిలునరమెంచక॥.................. తొ॥

శ్రీవితోజెలునరాయుడై యున్న *యావేళ దెలిసిముందునిలిచి

సేవకువచ్చి చేయెత్తి మ్రొక్కి*దిత్తానభయము లేక

నోవిన్పైనంతము లుంచినవారిని*ముక్కునవేలుంచిబొమలునిగుడించి

కావరముననడవంగితెమ*క్రమమువిచారించక॥......................తొ॥

నుందివారివలెనేతన*మాటలకులోనౌనంట

చంచలాక్షులుగుంపులుగూడుక*పరిసములాడుకొంట

పంచబాణునికేళినమ్ముముప్వగో*పాలునిగాడియుండి

మంచముకుబెట్టినవగలింతేతము*మనసునమ్మెంచక॥......... తొ॥౨౧౮।

గౌరి*ఆది

✓ పల్లవి— నేరమాకొమ్మా వాడెందుకే*చేరరాడమ్మ

అ— వారిజముఖియిటు*వలెననుభవములు•ధారుణీపతి•పిలచినయప్పుడే॥

మాలిమియనుతని•లాలనచేరతి*వేళలోనడిచిన*వింతలుతలచుక ॥నే॥

వాలోనేనే*నవ్వుచునుండగ*వేళజెలిసినిన్న*వించనైతినట ॥నే॥

• చెలువా—

తలచుక సిగ్గున * తలవంచుక తా * బిలిచియడిగితే * పలుకనై తినట || నే ||

మనసుకరుగనా * మర్మములంటుచు * పెనగొని తమకంబు * నను గలయగ

గినసితు పాకుల * కృష్ణునితో నే * దనివి దీరలే * దనిపలికితినట || నే || ౨౧౭ ||

వరాళి * అటతాళం

పల్లవి— ప్రొద్దుపోదు నిదుర రాదు * పొలతి నేడ బాసినది మొదలు

అనుపల్లవి— తద్దయు బాపజాతి * దైవము పగసాధించెనమ్మ || ప్రొద్దు ||

అనలుకొని లూరినట్లు * మనసు * మనసు నెనసి చాల

పెనుసుకొన్న చెలిమన్ననలుం * దినదినమును తిసేయక ||................. ప్రొ ||

అరువు మరువు గలిగిన * చిత్తరవు * వెరవు ప్రతిమవలెను

ఉరవిరవయియున్న చెలిని * మరువ వెరవు గానని కట ||.................. ప్రొ ||

పలుకుపలుకులను దేనె * లొలుకు * పలుకనట్టి చెలువ

ఉలసిపాలసి ముద్దుగోపాలుని * కలియగను నా చెలిని బాసి || ప్రొ || ౨౧౮ ||

గౌళిపంతు రాగం * ఆది

పల్లవి— మరచి వాడటయే మె * మగువా వో

అనుపల్లవి— అరిమరిగలవాని * అడుగరాదటె యిపుడు || మ ||

నీళ్లకు నే బోయిన దెగురుతు * నీరటిరేవున నిలచిన దెగురుతు

గోళ్లను మీటిన దెగురుతు * నన్ను * గులుకుగుబ్బలు జూపుమని తా * గులికిన దెగురుతు ||.................. మ ||

వెలది వేడుకొన్న దెగురుతు * వేడుకతో జేతి ముద్దు విసరిన దెగురుతు

తలయూచిన విన్నప దెగురుతు * పాసి * తాళజాల నేనని తానన్న దెగురుతు ||............... మ ||

పలు గాట్లు మోపి పైనుండిన దెగురుతు * అలుముక ముద్దుగోపాలుని దెగురుతు

నమ్మి [illegible] సుకగురుతు * సంపుకొనినదురు [illegible]

సరిపిపదెగురుతు॥............ వా॥ ౧౨౦

నీలాంబరి * జంపె

పల్లవి—మాటలచేతదరిసనా * బోటి

అనుపల్లవి—పాటిమాయెన్నగో * పాలుడెక్కడనోటి॥ మా॥

చ॥ [illegible] విభుడు * గదిసి నాకు

[illegible] ముకొని మోవి [illegible] * విడిచి నా

[illegible] రదీసి [illegible] * [illegible] దిసి నా

[illegible]॥.............................. మా॥

[illegible] * [illegible]

[illegible] వెడిచి [illegible] * [illegible]

[illegible] వేయుకున్న * [illegible]

[illegible] * [illegible] ॥.............................. మా॥

[illegible] * [illegible]

[illegible] * [illegible]

[illegible] * నాలుగు [illegible]

[illegible] * [illegible] ॥.............................. మా॥ ౧౨౧॥

భైరవి రాగము * ఆది

పల్లవి—మానినిరో చేరరమ్మా [illegible] * మా [illegible]

అనుపల్లవి—ఘనదాన శ్రీ యన [illegible] *

ఘనము [illegible] * [illegible] మా॥

[illegible] *

చిన్నలు వేరయిబిరునవ్వు వ్వనవ్వని * చిత్త మేటిచిత్త మే
వన్నె జాంగిరోకనూ సైగ సేయనియట్టి * సరస మేటిసరస మే
వన్నెకాని వర్ణింపగలేనట్టి * పదము లేటిపదము లే॥ యో చెలియారో॥ మా
విరహాన్ని పైపోలి వేగింపలేనట్టి * విరహమేటి విరహమే
కరికుంభములబోలుకుచములసైగేని * కరము లేటికరము లే
తిరితీపుతో జాలతమక మెచ్చనియట్టి * తనువు లేటితనువు లే [రో॥ మా
విరిగొన్న విధమునసధర మానని యట్టి * పెదవు లేటి పెదవు లే॥ యో చెలియా
నీవే నా ప్రాణనాయకీ యగియెంచని * వెనరు లేటివెనరు లే
చవుసీతి బంధమువిధము తెలియనట్టి * చమవు లేటిచమవు లే
కవులకు బహుమానమియ్యగ లేనట్టి * కలిమి లేటి కలిమి లే
యవుననిముద్దుగోపాలుడు మెచ్చని * యందమేటియందమే॥
యో చెలియారో॥ మా ॥

కాంభోది * ఆది

పల్లవి — రారామాయింటికి * రాత్రిరమ్మ *
మారామారమ్మన్నదిరా॥ రా

అనుపల్లవి — రారామారమణిపేరు * రాయబాగములంపె *
లేరా నినుగోరి మరు * లూరియున్నాదిరా॥ ...... రా

తరుకుజాపులగిరిమొలగా రా[illegible]కె. నలపోసిచూడగదగియున్నా రా
చిలికిని పైమాను * యలుక రా[illegible] * న్ను అబాది తెకరు నలోలుకు
[illegible]రా॥ రా ॥
మందగమనను పేరు. తెంకెరో నేలత. అందమునా చిపై కొంచపురా
చందమామాదికి * సుంది రా[illegible] * సుంది రాంగిసి కెదురే * జా
[illegible]

సీ. త్రయపదంబులు,

నావిగ్గులు*బలిమియున్నదిరా* శ్రీ లోలాడి కెప్పూలావహాలె
[గొన్నదిరా॥ రా॥

దానితోడల* మేలరాముష్మగో* పాలాసుంతడ* వేలజేసేపురా॥
రారామాయింటికి ॥౨౨౩॥

ఆనందభైరవి రాగం*ఆది

పల్లవి— రేపూవత్తువుగానిపోరా* నేటికి తాళీ* రేపువత్తువుగానిపోరా॥

అనుపల్లవి — రేపువత్తువుగాని*గోపాలనా నాహి*నాపైని [illegible]*
రావు సేపుల మేలు .... రే॥

నాటిరిపగ లొక్క నీరూ*నన్నూ*రెమ్మ [illegible] వాయి [illegible] వారు
నాలుదిప్పు [illegible]* మొవ్వాన చ్చి [illegible] నాసి
నా తెరాతడు హారము*వద్దూ నేటికి తాళీ .... రే॥

నాగువాడై ననుగూడి*నవి*నాగు కేళికి లసి మెచ్చివి
మరియాగిలిగిన*[illegible]
తెలిసిచూడరతలుపు*తెల్లవారెనుతూరుప్పు॥.... .... రే॥

రాపూ సేయక నాతోపోరా*నన్నే*రతి నేలినముప్వ గోపాల
కోపగించపోయేవు*కొసినా వాయనినీవు
తాపామణగలేరా*దయతోగలసిపోరా॥........ రేపువత్తువు॥ ౨౨౪ ॥

ముఖారి రాగం*ఆట

పల్లవి— [illegible]
అనుపల్లవి—పొద్దులోయినదాక * ముద్దులెతలపెట్టక [illegible]
చిప్పిలుమోవి తేనె*నాన విమ్మని*చేతులెత్తి మ్రొక్కగాను
[illegible] గానుడు [illegible]* కెప్పు డెవ్వడనగా
[illegible] కెమ్మువి*చిప్పగాను [illegible] లేక............ . . ..[illegible]